WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, అక్టోబర్ 8, 2024 | సంపుటి - 21 | సంచిక 21 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

అనుమతులు లేకుండా

## మట్టి తవ్వొద్దు

- మండలంలో అక్రమ తవ్వకాలపై అధికారుల ఆరా
- సమాచారం తెలియజేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతాం
- రూరల్ తాసీల్దార్ రాంప్రసాద్




నినాదం ఎఫెక్ట్

02

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తోలకాలు జరిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్ అన్నారు. సోమవారం "నినాదం" దినపత్రికలో ప్రచురితమైన "గుట్టలు కరుగుతున్న గుర్రు నిద్ర వీడటం లేదు" అనే కథనానికి స్పందించిన తహసిల్దార్ అక్రమ మట్టి తవ్వకాలపై కన్నెర్ర చేశారు. ఆయా గ్రామాల్లో మట్టి తోలకాలపై ఆరా తీసి తన సిబ్బందిని హెచ్చరించారు.

**- ఖమ్మం రూరల్, (నినాదం):**

# ఆరంభ శూరత్వమే

### రైతు వేదికల నిర్వహణకు అందని నిధులు

### రెండేళ్లుగా ఎదురుచూపులు

### సొంతగా ఖర్చు భరిస్తున్నామంటున్న ఏఈఓలు




**పెద్దపల్లి ప్రతినిధి(నినాదం):**

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో సమూల మార్పులు తెచ్చేందుకు గత ప్రభుత్వం రైతువేదికలను నిర్మించింది. శాస్త్రవేత్తలతో రైతులకు శిక్షణ ఇప్పించి అధిక దిగుబడులు సాధించేలా తోడ్పాటునం నందించాలని ప్రభుత్వం సంకల్పించింది. కాగా వీటి నిర్వాహణకు నెలకు రూ.9 వేల చొప్పున కేటాయింపు ఆరంభ శూరత్వంగానే మిగిలింది. రెండేళ్లుగా నిధులు రాకపోవడంతో నిర్వహణ భారమై ఏఈవోలు సతమతమవుతున్నారు.

**గత ప్రభుత్వ హయాంలో**

రాష్ట్రవ్యాప్తంగా 2604 రైతు వేదికలు ఏర్పాటు చేశారు. ఒక్కో రైతు వేదికకు రూ.22 లక్షల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా రూ. 500 కోట్ల పైగా ఖర్చు చేశారు. వీటి నిర్వహణకు అప్పటి ప్రభుత్వం నెలకు రూ. 9 వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో పరిశుభ్రతకు రూ.3వేలు, రైతుల శిక్షణ తరగతులకు రూ.2,500, స్టేషనరీ జిరాక్స్లకు రూ.1,000, విద్యుత్ బిల్లులు రూ.1,000, ఏవైనా మరమ్మతులు తలెత్తితే సరి చేసేందుకు రూ.1000, తాగునీటికి రూ.500 ఖర్చు చేయాలని నిర్ణయించారు.

2022 ఏప్రిల్ నుంచి ఆగష్టు వరకు ఐదు నెలల పాటు నిర్వహణ బిల్లులు చెల్లించారు. ఆ తరువాత నిర్వహణ ఖర్చుల సంగతి మరిచారు.

02



2లో

అభివృద్ధి పనులు చేసి

## అప్పులపాలయ్యాం

- మా మొర ఎవరికీ పట్టదా?
- ఏ ప్రభుత్వంలో చేశారనే హేళన తగదు
- దసరా లోపు పెండింగ్ బిల్లులు చెల్లించాలి
- లేకుంటే ఈ నెల 15 నుంచి ఆందోళనలకు కార్యాచరణ
- సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య గౌడ్

పండుగ పూట.. యాట కూర ఉడికేనా..

- మేకపోతులకు పెరిగిన డిమాండ్
- కిలో రూ.800లకు చేరిన మటన్
- నిత్యావసర సరుకులకు రెక్కలు
- భగ్గుమంటున్న కూరగాయలు
- పేదోడికి భారమైన దసరా పండుగ



# దసరా వేళ.. ధరల మంట

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):**

దసరా పండుగ వేళ ధరలు భగ్గుమంటున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగిపోయాయి. కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయి. మటన్ రేట్లు చుక్కలు చూపిస్తున్నాయి. దీంతో పేదోడికి పండుగ భారంగా మారింది. పండుగ పూట ధరలు మండుతుండడంతో పేదోడి ఇంట్లో పండుగ సందడి కనిపించడం లేదు. దసరా వచ్చిందంటే చాలు వారం రోజుల ముందునుంచే పిల్లాపాపలతో తమ పుట్టింటికి చేరుకుంటారు. కొత్తగా పెండ్లైన అల్లుళ్ళు, కూతుర్లతో పాటు బంధువులతో ప్రతి ఇంట్లో సందడి నెలకొంటుంది. అయితే ఈసారి వంటిం ట్లో వస్తువుల ధరలు చుక్కలు చూపిస్తుండటంతో పేదింటి పరిస్థితి ఇబ్బందికరంగా మారింది.



2లో..

**యాటలకు భలే డిమాండ్..**

గ్రామీణ ప్రాంతాల్లో దసరా పండగకు నెల రోజుల నుంచే మేకలు, గొర్రెలను కొనేందుకు పోటీపడుతుంటారు. పండుగ పూట ధరలు పెరిగిపోతాయని చాలా మంది నెల రోజుల ముందే యాటలను కొంటారు. అయితే ఈసారి మేకలకు, మేక పోతులకు భలే డిమాండ్ పెరిగింది. గత ఏడాది ఒక్కో మేకపోతు రూ.9వేల నుంచి రూ.12వేలు పలికితే ఈసారి రూ.12 వేల నుంచి రూ.15వరకు పలుకుతోంది. సాధారణ రోజుల్లో మార్కెట్లో మటన్ ధర కిలో రూ.700 నుంచి రూ.750 ఉంటే దసరా రోజు మాత్రం రూ.800ల నుంచి రూ. వెయ్యి వరకు విక్రయాలు చేస్తుంటారు.

తీవ్రవాదం అంతానికి

# కలిసి పనిచేద్దాం



### తుదిదశకు మావో తీవ్రవాదం

### ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణ

- ఆయుధాలు వదిలేసిన 13 వేల మందికి పైగా మావోలు
- గిరిజనులకు అభివృద్ధి పథకాలు చేర్చాలన్నదే లక్ష్యం
- మావోయిస్ట్ ప్రభావిత రాష్ట్రాల సమావేశంలో అమిత్ షా



2లో..

**న్యూఢిల్లీ,అక్టోబర్7(నినాదం):**

మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరుకుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్రం దృష్టిపెట్టినట్లు తెలిపారు. అమిత్ షా అధ్యక్షతన మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంల సదస్సు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభమైంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు తీవ్రవాదం అంతం కోసం అన్ని రాష్ట్రాలు సహకరించాలని పిలుపునిచ్చారు. దేశంలో మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరింది. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇప్పటివరకు 13 వేల మందికి పైగా మావోయిస్టులు ఆయుధాలు వదిలేశారు. 2024లో 202 మంది మావోయిస్టులు మృతిచెందగా..



వరదనష్టం పనులకు

## రూ.11,713.49 కోట్లు ఇవ్వండి

- రాష్ట్ర పునర్విభజన సమస్యలు పరిష్కరించండి
- ఎల్‌డబ్ల్యూఈలో ఆ మూడు జిల్లాలను తిరిగి చేర్చండి
- ఐపీఎస్ అధికారుల సంఖ్యను పెంచండి
- అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

చెన్నై ఎయిర్ షో సందర్భనలో

## ఐదుగురు మృతి

- ఉక్కపోత కారణంగానే మరణించినట్లు డిఎంకె వివరణ

**చెన్నై, నినాదం:**

తమిళనాడులోని మెరీనా బీచ్ రోడ్డులో ఆదివారం నిర్వహించిన వైమానిక దళ ఎయిర్ షోలో చోటుచేసుకున్న విషాదంలో ఐదుగురు మృతి చెందారు. దాంతో డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొక్కిసలాట, నిర్వహణలోపం వల్ల ఈ పరిస్థితి తలెత్తలేదని రాష్ట్ర ప్రభుత్వం ఆ విమర్శలకు బదులిచ్చింది. అస్వస్థతతో ఆస్పత్రిలో చేరిన చాలామంది డిశ్చార్జి అయ్యారని, రాజీవ్‌గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి నిలకడగా ఉందని డీఎంకే నేత శరవణన్ అన్నాదురై వెల్లడించారు.

తరువాయి2లో..

ప్రేమ పేరుతో ప్రేమోన్మాది

## వేధింపులు

**యువతి కుటుంబంపై కత్తితో దాడి**



02

## బాలికపై లైంగిక దాడి

**దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత**

చెరువుల, నాలాల ఆక్రమణలు

# తొలగించాల్సిందే

- మాది ముమ్మాటికీ ప్రజా ఎజెండా
- ప్రభుత్వానికి వ్యక్తిగత ఎజెండా లేదు
- గత పదేళ్లలో నగరం చుట్టూ చెరువుల ఆక్రమణలు
- మూసీ సుందరీకరణలో పేదలకు న్యాయం చేస్తున్నాం
- విమర్శలే ఎజెండాగా విపక్షాలు పనిచేస్తున్నాయి
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ



**హైదరాబాద్, అక్టోబర్7(నినాదం):**

తెలంగాణలో నాలాలు, చెరువులు అక్రమించి.. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపుతుంది. అందులోభాగంగా హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే ఈ హైడ్రాపై విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. హైడ్రా పేరుతో తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నారంటూ విపక్షాలపై ఆయన మండిపడ్డారు.

2లో..

మోదీ వేసిన పునాదులతో

## వికసిత భారత్

**ట్విట్టర్ వేదికగా ఏపీ డిప్యూటి సిఎం పవన్**



2లో..

**అమరావతి, నినాదం:**

ప్రధాని మోదీ వేసిన పునాదులతో 2047 నాటికి వికసిత భారత్‌ను చూస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారిగా నరేంద్ర మోదీ ప్రమాణం చేసి 23 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఆయనకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.





# దసరా వేళ.. ధరల మంట..

**మొదటిపేజీ తరువాయి**

రెక్కాడితే డొక్కాడని కుటుంభాలకు ఈ సారి దసరా పండుగ కలిసి రావడం లేదు. వంటనూనెలు, కూరగాయలు, నిత్యావసర సరుకులు, మటన్, చికెన్ ధరలు ఆకాశాన్నంటాయి.

**దసరాకు మటన్ తప్పనిసరి..**

కాశీలో గంట మోగక ముందే పల్లెంలో బొక్క చప్పుడు రావాలనేది పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారంగా చెప్తుంటారు తెలంగాణ ప్రజలు. దసరా పండుగ రోజు ప్రతి ఇంట్లో మటన్ ఉడుకక తప్పదు. అయితే ఈసారి మాత్రం మేక పోతులకు డిమాండ్ పెరుగడంతో పేదోడికి పండుగ భారమనే చెప్పవచ్చు. దసరా పండుగ నాడు వాహన యజమానుల నుంచి మొదలు కొని హమాలీల వరకు ఏడాదంతా ఎలాంటి ప్రమాదాలు జరుగవద్దని మైసమ్మకు యాటపోతు బలిచ్చి మొక్కులు తీర్చుకుంటారు. గ్రామాల్లో ఇరుగు పొరుగు కుటుంబాలు కలిసి యాటను కొంటారు. ఈ ఆనవాయితీ తరతరాలుగా సంప్రదాయంగా వస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సారి వర్షాలు ఎడతెరపి కురవడంతో మేకలు, మేకపోతులు రోగాల బారిన పడ్డాయి. దీంతో యాటలకు భారీగా డిమాండ్ పెరిగిందని పలువురు చెప్తున్నారు.

**నిత్యావసర సరుకులకు రెక్కలు..**

పండుగ పూట నిత్యావసర సరుకుల ధరలకు రెక్కలొచ్చాయి. వంటనూనెల ధరలు అమాంతం పెరిగిపోయాయి. గత పదిహేను రోజుల నుంచి పామాయిల్‌తో పాటు అన్ని రకాల వంట నూనెల ధరలు లీటర్‌కు రూ.30 నుంచి రూ. 50 వరకు అధనంగా పెరిగింది. అల్లం, వెల్లుల్లి, ఉల్లిగడ్డ ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. అల్లం కిలో రూ. 200, వెల్లుల్లి కిలో రూ.360, ఉల్లి గడ్డలు కిలో రూ. 50లకు చేరింది. వీటితో పాటు కూరగాయల ధరలకు సైతం ఆకాశాన్నంటాయి. దీంతో పేదింట్లో పండుగ సంబురం కనబడటం లేదు.

# అనుమతులు లేకుండా మట్టి తవ్వొద్దు..

అనంతరం ఆయన "నినాదం" తో మాట్లాడారు.. మండలంలో జరుగుతున్న అక్రమ మట్టి తోలకాలు గురించి గతంలోనే తన దృష్టికి వచ్చిందని వాటిపై దాడులు చేసి సీజ్ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు. అంతేకాకుండా ఇప్పటినుండి అయినా మండలంలో ఎవరైనా మట్టితోలకాలు చేస్తే తమ దృష్టికి తీసుకొని రావాలని, వివరాలు తెలియజేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచి ఆ తవ్వకాలపై దాడులు నిర్వహించి బండ్లను సీజ్ చేస్తామని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా రెండు సార్లు కంటే ఎక్కువగా దొరికితే ఆర్టీవోకు తెలియజేసి ఆ బండ్ల పర్మిషన్ రద్దు చేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.






# అభివృద్ధి పనులు చేసి అప్పులపాలయ్యాం

హైదరాబాద్, అక్టోబర్07 (నినాదం):

గ్రామంలో అభివృద్ధి పనుల కోసం చేసిన బిల్లులు పండుగ లోపు చెల్లించి తమ కుటుంబాల్లో వెలుగులు నింపాలని సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య గౌడ్ కోరారు. బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి పనుల కోసం అప్పులు చేసి సర్పంచుల కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయన్నారు. కొందరు సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి, గవర్నర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, నుంచి ఎంపీడీవో వరకు వివిధ స్థాయిల్లో వినతి పత్రాలు సమర్పించినా మా మొర ఆలకించే వారే లేరన్నారు. శాంతియుత మార్గంలో ఆందోళన నిర్వహించినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా సమస్యలపై ఎక్కడా స్పందించడం లేదన్నారు. ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చెన్నారెడ్డిని కలిసి వినతిపత్రం ఇస్తే ఎవరి ప్రభుత్వంలో పనులు చేశారని హేళనగా మాట్లాడారని యాదయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తాము కెసిఆర్ ప్రభుత్వంలో పనులు చేశామే గాని వారి కుటుంబానికి, నాయకులకు కాదన్నారు. గత గత ప్రభుత్వంలో అధికారులు చెబితే పనులు చేశామన్నారు. బిల్లులు కేసీఆర్ ని అడగండని మాట్లాడడం భావ్యం కాదన్నారు. అక్టోబర్ 15లోగా బిల్లులు చెల్లించాలని వేడుకుంటున్నామని, లేదంటే ప్రతిపక్ష పార్టీలతో కలిసి ఆందోళనకు కార్యచరణ సిద్ధం చేస్తామన్నారు. ఆ పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

# మోదీ వేసిన పునాదులతో వికసిత భారత్

సరిగ్గా 23 ఏళ్ల క్రితం ఇదే రోజున నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారని పవన్ కల్యాణ్ తెలిపారు. విప్లవాత్మక నిర్ణయాలతో కోట్లాది మంది భారతీయుల జీవితాలను మార్చడం ఆ రోజుతోనే మొదలైందని అన్నారు. ఆయన నాయకత్వంలో మన దేశం విశ్వవ్యాప్తంగా కీర్తిని పొంది.. అన్ని రంగాల్లో దూసుకెళ్తుందని చెప్పారు. త్వరలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని వ్యాఖ్యానించారు. ఇన్నేళ్లుగా అంకిత భావంతో పనిచేస్తూ ప్రజా సేవ కంటే మరేది ముఖ్యం కాదని మోదీ నిరూపించారని చెప్పారు. భారత దేశ వైవిధ్యతతను లోతుగా అర్థం చేసుకోవడంతో పాటు ప్రజలతో కలిసిపోగలిగే లక్షణాలు.. క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడంతో పాటు మార్పు తీసుకురావడంలో సహాయం చేశాయని పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన నాయకత్వం దేశాన్ని పురోగమించే దిశగా తీసుకెళ్లడంతో పాటు.. అనేక మంది జీవితాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు.ఆయన వేసిన పునాదులతో 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత దేశాన్ని చూస్తామని అభిప్రాయపడ్డారు.

# జగన్ పుంగనూరు పర్యటన రద్దు

**పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడి**

**చిత్తూరు** : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పుంగనూరు పర్యటన రద్దు చేసుకున్నట్టు మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడిరచారు.. చిన్నారి అశ్వియ అంజూమ్ హత్య నేపథ్యంలో.. ఈ నెల 9వ తేదీన అశ్వియ అంజూమ్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించేందుకు పుంగనూరు పర్యటనకు వైఎస్ జగన్ సిద్ధమయ్యారు.. అయితే, జగన్ పర్యటన రద్దు చేసుకున్నట్టు పెద్దిరెడ్డి వెల్లడిరచారు.

# తీవ్రవాదం అంతానికి కలిసి పనిచేద్దాం

**మొదటిపేజీ తరువాయి**




723 మంది లొంగిపోయారు. భవిష్యత్తులో మరింత స్ఫూర్తితో ఒకే లక్ష్యంతో ముందుకెళ్లాలి. ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణగా నిలుస్తోంది. అక్కడ కొందరు మావోయిస్టులు లొంగిపోయారని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు రహితంగా మార్చేందుకు అన్ని రాష్ట్రాలు సహకరించాలని షా పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఛత్తీస్‌గఢ్ సీఎం, డీజీపీని ఆయన అభినందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. పదేళ్లలో మోదీ సర్కార్ చేసిన అభివృద్ధి గురించి వివరించారు. ‘పదేళ్లలో 11,500 కిలోమీటర్ల మేర రోడ్ నెట్‌వర్క్‌తో పాటు 15,300 సెల్‌ఫోన్ టవర్లను ఏర్పాటుచేశాం. 165 ఏకలవ్య ఆదర్శ పాఠశాలలు ఏర్పాటుచేశాం. గతంలో హింసాత్మక ఘటనలు 16,400కు పైగా జరిగాయి. ప్రస్తుతం ఇలాంటి ఘటనలు 7,700లకు తగ్గాయని వెల్లడిరచారు. పౌరులు, భద్రతా బలగాల మరణాలు 70 శాతం తగ్గాయి. హింస ప్రభావిత జిల్లాలు 96 నుంచి 42కు తగ్గాయి. హింసాత్మక ఘటనలు నమోదయ్యే పోలీసుస్టేషన్ల సంఖ్య 465 నుంచి 171కి తగ్గింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే ఇది సాధ్యమైందని అమిత్ షా పేర్కొన్నారు.హింస మార్గంలో ఏం సాధించలేమని.. జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. హింస మార్గాన్ని వీడే మావోయిస్టుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వాటిని వినియోగించుకుని ప్రజల్లోకి రావాలని మావోయిస్టుల కు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా సూచించారు. ఈ సమావేశంలో 2023, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో నక్సలిజం అంతం, అర్బన్ నక్సల్స్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మావోయిస్టు కార్యకలాపాలను కట్టడి చేయడంతో పాటు పోలీస్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర చాలా బాగా పనిచేశాయని ఆయన పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం వికసిత భారత్ లక్ష్యంగా పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే వికసిత భారత్ సాధించాలంటే గిరిజనులు, ఆదివాసీలు సైతం అందులో భాగస్వామ్యం కావాలన్నారు. ప్రభుత్వ ఫలాలు గిరిజనులు, ఆదివాసీలకు అందకుండా మావోయిస్టులు అడ్డుకుంటున్నారని కేంద్ర మంత్రి అమిత్ షా మండిపడ్డారు. రహదారులు, టవర్లు, చివరకు విద్య, వైద్యం సైతం వీరికి చేరనివ్వడం లేదన్నారు.

గత కొన్నేళ్లుగా మావోయిస్టు సమస్యను ఎదుర్కొనే విషయంలో మోదీ సర్కార్ గణనీయమైన పురోగతి సాధించిందని ఆయన పేర్కొన్నారు. 2022లో తొలి సారి మావోయిస్టు హింస కారణంగా జరిగిన మరణాల సంఖ్య 100 కంటే తక్కువ నమోదయిందని వివరించారు. అలాగే మావోయిస్టుల ప్రభావిత గిరిజన ఆదివాసీ ప్రాంతాలకు ప్రభుత్వ ఫలాలు, పథకాలు సైతం వేగంగా చేరుతున్నాయని తెలిపారు. మావోయిస్టుల సమస్యను అధిగమించేందుకు బహుముఖ వ్యూహాన్ని సైతం అమలు చేస్తున్నామన్నారు. దీంతో ఈ సమస్యను చాలా సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఈ క్రమంలో వివిధ రాష్ట్రాల పోలీస్ విభాగాలు సైతం చాలా బాగా పని చేస్తున్నాయన్నారు. ఇక ఎన్‌కౌంటర్‌లలో గాయపడిన భద్రత బలగాలను త్వరితగతిన వైద్య చికిత్స అందించేందుకు హెలికాప్టర్ సేవలను వినియోగిస్తున్నామని గుర్తు చేశారు. అయితే ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో వామపక్ష తీవ్రవాదంపై పైచేయి సాధించామని హోం మంత్రి అమిత్ షా ఈ సందర్భంగా వివరించారు. ఈ సమీక్షా సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్ నుంచి హోం శాఖ మంత్రి వంగలపూడి అనితతోపాటు డీజీపీ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. అలాగే జార్ఖండ్, బిహార్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. మరోవైపు భవిష్యత్తులో వామపక్ష తీవ్రవాదం దేశానికి ముప్పుగా పరిణమిస్తుందని కేంద్రంలోని మోదీ సర్కార్ భావిస్తుంది. ఆ క్రమంలో వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుక చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో దశాబ్దాల క్రితం నేపాల్ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు పశుపతి టూ తిరుపతి కారిడార్ ఏర్పాటు చేసేందుకు మావోయిస్టులు ఉపక్రమించారు. అయితే దీనిని సైతం మోదీ సర్కార్ ధ్వంసం చేసిన విషయాన్ని ఇటీవల కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 20వ తేదీ వరకు మావోయిస్టులు వార్షికోత్సవాలు జరపాలంటూ కేడర్‌కు పిలుపు నిచ్చింది. అలాంటి వేళ.. ఛత్తీస్‌గఢ్‌లో శనివారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో దాదాపు 35 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇక ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేతకు భద్రత దళాలు ముమ్మర చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ సరిహద్దు రాష్టాల్లోకి వెళ్లకుండా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకున్నాయి. అందులో భాగంగా ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల వద్ద భారీగా భద్రతా దళాలను మోహరించారు. ఇక దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టిన సంగతి తెలిసిందే.

# వరదనష్టం పనులకు రూ.11,713.49 కోట్లు ఇవ్వండి

**న్యూఢిల్లీ,అక్టోబర్7(నినాదం):**

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ బిజీ బిజీగా గడుపుతున్నారు. రాష్ట్ర అభివృద్ధి పనులు, పెండిరగ్ నిధులకు సంబంధించిన విషయాలపై డిస్కస్ చేసేందుకు వరుసగా కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. ఇందులో భాగంగానే కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోన్న మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు నిధులు కేటాయించాలని కేంద్రమంత్రికి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీ ప్రక్షాళన, మూసీ సుందరీకరణకు సంబంధించిన వివరాలను ఖట్టర్‌కు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఖట్టర్‌తో భేటీకు ముందు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలమైన తెలంగాణకు వరద సహాయం పెంచి త్వరగా అందించాలని రేవంత్ అమిత్ షాను కోరారు. దీంతో పాటు సుదీర్ఘ కాలంగా పెండిరగ్?లో ఉన్న రాష్ట్ర విభజన అంశాలను పరిష్కారించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో భారీ వర్షాలతో దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులకు రూ.11,713.49 కోట్లు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢల్లీలో కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. తెలంగాణలో కురిసిన భారీ వర్షాలు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయని సీఎం తెలిపారు.

# ఆరంభ శూరత్వమే

**మొదటిపేజీ తరువాయి**

గత గత ప్రభుత్వంలో 15 నెలలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో 9 నెలలకు కలిపి ఒక్కొక్క రైతు వేదికకు రూ. 2.16 లక్షల చెల్లించాల్సి ఉంది. ఈ లెక్కన రాష్ట్రవ్యాప్తంగా రూ.56,24,64,000ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి.

**నిర్వహణ అస్తవ్యస్తం**

రైతు వేదికల నిర్వహణకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. రైతు వేదికల్లో పరిశుభ్రత లోపిస్తోంది. మరుగుదొడ్లు నిర్వహణ లేక కంపు కొడుతున్నాయి. మరోవైపు చాలాచోట్ల రైతు వేదికలు ఎప్పుడో ఓసారి తెరిచి ఉంచుతున్నారు. నిర్దేశించిన మేరకు సమావేశాలు కానరాక రైతు ఉద్దేశం నెరవేరడం లేదు. నాసిరకం పనుల వల్ల గోడలు, ఫ్లోరింగ్ దెబ్బతిని పలుచోట్ల శిథిలావస్థకు చేరాయి. రైతు వేదికలకు కనీసం సెక్యూరిటీ గార్డులను నియమించక పోవడంతో ఆకతాయిలకు, మందుబాబులకు అడ్డాలుగా మారుతున్నాయి. నిర్వహణ విషయంలో ఏఈఓ లకు ఇబ్బందులు తప్పడం లేదు.

**ఖర్చులు సొంతగా భరిస్తున్న ఏఈవోలు ప్రభుత్వం రైతు వేదికలకు**

నిర్వాహణ ఖర్చులు ఇవ్వకపోవడంతో ఏఈఓలు సొంతంగా ఖర్చులు భరించాల్సి వస్తుంది. కరెంట్ బిల్లులు చెల్లించడంతోపాటు స్వీపర్లకు డబ్బులు ఇచ్చి శుభ్రం చేయిస్తున్నారు. ఇతర ఖర్చులు తామే భరిస్తున్నామని ఏఈవోలు చెబుతున్నారు. అయితే కొన్నిచోట్ల రైతు వేదికలను నిర్వహణను అంతగా పట్టించుకోవడం లేదు. నిర్వహణ లోపంతో మరుగుదొడ్లు కంపు కొడుతున్నాయి.

**పాములకు ఆవాసాలు**

గ్రామాలకు దూరంగా నిర్మానుష్య ప్రాంతాల్లో నిర్మించిన రైతు వేదికలు నిర్మించారు.




నిర్మాణంలో లోపాలకు తోడు నిర్వహణ అస్తవ్యస్తంగా మారాయి. ఈ నేపథ్యంలో పాములు రైతు వేదికలను ఆవాసాలుగా మార్చుకుంటున్నాయి. మంథని మండలం సూరయ్య పల్లి రైతు వేదికలో ఇటీవల ఏఈఓ కు పాము దర్శనమిచ్చింది. దీంతో అందులో అడుగు పెట్టేందుకు ఏఈఓ వెనకాడుతున్నారు. ఇలాంటి పరిస్థితి చాలా చోట్ల నెలకొన్నది. నిర్మాణంలో.. నిర్వహణ లోపాలతో రైతు వేదికల పరిస్థితి అధ్వానంగా మారింది.

## చెన్నై ఎయిర్ షో సందర్శనలో

# ఐదుగురు మృతి

భారీగా వైమానిక విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం జరిగింది. ఆదివారం సుమారు 15 లక్షల మంది వచ్చినట్లు రక్షణదళాలు ప్రకటించాయి. తీరం వెంబడి 14`15 కి.మీ. మేర జనాలు గుమిగూడారు. ప్రారంభ సమయానికే చాలా దారులు మూసుకుపోయాయి. కార్యక్రమం పూర్తవగానే ఎవరూ, ఎటూ వెళ్లలేని పరిస్థితి. బీచ్ రోడ్డులో నీటివసతి లేకపోవడం, ఎండ తీవ్రత పెరగడంతో బాధితుల సంఖ్య పెరిగింది. ట్రాఫిక్ ఇబ్బందులను తప్పించుకునేందుకు పలువురు సబర్బన్, మెట్రో రైళ్లను ఆశ్రయించగా.. ఆ స్టేషన్లలోనూ భారీగా తోపులాటలు చోటుచేసుకున్నాయి. దీనిపై అన్నాడీఎంకే, భాజపా తీవ్ర విమర్శలు గుప్పించాయి. సమన్వయలోపం, తగిన ఏర్పాట్లు లేకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామి దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సహా కీలకనేతలు రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ ఈవెంట్‌ను తగినరీతిలో నిర్వహించాం. ఐదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడానికి గల కారణాలను విచారిస్తున్నాం. షో సమయంలో అధిక ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ప్రజలు ఎక్కువదూరం నడవాల్సి వచ్చింది. ఈ ఘటనను రాజకీయం చేసేందుకే డీఎంకే ప్రభుత్వాన్ని నిందిస్తుంది‘ అని శరవణన్ స్పందించారు. ఈవిషయమై డీఎంకే ఎంపీ కనిమొళి ఎక్స్ వేదికగా స్పందించారు. ఎయిర్ షో చూసేందుకు వచ్చి రద్దీ, అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఐదుగురు మృతి చెందారనే వార్తలు ఎంతగానో కలచివేశాయి. నిర్వహణ సాధ్యం కాని సమూహాలను నివారించాలని ఆమె వ్యాఖ్యానించారు.

## చెరువుల, నాలాల

# ఆక్రమనలు తొలగించాల్సిందే

**మొదటిపేజీ తరువాయి**

హైడ్రాపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై అపోహలు సృష్టిస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసహనం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ.. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనే తప్ప.. తమకు ఎలాంటి వ్యక్తిగత అజెండా లేదన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. 2014 నుంచి 2023 మధ్య కాలంలో హైదరాబాద్, చుట్టు పక్క ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన చెరువుల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులతో కలిసి భట్టి వివరించారు.ఇది ప్రజా ప్రభుత్వం.. పారదర్శకమైన ప్రభుత్వం. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని చెరువులు ప్రజల ఆస్తి అన్నారు. హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స్. ఇవి హైదరాబాద్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాయి. నగరంలో గత కొన్నేళ్లుగా చెరువులు మాయం అవుతున్నాయి. మూసీని ఆధునికీకరించాలని గతంలో చాలా ప్రయత్నాలు జరిగాయి. శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా చెరువుల ఆక్రమణలను గుర్తిస్తున్నాం అని భట్టి వివరించారు. రాష్ట్ర విభజన జరిగే నాటికి ఎన్ని చెరువులు ఉన్నాయి.. ఇప్పుడెన్ని ఉన్నాయి అనే వివరాలు సేకరిస్తున్నాం. హైడ్రాను తీసుకొచ్చింది సీఎం కోసమో, మంత్రుల కోసమో కాదు కదా. చెరువులు అన్యాక్రాంతం కాకుండా కొత్త నిబంధనలు తెచ్చుకున్నాం. చెరువులను భవిష్యత్ తరాలకు అందించాల్సి ఉందని భట్టి వివరించారు. ఇప్పటికైనా చెరువుల ఆక్రమణ ఆపాలి. మూసీలో మంచినీళ్లు లేకుండా డ్రైనేజీగా మార్చేశాం. గతంలో ఇతర దేశాల్లోనూ నదులు డ్రైనేజీల్లా ఉండేవి.. వాళ్లు మార్చుకున్నారు. ఇతర దేశాలు నదులను ఆస్తులుగా మార్చుకున్నాయి. మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని ప్రతిపక్షాలు అంటున్నాయి. టెండర్లే పిలవకుండా రూ.లక్షన్నర కోట్లు అవుతుందని ఎలా చెబుతారు? మూసీ సుందరీకరణ అంశంపై ప్రతిపక్షాలు తమ ఆలోచనలు మాకు తెలియజేయాలి. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎవరికీ ఇబ్బంది కలిగించం. ఇళ్లను తొలగించిన బాధితులకు వేరేచోట ఇళ్లు ఇస్తున్నాం. కూలగొట్టిన ఇళ్ల కంటే మెరుగైన ఇళ్లను ఇస్తున్నాం. ప్రజలకు మేలు జరగకూడదనేదే ప్రతిపక్షాల అజెండా. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చేందుకు ప్రతిపక్షాలు సలహాలు ఇవ్వాలి. పరిపాలనలో చిన్న చిన్న పొరపాట్లు జరిగితే సరిదిద్దుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం అని భట్టి అన్నారు.

# ప్రేమ పేరుతో ప్రేమోన్మాది వేధింపులు

బాపట్ల, నినాదం: నిత్యం ఆడవారిపై దాడులు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతూనే ఉన్నారు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి బాపట్ల జిల్లాలో చోటు చేసుకుంది. చెరుకుపల్లి మండలం కనగాల గ్రామంలో యువతి కుటుంబంపై ప్రేమోన్మాది కత్తితో దాడికి తెగపడ్డాడు. గ్రామానికి చెందిన యువతిని రాజోలుకు చెందిన భార్గవ్ రెడ్డి అనే యువకుడు కొన్ని రోజులుగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. యువతి ఎన్నిసార్లు తిరస్కరించినప్పటికీ అతను వెంటపడడం మానలేదు. అయితే ఇటీవల మరోసారి ఆమె ఎదుట ప్రేమ ప్రస్తావన తెచ్చి పెళ్లి చేసుకోవాలంటూ బెదిరింపులకు దిగాడు. దీంతో యువతి తాను ప్రేమించనని, పెళ్లి చేసుకోనని తెగేసి చెప్పింది. ఆమెపై కోసం పెంచుకున్న భార్గవ్ రెడ్డి తనకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని నిశ్చయించుకున్నాడు. సోమవారం తెల్లవారు జామున యువతి ఇంటికి నిందితుడు భార్గవ్ రెడ్డి వచ్చాడు. అందరూ నిద్రిస్తుండగా ఇంట్లోకి ప్రవేశించిన యువకుడు ఒక్కసారిగా ఆమెపై కత్తితో దాడి చేశాడు. యువతి తల్లిదండ్రులు లేచి అతడిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే వారిపైనా కత్తితో విరుచుకుపడ్డాడు. అందరిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. వారంతా కేకలు పెట్టడంతో చుట్టుపక్కల ఇళ్లలోని ప్రజలు బయటకు వచ్చాడు. ఇది గమనించిన భార్గవ్ రెడ్డి ఇంట్లో నుంచి పరారయ్యాడు.

**బాలికపై లైంగిక దాడి**

విజయవాడ: విజయవాడలో ఓ కామాంధుడు 13ఏళ్ల బాలికపై అత్యాచారయత్నం చేశాడు. సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి స్థానికంగా ఉంటున్న ఓ బాలికపై కన్నేశాడు. చిన్నారి ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి లైంగిక దాడికి యత్నించాడు. మద్యం పూటుగా తాగి బాలికపై అఘాయిత్యానికి ఒడికట్టాడు. అయితే చిన్నారి కేకలు విన్న స్థానికులు కామాంధుడిని పట్టుకున్నారు. అనంతరం దసరా బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సుబ్రహ్మణ్యంను అదుపులోకి తీసుకున్నారు.

# మోడీ తిరోగమన నిర్ణయాలు !

సంపాదకీయం

దేశంలో తిరోగమన రాజకీయాలను మోడీ పట్టించుకోవడం లేదు. మోడీ గురివింద సామెతలా..తన తప్పులను పక్కన పెట్టి ఎదుటి పక్షాలను విమర్శిస్తూ పోతున్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి పదేళ్లు దాటినా పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. ప్రజలను విడిచి పాలన సాగిస్తున్న ఏకైక పార్టీకి మోడీ నాయకత్వం వహిస్తున్నారు. అయితే తమకుతాము బ్రహ్మాండంగా పనిచేస్తున్నామని, మంచి పాలన అందిస్తున్నామని చంకలు గుద్దుకుంటున్నారు. ధరల పెరుగుదుల, రూపాయి విలువ పడిపోవడం, పెట్రో ధరలు పెరగడం, బంగారం ధరలు పెరగడం, సిమెంట్ ధరలు పెరగడం, కూరగాయల ధరలు పెరగడం, నిత్యాసవర ధరలు పెరగడం, ఇళ్ల నిర్మాణాలు అందుబాటులో లేకపోవడం వంటివన్నీ మోడీ సాధించిన విజయాలుగా చెప్పుకోవాలి. ఇవన్నీ మరచి తెలంగాణలో రుణమాఫీ కాలేదని ఆరోపణలు చేయడం దారుణం కాక మరోటి కాదు. కరోనాలో లక్షల మంది చనిపోతే పట్టించుకోని దౌర్భాగ్యం చూశాం. చనిపో యిన కుటుంబాల లెక్కలను తక్కువ చేసిన వైనం చూశాం. మోడీ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగం పెరుగు తోంది. పరిశ్రమలు మూతపడుతున్నాయి. ఉన్న పరిశ్రమలను తెగనమ్ముతున్నారు. రూపాయి విలువ పడి పోవడంతో అంతర్జాతీయంగా మారకం ధరలు పెరిగాయి. వంటనూనెల ధరలు పెరుగుతున్నా పట్టించు కోవడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమ్యలే తప్ప పరిష్కార మార్గాలు కనపించడం లేదు. అందుకే మోడీ పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏదో చేస్తార్న భ్రమలు తొలగి పోతున్నాయి. పదేళ్లలో చేయలేని వారు మరో ఐదేళ్లలో చేస్తారన్న ఆశలు లేవు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుదేలవుతోంది. జీఎస్టీ భారం అంతా ఇంతా అని చెప్పడానికి లేదు. కాబూలీవాలా లాగా నెలకు ఎంత జీఎస్టీ వసూళ్లు పెరిగాయన్న లెక్కలు చూసుకుని మురిసి పోతున్నారు. జీఎస్టీ భారం తలకు మించి కావడంతో దానిని కట్టకుండా ఎగవేద్దామన్న ధోరణిలో వ్యాపారాలు సాగుతున్నాయి. అందుకే ఏదైనా వస్తువుతు కొనుగోలు చేస్తే జీఎస్టీతోనా...లేకుండానా అని వ్యాపారులు అడుగుతున్నారు. దీనిని గుర్తించకుండా గుడ్డిగా జీఎస్టీ అమలు చేస్తున్న తీరు ఆక్షేపణీయం. అందుకే మోడీ ఏకపక్ష నిర్ణయాలు, నిరంకుశ విధానాల కారనంగా ప్రజలు ప్రత్యమ్నాయం గురించి ఆలోచన చేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ మళ్లీ పుంజుకుంటోంది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి 240 సీట్లు మాత్రమే ఇవ్వడం వెనక ప్రజల్లో ఉన్న ఆగ్రహావేశాలు గుర్తించడం లేదు. ఇప్పుడు హర్యానా, కాశ్మీర్‌లలో కూడా బిజెపి వ్యతిరేకత కానవస్తోంది. బీహార్‌లో కండువాలు మారుస్తున్న నితీశ్ కుమార్ తీరుపైనా వ్యతిరేకత పెరుగుతోంది. మహారాష్ట్రలోనూ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. ప్రజలు హిందుత్వ ఒక్కటే కోరుకోవడం లేదు. దానితో పాటు బతకాడానికి అవసరమైన పరిస్థితులు కావాలని చూస్తున్నారు. అవన్నీ లేనప్పుడు హిందుత్వ అన్నం పెట్టదని పాలకులు గుర్తించాలి. ఇవన్నీ ఆసరాగా చేసుకుని విపక్షాలు ఏకమవుతున్నాయి. అలాగే ఒక్కో రాష్ట్రంలో ఉన్న పార్టీలకు తోడు కొత్త పార్టీలు పుట్టుకుని వస్తున్నాయి. బీహారా రాజకీయాలను తీసుకుంటే అక్కడ నితీశ్‌తో కలసి అధికారంలో ఉన్న బిజెపి పెద్దగా ఏమీ చేయలేకపోతున్నది. దీంతో ప్రశాంత్ కిశోర్ కొత్త పార్టీతో ఆశలు కల్పిస్తున్నారు. ప్రచారకర్తగా, సలహాదారుగా ఉన్న ప్రశాంత్ కిశోర్ ఒక రాజకీయపార్టీని ఆరంభించి బిహార్ ఎన్నికల బరిలోకి దిగారు. ఎన్నో రాజకీయపక్షాలను గద్దెనెక్కించిన తాను, ప్రజల హృదయాలను గెలవలేనా? అన్న విశ్వాసం తో అక్టోబర్ 2 గాంధీజయంతినాడు 'జన్ సురాజ్' పార్టీని ప్రకటించారు. వచ్చే ఏడాది బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో, అన్ని స్థానాల్లోనూ పోటీచేసి, అధికం గెలిచి, అధికారాన్ని కైవసం చేసుకోగలనన్నది ఆయన విశ్వాసం. తనమీదతనకు అంత నమ్మకంతోపాటు, బిహార్ ప్రజలమీద ఆయనకు అంత విశ్వాసం ఉందని ప్రకటించుకున్నారు. ఇదంతా ఓ రకంగా చెప్పాలంటే నితీశ్, బిజెపి కూటమి వైఫల్యమనే చెప్పాలి. ఇప్పటికే ఉన్న నిషేధాన్ని తొలగించి మద్యాన్ని ప్రవహింపచేస్తానని ఆయన ప్రకటించాడు. అంటే ప్రజలు మద్యాన్ని కోరుకుంటున్నారు కానీ, నిషేధం కాదని గ్రహించాడు. ఓట్ల కోసం ఇలాంటి చౌకబారు ఎత్తుగడలు అందరూ అవలంబిస్తున్నారు. బిహార్‌లో మద్యనిషేధం అమలు మీద భిన్నాభి ప్రాయాలున్నాయి. ముఖ్య మంత్రి నితీష్‌కుమార్ తన నిర్ణయం సూపర్ హిట్ అని ఎలాగూ చెప్పుకుంటారు. మహిళలు నితీశ్‌ఫోటోను ఆరాధిస్తున్నారని, నిరుపేదల కుటుంబాలు బాగుపడి, కాస్తంత దాచుకుంటు న్నాయని ఆయన పార్టీ ప్రచారం చేసుకుంటుంది. ఈ పరిస్థితుల్లో, తాను బిహార్‌లో అధికారంలోకి వచ్చిన పావుగంటలో మద్యనిషేధాన్ని ఎత్తేస్తానని, రాష్ట్రంలో కుప్పకూలిన విద్యారంగాన్ని ఉద్ధరించడానికి ఆ సొమ్మును ఖర్చుచేస్తానని పీకే ప్రకటించారు. మద్యం అమ్మకాలద్వారా వచ్చే రాబడి ఎంత, విద్యారంగాన్ని బాగుచేయడానికి ఐదేళ్ళకాలంలో ఎంతకావాలన్న జమాఖర్చులు ఆయన ప్రజలకు విప్పిచెప్పారు. బిహార్‌కు రావాల్సిన డబ్బును మోదీ తన గుజరాత్‌కు తరలించుకుపోతున్నాడని, కేంద్రం నుంచి బిహార్‌కు రావ్వాల్సినదాన్ని రాష్ట్రనేతలు సాధించడం లేదని కొన్ని విమర్శలు సైతం పీకే చేశారు. అంటే బీహార్‌కు పెద్దగా కేంద్రం నిధులు ఇవ్వడం లేదన్నది గమనించవచ్చు. అలా ఏ ఇతర రాష్టానికి కూడా పెద్దగా ఖర్చు చేయడం లేదు. తెలంగాణకు దమ్మిడీ ఇవ్వడం లేదు కానీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. కర్నాటకలో అక్రమాలకు పాల్పడి అధికారం కోల్పోయాక ఇప్పుడు అక్కడ మళ్లీ అధికారం కోసం కుత్సిత రాజకీయాలు మొదలు పెట్టారు. ఇలాంటి రాజకీయాలను ప్రజలు ఎంతోకాలం సహించరు. ప్రజలకు మేలు చేయని నిర్ణయాలను స్వాగతించరని మోడీ ద్వయం ఎంత త్వరగా గుర్తిస్తే..దేశానికి అంత మంచిది.

## రైతుల పట్ల మా చిత్తశుద్ధి నిరూపించాం



**రుణమాఫీపై ప్రధాని మరోమారు విమర్శలు**

**వివరాలతో లేక రాసిన సిఎం రేంవత్ రెడ్డి**

**రైతు సంక్షేమానికి కలసి రావాలని ప్రధానికి వినతి**

హైదరాబాద్,అక్టోబర్7(నినాదం):

తెలంగాణలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన రుణమాఫీపై ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను తిప్పికొడుతూ..సిఎం రేవంత్ రెడ్డి వివరణాత్మక లేఖను రాసారు. 9 నెలలుగా తెలంగాణలో అమలు చేసిన పథకాలు, ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. గత కొన్ని రోజులుగా తెలంగాణతోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను టార్గెట్ చేసుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతున్నారు. అధికారంలోకి రావడానికి అనేక ఉచిత హామీలు ప్రకటిస్తున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మర్చిపోతుందని విమర్శలు చేస్తున్నారు. జమ్ముకశ్మీర్, హర్యానా ఎన్నికల ప్రచారంలో విమర్శలు చేస్తూ వచ్చారు. తాజాగా మహారాష్ట్రలో కూడా ఇదే విధమైన విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఉండటంతో ప్రధానమంత్రి చేస్తున్న విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా రియాక్ట్ అయ్యారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసిన పనులను వివరిస్తూ లేఖ రాశారు. కాంగ్రెస్ గ్యారెంటీలు అంటే గోల్డెన్ గ్యారెంటీలుగా ప్రజలు విశ్వసిస్తున్నారని ప్రధానికి వివరించారు. ఆ వివరాలను ఎక్స్ సోషల్ మీడియా అకౌంట్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్టు చేశారు. కాంగ్రెస్ పార్టీ హామీల పేరుతో నిలువునా మోసం చేసిందన్న ప్రధాన మంత్రి విమర్శలను రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. ఇచ్చిన మాట ప్రకారం 22,22,067 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్టు వివరించారు. రైతుల ఖాతాల్లో 17,869.22 కోట్లు రూపాయలు వేసినట్టు గుర్తు చేశారు. 2 లక్షల రూపాయల కంటే ఎక్కువ రుణం ఉన్న వారిని కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్టు వెల్లడిరచారు. వారి త్వరలోనే రుణమాఫీ చేయబోతున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కో హామీ అమలు చేస్తూ వస్తున్నామని వివరించారు. రుణమాఫీ విషయంలో కూడా కట్టుబడి మొదటి విడత రుణమాఫీని జులై 18న చేసినట్టు పేర్కొన్నారు. మొదటి విడతలో 11,34,412 మంది రైతుల ఖాతాల్లో 6034.97కోట్ల రూపాయలను వేశామని తెలిపారు. రెండో విడత కింద 6190.01 కోట్లు జమ చేశామని వివరించారు. ఆగస్టు 15న మూడో విడత 5644.24 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని గుర్తు చేశారు రేవంత్ రెడ్డి. అంకిత భావంతో వాళ్లకు ఇచ్చిన ప్రతి మాట అమలు చేస్తున్నామని తెలిపారు. వారిపై అప్పుల ఒత్తిడి లేకుండా చేయడమే ధ్యేయంగా పాలసీలు రూపొందిస్తున్నట్టు వెల్లడిరచారు. తెలంగాణలో రైతుల సంక్షేమాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు మీ సహాయ సహకారాలు కావాలని ప్రధానమంత్రికి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇద్దరం కలిసి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొదించే ప్రయత్నాలు చేద్దామని పిలుపునిచ్చారు. తాము రైతులకు ఏం చేశామో అన్నీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు. అవే తమ చిత్తశుద్ధిని తెలియజేస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ పథకాన్ని విజయవంతంగా అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మహారాష్ట్రలో శనివారం జరిగిన ఒక బహిరంగ సభలో మీరు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని, దాని అమలు కోసం రైతులు ఇంకా ఎదురుచూస్తున్నారని అన్నారు. మీ ప్రకటన నాకు చాలా బాధ కలిగించింది. అది వాస్తవ విరుద్ధంగా ఉంది. మీకు పూర్తి నిజాలను గణాంకాలు సహా వివరిస్తున్నానను అని వెల్లడిరచారు. రైతులపై ఆర్థిక భారం తగ్గించి, అప్పుల ఒత్తిడి లేకుండా వారు రాష్ట్ర వ్యవసాయ ఉత్పాదకత పెంపుదలలో కీలక భూమిక పోషించేందుకు దోహదపడుతుందని నమ్ముతున్నాను. రూ.రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులు అదనపు మొత్తాన్ని చెల్లిస్తే రూ.2 లక్షలను ప్రభుత్వం జమ చేస్తుంది. కష్టజీవులైన రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని నిర్ణీత కాలపరిమితితో పూర్తి చేసేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే రాష్ట్ర బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లను కేటాయించింది. అర్హత గల ప్రతి రైతుకు రుణమాఫీ చేసేందుకు రూ.31 వేల కోట్లు వెచ్చించేందుకు సిద్ధమయింది. రైతుల సంక్షేమానికే మా ప్రాధాన్యం. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా ఇద్దరం కలిసి అడుగులు వేద్దాం. రుణమాఫీకి సంబంధించిన అధికారిక సమాచారం మా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉంది. మా పారదర్శకతను తెలియజేసేందుకు ఈ వివరాలు మీకు పంపుతున్నాను. రైతుల అభ్యున్నతికి మేం చేస్తున్న ప్రయత్నాలు మా చిత్తశుద్ధిని చాటుతున్నాయని బలంగా నమ్ముతున్నాను. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమివ్వడంలో మా కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకూ ఆదర్శంగా నిలుస్తున్నాయి. తెలంగాణలో రైతుల సంక్షేమాన్ని పెంపొందించేందుకు మీ సహకారం, మార్గదర్శకత్వం కావాలని ప్రధాని మోదీకి రాసిన లేఖలో రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## గగన క్షేత్రంలో అభేద్య రక్షణ కవాతులు

# భారత వైమానిక దళ విన్యాసాలు !




**(08 అక్టోబర్ "భారత వైమానిక దళ దినోత్సవం" సందర్భంగా)**

అనుక్షణం దేశ సరిహద్దు రక్షణలో అసాధారణ సేవలను అందిస్తున్న భారత వాయు సేన లేదా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్) వ్యవస్థాపక దినోత్సవాన్ని 08 అక్టోబర్ 1932 నుంచి ప్రతి ఏట 08 అక్టోబర్‌న ఘనంగా పాటించడం ఆనవాయితీగా మారింది. దేశ సరిహద్దుల్లో భూతల సేనగా ఆర్మీ, గగన సేనగా వాయు సేన, సముద్ర జలాలపై నావికా సేన అనితరసాధ్యమైన దేశ భద్రతా విధుల్లో నిమగ్నమై, ప్రపంచ దేశాల రక్షణ దళాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ప్రతి ఏట 15 జనవరిన "ఇండియన్ ఆర్మీ డే", 04 డిసెంబర్‌న "ఇండియన్ నావీ డే", 07 డిసెంబర్‌న "ఇండియన్ ఆర్మడ్ ఫోర్సెస్ డే"లను పాటించడం అనాదిగా జరుగుతున్నది. ప్రపంచ దేశాల్లో అతి శక్తివంతమైన రక్షణ వ్యవస్థలు కలలిగిన అతి కొద్ది దేశాల్లో భారత్ ఒకటిగా తన సత్తాను పలుమార్లు రుజువు చేసుకుంది. భారత ద్వీపకల్పంలో మూడు వైపుల సముద్ర జలాలు, ఉత్తరాన హిమాలయ పర్వతాలు సహజ రక్షణ గోడలుగా ఉండడం మన భౌగోళిక సహజ అనుకూలతలుగా చెప్పవచ్చు. 1950లో వాయు సేనలో ఉన్న "రాయల్ ఏయిర్ ఫోర్స్" పేరును తొలగించి "ఇండియన్ ఏయిర్ ఫోర్స్"గా నామకరణం చేశారు.

వైమానిక దళ సాఫల్యతలు:

1933లో మన వాయు సేనలో తొలి ఐఏఎఫ్ యుద్ధ విమానం చేరింది. మన వాయుసేన తొలిసారిగా వజిరిస్థాన్ పోరులో పాల్గొనడం, 2వ ప్రపంచ యుద్ధంలో (1939-45) సహితం తన సత్తాను చాటడం జరిగింది. దేశ లరిహద్దు గగన సీమల్లో గస్తీలు, ప్రకృతి వైపరీత్యాల సందర్భాల్లో పౌర రక్షణ సేవలు నిరంతరం నిర్వహిస్తున్న వాయు సేన తన నిబద్ధతను పలు మార్లు నిరూపణ చేసింది. భారత త్రివిధ దళాల్లో ఒకటైన వాయు సేన, వాయు వేగంతో దేశ భద్రత వలయంలో నిమగ్నమై, అత్యాధునిక ఆయుధ సంపత్తితో ఇరుగు పొరుగు దేశాల చెడు చూపులను పసిగడుతూ, అపార శక్తివంతమైనదిగా తనదైన సమాధానాలను ఇస్తున్నది. మన వాయు సేన పాల్గొన్న ముఖ్య యుద్ధాల్లో 1962లో ఇండో-చైనా యుద్ధం, 1988లో ఆపరేషన్ కాక్టస్, 1961/1999లో ఆపరేషన్ విజయ్, 1999లో కార్గిల్ వార్, 1947/1965/1971/1999లో ఇండో-పాక్ యుద్ధం, 1960-65లో కాంగో క్రయసిస్, 1987లో ఆపరేషన్ పూమలై, 1987లో ఆపరేషన్ పవన్, 1984లో ఆపరేషన్ మేఘధూత్, 1961లో గోవా దండయాత్ర లాంటి ప్రముఖమైనవి మన వాయు సేన శక్తిని ఏకరువుపెడుతున్నాయి.

4వ అత్యంత శక్తివంతమైన భారత వాయు సేన:

అమెరికా, రష్యా, చైనా తరువాత అత్యంత శక్తివంతమైన వాయు సేనగా భారత్‌కు గుర్తింపు ఉంది. ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ చొరవతో 1948లో ఏర్పడిన అతి పెద్ద ప్రభుత్వరంగ సంస్థగా హిందుస్థానీ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌కు పేరుంది. భగవద్గీత నుంచి తీసుకున్న "టచింగ్ ది స్కై విత్ గ్లోరీ (కీర్తితో గగనాన్ని తాకండి)" అనే నినాదంతో సేవలందిస్తున్న భారత వాయు సేనలో 7 కమాండ్స్ ఉన్నాయి. మన వాయు సేనలో 1,70,576 అత్యాధునిక శిక్షణ పొందిన సైనిక/సహాయ సిబ్బంది, 1,40,000 రిజర్వ్ బలగాలు, 1,500 ఏయిర్ క్రాఫ్టులతో పటిష్ట సంస్థగా తనదైన ముద్రను కలిగి ఉంది. భారత వాయు సేన దినోత్సవాల్లో భాగంగా వాయు సేన బల ప్రదర్శనగా ఏయిర్ షోలు, పరేడ్లు, యువతను రక్షణ రంగాల్లోకి ఆకర్షించే ప్రదర్శనలు, అమర జవాన్లకు నివాళులు అర్పించడం లాంటి పలు కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. మన వాయు సేనను శక్తివంతం చేస్తున్న మిగ్-27 విమానాలు, సుఖోయ్/హెచ్ఎఎల్/తేజాస్/జాగ్వార్/అపాచే/గజరాజ్/సి-30ఎంకెఐ/మిరాజ్-2000/మిగ్-29/మిగ్-21 యుద్ధ విమానాలు, బోయింగ్ 707, ధృవ్/చేతక్/చిరుత/ఎంఐ లాంటి పలు హెలికాప్టర్స్, క్షిపణులు, రాఫెల్ యుద్ధ విమానాలు లాంటి అనేక అత్యాధునిక ఆయుద్ధ సంపత్తి ఉండడం గర్వకారణం. దేశ స్వాతంత్ర్యానంతరం చైనాతో ఒకటి, పాకిస్థాన్‌తో 4 యుద్ధాల్లో మన వాయు సేన తన బలాన్ని రుజువు చేసుకుంది.

ఐఏఎఫ్ అమ్ములపొదిలో..:

భారత రాష్ట్రపతి సుప్రీమ్ కామాండర్‌గా సేవలందిస్తున్న మన వాయు సేన ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉన్నది. భారత వాయు సేన ప్రధాన అధికారిగా ఛీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ నాయకత్వంలో 7 కమాండ్స్, 47 వింగ్స్, 19 ఫార్వర్డ్ బేస్ సపోర్ట్ యూనిట్స్ సేవలు అందిస్తున్నాయి. సెంట్రల్ ఎయిర్ కమాండ్-అలహాబాదు, ఈస్టర్న్ కమాండ్-షిల్లాంగ్, సదరన్ కమాండ్-తిరువనంతపురం, సౌత్ వెస్టర్న్ కమాండ్-గాంధీనరగ్, వెస్టర్న్ కమాండ్-న్యూఢిల్లీ, ట్రేయినింగ్ కమాండ్-బెంగుళూరు, మేటెనెన్స్ కమాండ్-నాగపూర్ కేంద్రాలుగా సేవలు అందిస్తున్నాయి. హైదరాబాదులో ఎయిర్‌ఫోర్స్ అకాడమీ ద్వారా ప్రాథమిక వైమానిక శిక్షణలు ఇవ్వబడుతున్నాయి. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ దళంగా కూడా వాయు సేన సేవలు అందించడం హర్షదాయకం.

అసాధారణ గగన సీమ ధీరత్వం:

చైనా, పాకిస్థాన్ లాంటి భారత సరిహద్దు దేశాల వక్రబుద్దుల ఎత్తుగడలను చిత్తు చేయడానికి మన త్రివిధ దళాలు నిత్యం సరిహద్దుల్లో అభేద్యమైన కంచెలుగా నిలుస్తూ,ధీటైనా సమాధానాలను ఇస్తున్నాయి. నేటి డిజిటల్ యుగంలో ఏ రెండు దేశాల మధ్య యుద్ధం జరిగినా క్షణాల్లో అత్యాధునిక వాయు సేన దాడులు మాత్రమే గెలుపోటములను నిర్ణయించే స్థాయి ఉన్నది. మన వాయు సేన పాకిస్థానీ ఉగ్ర మూకలపై నిర్వహించిన మెరుపు సర్జికల్ స్టైక్ ఆపరేషన్, వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ ధైర్యసాహసాల వార్తలు మన మదిలో పదిలంగా ఉన్నాయి. అపార ధైర్యసాహసాలకు, వీరత్వ ప్రదర్శనలకు పేరొందిన మన త్రివిధ దళాలు దేశాన్ని అనునిత్యం కంటికి రెప్పలా కాపాడుతూ, మన సార్వభౌమత్వాన్ని సగర్వంగా నిలుపుతున్నాయి.

**వాయు సేన దినోత్సవం సాక్షిగా మన ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నావల్ ఫోర్స్ కలిసి ఏర్పడిన త్రివిధ దళాలు సమర్థవంతమైన సమన్వయంతో దేశ భద్రత, సమగ్రత, సమైక్యత సాధనలో ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి. మన రక్షక బలగాలకు మనో ధైర్యానిస్తూ, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ "జై జవాన్" అంటూ నిత్యం నినదిద్దాం. భారత వాయు సేన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేద్దాం.**

**కెప్టెన్:**
**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**



# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు



**కల్పవృక్ష వాహన సేవలో దర్శనమిచ్చిన శ్రీవారు**

**మాడవీధుల్లో ఆకట్టుకున్న కళాబృందాల ప్రదర్శనలు**

**నేటి గరుడోత్సవానికి భారీగా ఏర్పాట్లు చేసిన టిడిడి**

తిరుమల, నినాదం:

కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన సోమవారం ఉదయం కల్పవృక్ష వాహన సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుమల మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కల్పవృక్ష వాహనంపై శ్రీవారి వైభవాన్ని తిలకించి భక్తులు పులకించిపోయారు. రాత్రి స్వామివారికి సర్వభూపాల వాహనసేవ జరగనుంది. మరోవైపు బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుమలకు భక్తులు పోటెత్తుతున్నారు. దీంతో గోవిందనామ స్మరణతో సప్తగిరులు మార్మోగుతున్నాయి. భక్తులు వాహన సేవలను తిలకించి భక్తిపారవశ్యంలో మునిగి తేలుతున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తిరువీధులు భక్తులతో నిండిపోయి. గోవింత నామస్మరణలతో మారుమోగుతున్నాయి. తిరుమల శ్రీనివాసుని నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మరోవైపు శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో వివిధ కళాకారుల సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రధానంగా.. శ్రీవారికి ఘనంగా నిర్వహించే గరుడ వాహనసేన మంగళవారం సాయంత్రం 6.30 నుంచి రాత్రి 11గంటల వరకు జరగనుంది. ఈ గరుడ వాహన సేవ కోసం టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. గరుడసేవను తిలకించేందుకు లక్షలాదిగా తరలివచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి జిల్లా పోలీసులు, టీటీడీ భద్రతాధికారులతో కలిసి భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. దానిలో భాగంగా.. నేటి అర్ధరాత్రి నుంచి కనుమ రహదారుల్లో ద్విచక్రవాహనాలను నిషేధించటంతో పాటు, కొండ కింద అలిపిరి దగ్గర వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు.

## మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్7 (నినాదం న్యూస్):** మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని నారాయణపేట శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. సోమవారం కొండారెడ్డిపల్లి చెరువులో 82,500 చేప పిల్లలను జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్‌తో కలిసి చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100శాతం సబ్సిడీతో చేప పిల్లలను చెరువులలో వదలడం వల్ల మత్స్యకారులకు, ముదిరాజులకు ఆర్థికంగా ఎదగడానికి వీలుంటుందని అన్నారు. చెరువులలో సమృద్ధిగా నీరు ఉన్నందున చేప పిల్లలు పెంచడానికి ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ మత్స్యకారులకు ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. తదితర ఏవైనా సమస్యలుంటే ప్రభుత్వానికి తెలియజేస్తామని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వెంకయ్య, మత్స్య సహకార సంఘ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన నగరంలా తీర్చిదిద్దుతాం

**రూ.10లక్షలతో ప్రగతి పనులు ప్రారంభం : జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్**



**జవహర్ నగర్, అక్టోబర్7( నినాదం న్యూస్ )** జవహర్ నగర్ కార్పొరేషన్ ను పరిశుభ్రమైన నగరంలా తీర్చిదిద్దుతామని, ఎక్కడ చూసిన అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని మేయర్ శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ 18వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 10లక్షలతో సోమవారం భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలు నివసించే గబ్బిలాల్పేట్ ప్రాంతంలో మురుగుకాలువలు లేకపోవడంతో రోడ్లపై మురుగునీరు ఏరులై పారేదని, ఇకపై మురుగు రోడ్లపై కనిపించదని అన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథనీటి కనెక్షన్ కల్పించామని, అభివృద్ధిలో రాజీపడేదిలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, నాయకులు కొమురయ్య, మేడ స్వామి, మంద శ్రీనివాస్, సింగారం శేఖర్, శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లి ఘట్కేసర్ రోడ్డు విస్తరణపై ప్రజావాణిలో ఫిర్యాదు



**కీసర అక్టోబర్ 7(నినాదం న్యూస్)** రాంపల్లి నుండి ఘటకేసర్ వైపు వెళ్ళే ప్రధాన మార్గము నందు రోడ్డు విస్తరణకు ఇటీవలే మార్కింగ్ చేపట్టారు. కాగా మార్కింగ్‌లో తీవ్ర అవక తవకలు చోటు చేసుకున్నాయని, దక్షిణ వైపు ప్లాట్‌లలో అధిక కోతకు గురవ్వటము ఉత్తరం వైపు ప్లాట్లలో ఏభాగము మాత్రము మార్పులు లేకపోవటము గమనార్హమని ప్లాట్స్ యజమానులు అన్నారు. ప్రభుత్వము వెంటనే స్పందించి మార్కింగ్‌ను న్యాయ బద్దంగా రోడ్డు మధ్యలో నుండి కొలతలు వేసి సంబంధింత ప్లాట్స్ కొనుగోలుదారులకు న్యాయం జరిగేలా చూడాలని ప్లాట్ యజమానులు నాగారం మున్సి పాలిటిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రము సమర్పించారు.

## మధుసూదన్ రెడ్డిని కలిసిన రుద్రారం యువ నాయకులు



**చేవెళ్ల అక్టోబర్ 07( నినాదం న్యూస్):** ఇటీవల రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియామకం అయిన ఎలుగంటి మధుసూదన్ రెడ్డిని చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం రుద్రవరం గ్రామం లోని యువ నాయకులు బంద శివ కుమార్ ఆధ్వర్యంలో కొకపేటలోని ఆయన స్వగృహంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి ఎలాంటి సమయాలలోనైనా ఇబ్బందులు సమస్యలు ఎదురైతే పరిష్కరించడానికి ప్రభుత్వం తరపున తాను ఎప్పుడు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం అడక్షుడు చెంద్ర శేఖర్ శంకర్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాలాపై బ్రిడ్జి నిర్మించండి

- బండి రమేష్‌కు వినతి

**కూకట్ పల్లి, అక్టోబర్ 7 (నినాదం) :** బాలానగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్ నవజీవన నగర్ మధ్యలో ఉన్న నాలాపై బ్రిడ్జి నిర్మించాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం బాలానగర్ లోని ఆ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జీ బండి రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలాపై బ్రిడ్జి లేకపోవడంతో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లడానికి చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హాయంలో ఎన్నిసార్లు విన్నవించిన సమస్యకు పరిష్కారం లభించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఇక్కడ బ్రిడ్జి నిర్మించి సమస్యను పరిష్కరించి, స్థానికులకు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ సమస్యపై ప్రభుత్వ పెద్దలు, అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్థానిక నాయకులకు బండి రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, రామ్మోహన్, పులి శ్రీకాంత్ ,పులి శివ ,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమి స్వాహా

**ఖాజా గూడా ఐటి కారిడార్‌లో**

**ఎస్సీ కార్పొరేషన్ సంబంధించిన రూ.260 కోట్ల విలువ చేసే 4.25 ఎకరాల కబ్జా**

**నిషేధిత జాబితాలో ఉన్న**

**జోరుగా సాగుతున్న క్రయవిక్రయాలు**

**ప్రభుత్వ భూమిలో అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**




**మాదాపూర్, అక్టోబర్7 (నినాదం) ప్రతినిధి** ఖాజా గూడా ఐటి కారిడార్‌లో కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. 260 కోట్ల విలువ చేసే ఈ భూములపై అధికారుల తోడ్పాటుతో బడా రియల్టర్‌లు కన్నేశారు. సర్వేనెంబర్ 27/1,38/పిలలో 4.28 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూములు రంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఆధీనంలో ఉన్నాయి. రికార్డులు వారి పేరిట బదులయించారు. ఈ భూమిని 1982లో దళితుల అభ్యున్నతి కోసం ఎస్‌సి కార్పొరేషన్ కోళ్ల ఫారాలు ఏర్పాటు చేసుకున్నందుకు కేటాయించారు. ఒక్కో లబ్ధిదారునికి 242 గజాలు చొప్పున స్థలాలు కేటాయించారు. ఈ స్థలాలలో కోళ్ల ఫారాలు ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందాలన్నది అప్పటి ప్రభుత్వ లక్ష్యం. ఈ స్థలాలు అమ్మడాన్ని, కోనడాన్ని ప్రభుత్వం నిషేధించింది. వేరే వ్యక్తుల పేరిట బదలాయింపు, క్రయవిక్రయాలు నిషేధమని ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు సాక్షిగా కబ్జాలు జరుగుతున్నాయి. బినామీ లబ్ధిదారులను తెరపైకి తెచ్చి వారి పేరిట భూ బదలాయింపులు చేసి కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. సుమారు రూ.260 కోట్ల విలువ చేసే ఈ భూములు ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తుల ఆధీనములో ఉన్నాయి. ఐటీ కారిడార్‌లో విలువైన ప్రభుత్వ భూములు రక్షించుకోవడంలో అటు రెవెన్యూ అధికారులు,అటు రంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. కొంతమంది లబ్దిదారులు నిబంధనలకు విరుద్ధంగా ఇతరులకు విక్రయించి సేల్ డీడ్ చేశారు. రిజిస్ట్రేషన్ అధికారులు భారీగా లంచాలు తీసుకొని 2010లో పూర్తి స్థాయిలో రిజిస్ట్రేషన్ జరిగిపోయింది. ఈ సర్వే నెంబర్ లలో క్రయవిక్రయాలు నిషేధిస్తూ ఆదేశాలు ఉన్న పట్టించుకోకుండా వ్యవహారం నడిపారనే ఆరోపణలు ఉన్నాయి. కబ్జాదారుల చకచక బ్యాంక్‌లో ఈ స్థలాలను తనాఖాపెట్టి రూ.రెండు కోట్లు రుణాలు తీసుకున్నట్లు



సమాచారం. భారీ భవన నిర్మాణాలు జరుగుతున్న ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి.

**తప్పుడు పత్రాలతో పాగా..**

నిరుపేదలు 50 గజాల స్థలంలో గుడిసె నిర్మిస్తే ఆగమేఘాల మీద జెసిబి లతో కూల్చివేసే రెవెన్యూ అధికారులు ఖాజాగుడాలోని ఐటి కారిడార్‌లో రూ.10 కోట్లు విలువైన స్థలం కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్న పట్టించుకోవడం లేదు. తప్పుడు పత్రాలు సృష్టించి సర్కార్ స్థలాన్ని కబ్జా చేశారు. ఈ స్థలంలో నివాసం ఉంటున్నామంటూ జిహెచ్ఎంసి ట్యాక్స్ డిపార్ట్మెంట్ అధికారులు ప్రసన్నం చేసుకొని ఇంటి నెంబర్ సంపాదించారు. ఆ ఇంటి నెంబర్ ఆధారంగా 59 జీవో కింద దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ స్థకాన్ని క్రమబద్ధీకరించుకున్నారు. అనంతరం జిహెచ్ఎంసి నుంచి అనుమతులు తీసుకొని భారీ భవంతుని నిర్మిస్తున్నారు. ఇదంతా ఓ పద్ధతి ప్రకారం సర్కారు స్థలాన్ని సొంతం చేసుకున్నారు. ఇందుకు జిహెచ్ఎంసి టాక్స్, టౌన్ ప్లానింగ్ అధికారులు యధాశక్తి సహకరించారు. సామాన్యుడు బ్యాంకు రుణాలకు వెళ్తే రకరకాల కొర్రిల పెట్టి ఇబ్బందులకు గురిచేసే బ్యాంక్ అధికారులు ప్రభుత్వ స్థలములో నిర్మించిన అక్రమ నిర్మాణానికి రుణాల మంజూరు చేయడం విశేషం. ఎస్సీ కార్పొరేషన్ సంబంధించిన స్థలాలను తెలిసి క్రయవిక్రయాలు నిషేధిత జాబితాలో ఉన్న అనుమతులు మంజూరు చేయడం పట్ల సర్వత్ర ఆశ్చర్యం వ్యక్తం అవుతుంది.

**రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకుంటాం: ఆర్డీవో మల్లయ్య**

ఖాజాగూడలో సర్వేనెంబర్ 27/1,28/పి లో ఉన్న భూమిలో జరుగుతున్న నిర్మాణాలకు అనుమతులు ఎలా వచ్చాయో రికార్డులు పరిశీలించి తెలుసుకుంటాం. అనుమతులు ఏ ప్రాతిపదికగా వచ్చాయో ధ్రువీకరించుకున్న తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటాం.

**ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు: అరుణ్ గౌడ్**

దళితులకు ఉపాధి కల్పన కోసం అప్పటి ప్రభుత్వం కోళ్ల ఫారాలు ఏర్పాటు చేసుకున్నందుకు స్థలాలు కేటాయించారు. ఈ స్థలాలు కొంతమంది విక్రయించి సొమ్ము చేసుకున్నారు. మరి కొంతమంది కబ్జాదారులు లబ్ధిదారుల వద్ద కొనుగోలు చేసి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసాం ఇంతవరకు పట్టించుకోవడం లేదు.

## నిరుపేదల పెన్నిధి సీఎం సహాయ నిధి

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 7 (నినాదం న్యూస్ )** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన దాదాపు 45 లక్షల రూపాయల విలువగల 114 మంది "సీఎం సహాయనిధి" లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడంలో సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, నిజాంపేట్ కార్పొరేటర్ గాజుల సుజాత, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, పరిశే శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం, చెట్ల వెంకటేష్, మూసా ఖాన్, జునైద్, మక్సూద్ అలీ, వాహీద్, ప్రభుదాస్,



సాజిద్, పెద్ద వెంకట స్వామి, గుబ్బాల లక్ష్మీ నారాయణ, ఇస్మాయిల్, సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, ఆటో బలరాం, యేసు, మహిళా నాయకురాలు దేవి పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలి




**సిపిఐ, సిపిఎం ర్యాలీ**

**కాప్రా అక్టోబర్ 7 ( నినాదం న్యూస్ )** ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని పాలస్తీనా ఇరాన్ లెబనాన్ సిరియా దేశాలపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలని వామపక్ష పార్టీల కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సిపిఐ,సిపిఎం,పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ఈసిఐఎల్ చౌరస్తాలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ నిరసన ర్యాలీకి కాప్రా సర్కిల్ కార్యదర్శి జి.శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు జె. చంద్రశేఖర్, సిపిఐ జిల్లా నాయకులు కె. శంకర్ రావు మాట్లాడుతూ ఇజ్రాయిల్ అమానుషంగా పాలస్తీనా పై యుద్ధం ప్రకటించి 41,825మందిని హతమార్చడం జరిగిందని, ఈ మారణకాండలో చిన్నారులు16 వేలమంది , మహిళలు6 వేల మందికి పైగా చనిపోవడం జరిగిందన్నారు. అమెరికా దుశ్చర్యలను నిలుపుదల చేయాలి.వెంటనే పాలిస్తీనా, ఇరాన్, లెబనాన్, సిరియా ఇతర దేశాలపై ఇజ్రాయిల్ ధమన కాండను నిలవరించాలని కోరారు. ఐక్యరాజ్యసమితి వెంటనే జోక్యం చేసుకొని యుద్ధాలను నివారించాలని డిమాండ్ చేశారు. భారతదేశవ్యాప్తంగా వామపక్షాలు ఇతర ప్రజాతంత్ర శక్తులు ఈ రోజున నిరసన కార్యక్రమాలు చేయటం జరిగింది. దాన్లో పాల్గొన్న ప్రజానీకానికి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్. శ్రీనివాస్, సిహెచ్ ప్రసాద్, జి యాదగిరిరావు, వెంకటాచారి, దుర్గయ్య, జివి రావు, శివ నారాయణ ఎమ్మెస్ రావు, సోమయ్య చారి, సుహాసిని శశికళ, శోభ, గౌసియా,రేష్మ, సిపిఐ నాయకులు లక్ష్మీనారాయణ, సత్యప్రసాద్, సాయిలు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాదాచారుల వంతెన ప్రారంభోత్సవంతో ప్రమాదాలకు చెక్

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ ప్రధాన రహదారిలో దాదాపు మూడున్నర కోట్లతో నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానగరాభివృద్ధిలో భాగంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 54 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించామని, నేడు మహానగరాభివృద్ధిపై ఆలోచించేందుకు నగరం నుంచి ఒక్క మంత్రి కూడా లేని దుస్థితి ఏర్పడిందని



అన్నారు. నాడు నిత్యం సమీక్షలతో మహా నగరాభివృద్ధి చెందగా నేడు మహా నగరాభివృద్ధి పై సమీక్షలు నిర్వహించని వైనం ఏర్పడడం దురదృష్టకరమన్నారు. హైదరాబాద్ అంటే కేవలం మూసినే కనపడుతుందా హైదరాబాద్ నగరంలో రోడ్ల పరిస్థితి, నాలాల పరిస్థితి, మురుగునీరు పరిస్థితి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు జీడిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందులు లేకుండా వరి కొనుగోలు చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 నినాదం న్యూస్:** రైతులు ఇబ్బంది పడకుండా ఐకేపీ కేంద్రాల ద్వారా వానాకాలం పంట వరిధాన్యంను కొనుగోలు చేయాలని, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా సరిహద్దు చెక్ పోస్టుల దగ్గర నిఘా పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్ అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతుల నుంచి వచ్చే ధాన్యాన్ని ఐకేపీ 21, పిఎసిఎస్ 62,డి సి ఏం ఎస్ 22, ఎఫ్ పి ఓ 02 , మొత్తం ఐ కేపి 107 కేంద్రాల ద్వారా 100 శాతం వరిధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధాన్యం సేకరణకు అవసరమైన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, జిల్లాలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ప్రణాళికతో సజావుగా ధాన్యం కొనుగోళ్లు జరగాలని ఆదేశించారు. జిల్లాలో ఒక లక్ష 30 వేల ఎకరాలలో వరి పంట సాగైనందున, లక్షల



మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నదని, గత యాసంగిలో ఏర్పాటు చేసినట్లుగానే ఐ.కె.పి ద్వారా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మొత్తం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం గ్రేడ్-ఏ రకం ధాన్యం క్వింటాల్ కు రూ 2320/-, సాధారణ రకంనకు రూ. 2300/- లు సన్న రకం ధాన్యాన్ని కి అదనంగా 500 మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమయంత్రాలు, ప్యాడి క్లీనర్లు , కాంటాలు, టార్పలిన్లు, గన్ని సంచులు వెంటనే కొనుగోలు కేంద్రాలకు పంపాలని సూచించారు. వ్యవసాయ అధికారుల వద్ద ఉన్న వరి కోతల వివరాల ఆధారంగా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. సమావేశం లో డిఆర్డిఓ శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారి మోహన్ బాబు, డి ఎం విజయలక్ష్మి , వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి మార్కెటింగ్ అధికారి సారంగా పాణి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ సర్వే పక్కగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి అక్టోబర్ 7 (నినాదం న్యూస్)** ప్రభుత్వం జారీ చేయనున్న డిజిటల్ కార్డు సర్వే పూర్తిస్థాయిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సర్వే తీరును సోమవారం నాడు కలెక్టర్ స్వయంగా పరిశీలించి అధికారులకు తగిన సలహాలు, సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లడుతూ.. కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేర్లు, జండర్, పుట్టిన తేది, వయస్సు, కుటుంబముతో వున్నా సంబంధం, ఆధార్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా నమోదు చేయాలన్నారు. సర్వే చేయడానికి ప్రత్యేకంగా నియమించిన బృందాలు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 289 కుటుంబాలు లక్ష్యంగా నాలుగు బృందాలుగా విడిపోయి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి తాసిల్దార్ లక్ష్మణ్ బాబు సర్వే బృందాలు తదితరులు పాల్గొన్నారు.


## అభివృద్ధి పనులను పరిశీలించిన మాణిక్ రాజ్ కన్నన్



**కొడంగల్ నినాదం** కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా జరుగుతున్న పనులను మాణిక్ రాజ్ కన్నన్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ఉండాలని, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల్లో ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదువరకుండా చూడాలని సూచించారు. ఈకార్యక్రమంలో నారాయణ పేట జిల్లా కలెక్టర్ మయాంక్ మిట్టల్, తాండూరు సబ్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, కడ అధికారి వెంకట్ రెడ్డి, తహసీల్దార్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు నూతన వస్త్రాలంకరణలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7 (నినాదం న్యూస్)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ శ్రీ కృష్ణ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో ప్రగతి నగర్ వాసులు అనిల్ కుమార్, ప్రసన్న పిల్లల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాంబ శివ రెడ్డి,స్థానిక నాయకులు రవీంద్రారెడ్డి కృషి బలరాం కురు మూర్తి మహేష్ వేముల శ్రీనివాస్ అంజి నర్సింగ్. రమణారెడ్డి శ్రీనివాస్ సాయి, కుటుంబం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# మ్యాచ్ నెంబర్ 24 విజేతగా బయ్యారం పోలీస్ టీం



**పినపాక (అక్టోబర్ 7) నినాదం న్యూస్**
గోపాలరావుపేట గ్రామంలో జరుగుతున్న దసరా మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో సోమవారం 24 వ మ్యాచ్లో ఏడూళ్ల బయ్యారం పోలీస్ టీం విజయనగరం పంచాయితీ టీం మధ్య పోటీ జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బయ్యారం పోలీస్ వారు ఓపెనర్స్ సత్తిపండు 33 పరుగులు, గోవింద్ 24 పరుగులతో మంచి సుభారంభం ఇవ్వడంతో నిర్ణీత 8 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 67 పరుగులు సాధించారు. 68 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ దిగిన విజయనగరం టీంకు తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు కోల్పోవడంతో భారీ దెబ్బ తగిలింది. ఆల్ రౌండర్ ప్రదర్శనతో సత్తిపండు రెచ్చి పోవడంతో 8 ఓవర్లకు ఏడు వికెట్లు కోల్పోయి 25 పరుగులతో సరిపెట్టుకున్నారు. దింతో బయ్యారం పోలీస్ టీం 42 పరుగుల తేడాతో విజయం సాధించారు. బ్యాటింగ్‌లో 33 పరుగులు, బౌలింగ్‌లో తొలి రెండు వికెట్స్ తీసిన వారి విజయానికి తోడ్పడిన సత్తి పండు కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు .ఈ అవార్డును వారి కెప్టెన్ ఎస్సై ఇ. రాజ్ కుమార్ చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని. క్రీడలను వీక్షించడానికి వచ్చిన క్రీడాకారులకు అభిమా నులకు మేనేజ్ మెంట్ వారు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించారని వారికి అభినందనలు తెలిపారు. ఆటలో గెలుపు ఓటములు సహజం అని ఎలాంటి గొడవలు జరగకుండా ఆటలలో పాల్గొనాలి అని తెలిపారు.

## దివ్యాంగుల మధ్య పుట్టినరోజు వేడుక




**సత్తుపల్లి, అక్టోబర్ 7 (నినాదం న్యూస్)**
పేదల నేస్తం సేవా సంఘం సమక్షంలో సత్తుపల్లి సిద్దారం రోడ్‌లో గల స్వర్ణిక దివ్యాంగుల సేవా ఆశ్రమంలో నరేష్ నాగలక్ష్మి దంపతుల కుమార్తె కేషిత మొదటి పుట్టినరోజు వేడుక సందర్భంగా కేక్ కటింగ్ చేసి, తినుబండారాలు, పండ్లు పంచిపెట్టి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పేదల నేస్తం పాలడుగు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నిరుపేదలు, దివ్యాంగుల ఆశీర్వచనాల మధ్య పుట్టినరోజు వేడుక జరపటం ఆదర్శనీయమని కుటుంబ సభ్యులను అభినందించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు రవికుమార్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యశ్విక, లక్ష్మణరావు, కృష?కుమారి, లోక్షిత్, భవిష్య ప్రజ్ఞ ఆశ్రమ వాసులు బాజీ బాబా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

- రాష్ట్ర వడ్డెర సంఘం సంక్షేమ అధ్యక్షుడు ఎత్తిరి మారయ్య



**కొల్చారం అక్టోబర్ 7( నినాదం న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర సామాజిక వర్గానికి న్యాయం చేయాలని రాష్ట్ర వడ్డెర సంఘం సంక్షేమ అధ్యక్షుడు ఎత్తిరి మారయ్య అన్నారు. మండల కేంద్రమైన కొల్చారంలో మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు జరిపేటి రాజు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం వడ్డెరలను బీసీ ఏ నుంచి తొలగించి ఎస్టీ జాబితాలో కలపాలన్నారు. ప్రత్యేక వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి, జనాభా నిష్పత్తిన నిధులు సమకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎత్తిరి మారయ్య, జగన్, రాములు, మండల వడ్డెర సంఘం అధ్యక్షులు జెరిపేటి రాజు, నాయకులు భాగయ్య, శేఖర్, కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు నాలా కబ్జాను అడ్డుకోండి

- ప్రజావాణిలో కలెక్టర్‌కు రైతుల వినతి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (నినాదం న్యూస్): అక్టోబర్ 7,**
నారాయణపేట మండలం పళ్ల బుజూర్గ్‌లోని నల్ల చెరువు నాలా కబ్జా అవుతున్నదని దానిని అడ్డుకొని రైతులకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రైతులు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. సర్వే నెంబర్లు 690,699,690/1,690/2పొలాల పక్కనుంచి నాలా వెళుతుంది. అయితే సర్వే నెంబర్ 700,701లో రియల్ ఎస్టేట్ వ్యాపారి దినేష్ వెంచర్ ఏర్పాటు చేశారు. అలాగే చెరువు నాలాను కబ్జా చేయడం జరిగింది.దాంతో నాలా ద్వారా వెళ్ళే నీరు రైతుల పోలాల్లోకి వస్తున్నాయని,అంతకు ముందు ఇరిగేషన్ ఏఈ,డిఈ లకు విన్నవించగా వారు నాలా ను తెరిపించి యధావిధిగా నాలా ఉండాలని రియయల్ ఎస్టేట్ వ్యాపారికి ఆదేశాలు ఇచ్చారు కానీ ఆ వ్యాపారి బీ ఖాతారు చేస్తూ నాలాను మూసివేశారు. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా శాశ్వతంగా నాలా ను కాపాడాలని రైతులు ఆశప్ప,నర్సింహులు,ఉసేనప్ప,మంగలి గోపాల్,గుత్తి రమేష్ విన్నవించారు.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు

- పాల్గొన్న మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవ సంబరాలలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. మహిళా కార్పొరేటర్లు,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధికారులు,ఉద్యోగులు,సిబ్బందితో కలిసి మేయర్ బతుకమ్మ ఆడి,ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అందరికీ ముందస్తు బతుకమ్మ, విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో కార్పొరేటర్లు లక్ష్మీ కుమారి,ఎం.సుజాత, ఆయా విభాగాల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జోరుగా నకిలీ పురుగు మందుల దందా



- అధికారుల అండదండలతో నకిలీ పురుగుమందుల విక్రయాలు
- సిండికేట్ గా ఏర్పడి రైతు నడ్డి విరుస్తున్న పెర్టిలైజర్స్ యాజమాన్యం
- కీలుబొమ్మలుగా మారిన వ్యవసాయ శాఖ అధికారులు
- ఫెర్టిలైజర్ షాప్ లపై తనిఖీలు శూన్యం



**పినపాక (అక్టోబర్ 7) నినాదం న్యూస్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని దుగినేపల్లి శేగర్శల టి కొత్తగూడెం జానంపేట మూల మల్లారం ఏడూళ్ళ బయ్యారం బయ్యారం క్రాస్ రోడ్ సీతంపేట పినపాక గోపాలరావుపేట తోగూడెం గ్రామాలలో ఉన్నటువంటి ఫెర్టిలైజర్స్ షాప్ ల యజమానులు సిండికేట్ గా ఏర్పడి రైతులకు నకిలీ పురుగు మందులు అంటగట్టి మోసం చేస్తున్నారు. పినపాక మండలంలో సన్న కారు చిన్న కారు రైతులు ఎక్కువగా ఉంటారు. సన్న కారు చిన్న కారు రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రైతుకు పెట్టుబడి పెట్టి విత్తనముల నుండి ఎరువుల పురుగుమందులు అన్ని నకిలీవి అందించి రైతుకు ఎక్కువ పెట్టుబడి అయ్యేలా చేయడమే ఫెర్టిలైజర్స్ యజమానుల లక్ష్యంగా ఉన్నట్లు కనిపిస్తోం దని రైతులు ఆరోపిస్తున్నారు. సన్న కారు చిన్న కారు రైతులకు బ్రాండెడ్ కంపెనీ పురుగు మందులు అయితే ఒకటి నుండి రెండుసార్లు మాత్రమే ఒక ఎకరానికి పిచికారి చేస్తే సరిపోతుంది. నకిలీ పురుగు మందులు నకిలీ ఎరువులు అందించడం వలన ఒక ఎకరానికి ఆరు నుండి ఏడు సార్లు పిచికారి చేయవలసి వస్తుంది. బ్రాండెడ్ కంపెనీ ఎరువులు మూడు మందు కట్టలు చల్లడంతో సరిపోతుంది. నకిలీ ఎరువులు కావడం వలన ఆరు నుండి ఏడు మందు కట్టలు ఒక ఎకరానికి చల్లవలసి వస్తుంది. రైతుకు అందించిన నకిలీ పురుగు మందులు కావడంవలన రైతు పిచికారి చేసిన నాలుగు రోజులకు ఒకసారి పిచికారి చేయవలసి వస్తుంది. రైతుకు ఒరిజినల్ పురుగు మందు కు నకిలీ పురుగు మందుకు తేడా తెలియక పోవడం వలన పెర్టిలైజర్స్ వారు ఇచ్చిన నకిలీ పురుగు మందులు మాత్రమే పిచికారి చేస్తున్నారు. ఎన్నిసార్లు పిచికారి చేసిన దోమకాటు బూజు తెగులు తాటాకు తెగులు ఎర్ర తెగులు పేనుబంక ఆకుచుట్ట పురుగు నశించక రైతులు తలలు పట్టుకుంటున్నారు. రైతులకు నకిలీ ఎరువులు నకిలీ పురుగు మందులు ఎలాంటి రసీదులు ఇవ్వరు. నకిలీ పురుగు మందులు నకిలీ ఎరువులు పిచికారి చేయడం వలన ఎం ఆర్ పి రేట్ల మీద అదనంగా వేయడం వలన రైతు ను అప్పుగా చిత్రీకరిస్తున్నారు. అందుకే రైతు ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ఐదు ఆరు సంవత్సరాల క్రితం ఒక రైతు ఒక ఎకరానికి వంద గ్రాముల నామిని గోల్డ్ పిచికారి చేస్తే వరి పొలంలో ఉన్న కలుపు మొక్కలు చనిపోయేవి ఇప్పుడు ఆ పరిస్థితి లేదు రెండు వందల గ్రాముల నామిని గోల్డ్ ఒక ఎకరానికి పిచికారి చేసిన ఆ మందులు నకిలీ మందులు కావడం వలన పొలంలో ఉన్న కలుపు మొక్కలు కూడా నశించడం లేదు. దీనివలన రైతు ఎంతో నష్టపోయి రైతు అప్పుల బారిన పడుతున్నాడు. పేర్టిలైజర్స్ యజమానులు ఫెర్టిలైజర్స్ యజమానుల షాపులకు కొంత దూరంలో గోడౌన్ ని. ఏర్పాటు చేసుకొని అందులో నకిలీ ఎరువులు, నకిలీ పురుగు మందులు తెలంగాణ. ప్రభుత్వం నిషేధించిన పురుగుమందులను ఆ గొడౌన్‌లో భద్రపరిచి రైతులకు అప్పగిస్తారు. రైతులకు అసలు మందుకు నకిలీ మందులకు తేడా తెలియకపోవడంతో రైతు మోసపోతున్నాడు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతు ఫెర్టిలైజర్స్ యజమాన్యాలకు అప్పగించగా రైతుకు గిట్టుబాటు ధర రాక తరుగు పేరుతో రైతు పండించిన పంటలో కోతలు విధిస్తూ వేధిస్తూ ఉంటారు.

**ఫెర్టిలైజర్స్ యజమానులే రైతు పండించిన పంటకు ధర నిర్ణయిస్తారు**

ఫెర్టిలైజర్స్ యజమానులకు రైతు పండించిన పంట మొత్తం అప్పగిస్తే తరుగుల పేరుతో నడ్డి విరుస్తూ అప్పు గా తేలుస్తున్నారు. మిగిలిన అప్పుకు వడ్డీకి వడ్డీ వేసి దాన్ని మళ్ళీ కొండంత అప్పుగా చేసి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. రైతుకు సలహాలు సూచనలు ఇవ్వవలసిన వ్యవసాయ శాఖ అధికారులే సిండికేట్ గా ఏర్పడిన ఫెర్టిలైజర్స్ యజమానులతో చేతులు కలపడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పినపాక మండల వ్యాప్తంగా నకిలీ పురుగుమందుల విక్రయాలు జోరుగా నడుస్తున్న ఫెర్టిలైజర్స్ షాప్ లపై తనిఖీలు శూన్యం తనిఖీ చేసిన షాపులను ఒకటి కూడా సీజ్ చేసిన దాఖలాలు లేవు పెర్టిలైజర్స్ యాజమాన్యం సిండికేట్ గా ఏర్పడి వ్యవసాయ శాఖ అధికారులను కీలుబొమ్మలుగా వాడుకుంటూ నెల నెల ముడుపులు అందించడం వలన వ్యవసాయ శాఖలో అధికారులు ఫెర్టిలైజర్ షాపుల వైపు కన్నెత్తి చూడటం లేదు అని గుసగుసలు వినిపిస్తున్నాయి. మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారో లేరో తెలియక రైతులు తలలు పట్టుకుంటున్నారు.

## పిల్లలకు సరియైన పోషకాలు అందించాలి

ఎంఎల్ హెచ్‌పి డాక్టర్ గీత



**కాటారం, అక్టోబర్ 07 నినాదం న్యూస్**
బరువు తక్కువగా ఉన్న పిల్లలకు సరియైన పోషకాలు అందించాలని ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ గీత అన్నారు. సోమవారం కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామంలో స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక ఆదేశాల మేరకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామంలో జ్వర సర్వేను నిర్వహించి అవగాహన కల్పించారు. గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్ను డాక్టర్ గీత, వైద్య సిబ్బంది సందర్శించి బరువు తక్కువగా ఉన్న పిల్లలను పరీక్షించి పిల్లలకు సరియైన పోషకాహారాలు అందించాలని తెలియజేశారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. కావున ప్రజలు అప్రమత్తతో ఉండి ప్రతి మంగళ, శుక్రవారాలు పాటించాలని సూచించారు. ఇంట్లో ప్లాస్టిర్ కవర్లు, కొబ్బరిబొండాలు, పాత చెత్త సామాన్లు లేకుండా దూసుకోవా లన్నారు. ఇంటి చుట్టూరా నీటి గుంటలు లేకుండా చూసుకోవాలనీ, మురికి నీటిగుంటలు ఉకుట్లయితే, వాటిని వెంటనే పూడ్చి వేయాలన్నారు. 1 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ద్వా రాలకు సంబంధించిన అన్ని రక్త పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయబడుతాయని, కావున ప్రజలు బట్టి సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎలా డాక్టర్ గీత, హె అసిస్టెంట్ సమ్మయ్య, ఏఎన్ఎం సరళ, ఆ కార్యకర్తలు లక్ష్మి, శరధ, అంగన్వాడి టీచరు పాల్గొన్నారు.


## దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



**మెదక్ ప్రతినిధి అక్టోబర్ 7(నినాదం న్యూస్)**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలు లో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి తగు చర్యలు నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అధికారులకు ఎండార్స్మెంట్ చేసిన, దరఖాస్తులు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు తమ సమస్యలను నేరుగా చెప్పుకునే వేదికగా ప్రజావాణి కార్యక్రమం ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్క దరఖాస్తుపై త్వరితగతిన స్పందించి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. మొత్తం 55 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు. ధరణి -15, పింఛన్లు -01, రుణమాఫీ-04, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు-06, ఇతర సమస్యలు- 29 ప్రతిశాఖలో ప్రజావాణి దరఖాస్తులు తక్షణ పరిష్కారానికి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రానున్న ప్రజావాణిలో దరఖాస్తులు పరిష్కార నివేదికలతో హాజరు కావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన నూతన అసోసియేషన్ సభ్యులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రంగారెడ్డి నగర్ 127 డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ (గుబురు గుట్ట) కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సభ్యులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్‌ను షాపూర్ నగర్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బస్తీ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన బండారు నారాయణతో పాటు ఇతర సభ్యులను మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అభినందించి, ఘనంగా సత్కరించారు. సంక్షేమ సంఘాల తో బస్తీల అభివృద్ధి సాధ్యమవుతుందని, బస్తీల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారంతోపాటు బస్తీ అభివృద్ధికి తాను కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ వారికి హామీ ఇచ్చారు. వివిధ బస్తీలు, కాలనీల నుండి పలువురు దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆహ్వాన పత్రికలను మాజీ ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంజయ్ గాంధీ నగర్ కాలనీ అసోసియేషన్ నూతన అధ్యక్షులు బండారు నారాయణ, సభ్యులు రమేష్, రాజు, పరమేష్, గంగా, వెంకటేష్, కిరణ్, రాజేష్, సోహెల్, సుధీర్, మహేష్ యాదవ్, చిన్న, దుర్గేష్, కిరణ్, శ్రీకాంత్, బాలు, అబ్రహం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7 (నినాదం న్యూస్ )**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంఘ సభ్యులు శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవలకు అన్నదాన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఆహ్వాన పత్రికలను పలువురు అందజేశారు.

## బతుకమ్మ సంబరాలకు బయలుదేరిన పెద్ద గోల్కొండ గ్రామస్తులు

**శంషాబాద్ సోమవారం 7 (నినాదం న్యూస్)**
నర్కూడ గ్రామంలోని అమ్మపల్లి దేవాలయం ఆవరణలో జరుగుతున్న బతుకమ్మ సంబరాలకు బయలుదేరారు. శంషాబాద్ మండల పరిధిలోని పెద్దగోల్కొండ గ్రామం నుండి అమ్మపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం వద్ద ఈ రోజు సాయంత్రం జెడ్పిటిసి నీరటి తన్విరాజ్ ఆధ్వర్యంలో జరుగుతున్న బతుకమ్మ సంబరాల కార్యక్రమంలో పెద్దగోల్కొండ గ్రామ మాహిళలు, నాయకులు హాజరుకానున్నారు.




# మణుగూరులో జీవి మాల్ ప్రారంభం

- స్టెప్పులు వేసిన సినీ హీరోయిన్ అనసూయ
- భారీగా తరలించిన జనం





**మణుగూరు అక్టోబర్ 7(నినాదం న్యూస్) :**
మణుగూరు పట్టణ వాసులకు చిరకాల వాంఛ జీవి మాల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను సినీ హీరోయిన్ అనసూయ సోమవారం ప్రారంభించారు. జీవి మాల్ ప్రారంభోత్సవం సందర్భంగా సంస్థ యాజమాన్యం డైరెక్టర్ అండ్ చైర్మన్ గుర్రం ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ప్రారంభోత్సవం పురస్కరించుకొని జీవి మాల్ యాజమాన్యం భారీ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మణుగూరు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జీవి మాల్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి మణుగూరు సబ్ డివిజన్ ప్రాంతంలో వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. ప్రారంభానికి విచ్చేసిన సినీ హీరో అనసూయ హుషారుగా స్టేజిపై ఎగురుతూ స్టెప్పులు వేసి జనాల్ని ఆకర్షింప చేశారు. అనంతరం షాపింగ్ కాంప్లెక్స్ లో జ్యోతి ప్రజ్వలన వెలిగించి ఆమె ప్రారంభించారు. షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ..... మణుగూరు ప్రాంతానికి రావడం నా అదృష్టమని ఇక్కడ ప్రజలంతా అంకితభావంతో ఉన్నారని ఆమె అన్నారు. ఇక్కడ ప్రజల స్పందన చూసి నాకు ఆశ్చర్యం వేసిందని ఆమె అన్నారు. ఆమె నటించిన సినిమాలు పుష్ప టు సినిమా షూటింగ్ పూర్తి అవటం జరిగిందని ఆమె పేర్కొన్నారు. డిసెంబర్ ఆరో తారీఖున సినిమా రిలీజ్ కాబోతున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు అతి తక్కువ ధరలో జీవి మాల్ షాపింగ్ ద్వారా బట్టలు లభించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. జీవి మాల్ ప్రారంభానికి వచ్చినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆమె అన్నారు. అనంతరం షాపింగ్ మాల్ ఎదురుగా ఏర్పాటుచేసిన స్టేజిపై ప్రజలకు అభివాదం చేస్తూ సినీ గేయాలకు స్టెప్పులు వేస్తూ డాన్సులు వేశారు. షాపింగ్ మాల్ లో ప్రతి ఒక్కరూ కొనుగోలు చేయాలని మీ పిల్లం పాపలతో షాపింగ్ మాల్ను సందర్శించి, అతి తక్కువ ధరలకు బట్టలు కొనుగోలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. భవిష్యత్తు కాలంలో మణుగూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో సినిమా షూటింగ్లకు అవకాశం కల్పించే విధంగా డైరెక్టర్ తో మాట్లాడుతానని ఆమె పేర్కొన్నారు. మండే ఎండను సైతం లెక్కచేయని జనాలను చూసి ఎంతో ఆప్యాయతగా జనాలకు అభివాదం చేస్తూ ఆమె సందడి చేశారు. ఈ కార్యక్రమంలో జీవి మాల్ మేనేజింగ్ అండ్ డైరెక్టర్ గుర్రం ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

**జీవి మాల్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే**

మణుగూరులో సోమవారం జీవి మాల్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం ప్రజలు షాపింగ్ కాంప్లెక్స్ కొరకు దూరప్రాంతాలైన కొత్తగూడెం ఖమ్మం వెళ్లేవారని, అటువంటి అవసరాన్ని జీవిమాల్ యాజమాన్యం మణుగూరులోనే ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ప్రజల అవసరాలను ఉన్న ఊర్లోనే తీర్చుట కొరకు అతిపెద్ద షాపింగ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయటం యాజమాన్యాన్ని అభినందించారు. షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటుతో ప్రజలకు ఖర్చుతో పాటు సమయం కూడా ఆదవుతుందని ఆయన అన్నారు. అనంతరం షాపింగ్ కాంప్లెక్స్ ఎండి అండ్ చైర్మన్ గుర్రం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా షాపింగ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మా జీవి మాల్ కాంప్లెక్స్ లో మూడు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. మేము కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసులం కాబట్టే మారుమూల ప్రాంతమైన మణుగూరులో కూడా జీవి మాల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. మణుగూరు బ్రాంచ్ ప్రారంభంతో మా బ్రాంచులు 18వ బ్రాంచిగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. 18 బ్రాంచ్ లలో సుమారు 4000 మంది వర్కర్స్ పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అతి తక్కువ ధరలో నాణ్యమైన వస్త్రాలను సరఫరా చేసే మా కాంప్లెక్స్ ని ప్రజలందరూ సహకరించి మరింత అభివృద్ధి కొరకు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జీవి మాల్ యాజమాన్యం ఉమామహేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యేని సన్మానించారు.

## వినతులను స్వీకరించిన మాజీ ఎమ్మెల్సీ కొండా



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (నినాదం న్యూస్)**
మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ రాంనగర్‌లోని కొండా క్యాంప్ కార్యాలయంలో సోమవారం ప్రజల నుంచి విజ్ఞప్తులను, వినతులను స్వీకరించారు. ప్రజలకు అన్నివేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని, సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని, కార్యకర్తలకు, నాయకులకు కొండా మురళీధర్ రావు ప్రజలకు స్పష్టం చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 నినాదం న్యూస్:**
జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు)సుదీర్‌లతో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (115) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు




**చేవెళ్ల అక్టోబర్ 07( నినాదం న్యూస్):**
చేవెళ్ల మండల కేంద్రంలోని సిపిఐ కాలనీ పేస్ 2లో భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జిల్లా సలహాదారు నీలమ్మ జిల్లా ఉపాధ్యక్షురాలులక్ష్మీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల హాజరైనారు ఈ సందరరేగా కాలనీ వాసులతో కలిసి ఆట పాటలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మను రకరకాల పూలతో అలంకరించి పసుపు కుంకుమలతో గౌరమ్మను పూజించి తెలుగింటి ఆడపడుచులు పట్టు వస్త్రాలు ధరించి ఎంతో ఆనందంగా చేసుకునే గొప్ప పండుగ ఈ బతుకమ్మ పండుగ అని తొమ్మిది రోజులు ఈ బతుకమ్మ సంబరాలు తెలుగింటి ఆడపడుచులు జరుపుకుంటారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఒకే రామస్వామి, శంకర్పల్లి పార్టీ కార్యదర్శి సుధీర్, ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ, కాలనీవాసులు లలిత యాదమ్మ, వెంకటమ్మ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్, ప్రముఖ వ్యాపారవేత్త ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు చల్లా లక్ష్మికాంత్**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (నినాదం న్యూస్)**
దుర్గా మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, భక్తులందరిని చల్లగా చూడాలని పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్, ప్రముఖ వ్యాపారవేత్త ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు చల్లా లక్ష్మికాంత్ అన్నారు. సోమవారం దుర్గామాత చండిమాత అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందరరేగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ నందు నిర్వహించిన చండి హెూమం నందు రాచకొండ శ్రీనివాస్ దంపతులు, చల్లా లక్ష్మికాంత్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూలకంటి నాగరాజు, బజ్జురి శ్రీనివాస్, వీరవల్లి విజయ్, ఆలయ అధ్యక్షులు ఉప్పల సత్యనారాయణ, ముప్పారపు బాబురావు, సాగర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

**- దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలను హనుమంత రెడ్డి**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గాంధీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయి రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా దేవీ నవరాత్రి వేడుకలు నిర్వహించారు. ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని కొలను హనుమంత రెడ్డి అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎమ్ సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కాలనీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కోసమే మార్కెట్ కమిటీలు

**- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**చింతపల్లి, అక్టోబర్ 7(నినాదం న్యూస్)**
వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైతులకు మేలు చేయడానికి కృషి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు మేలు చేయడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని ఆయన అన్నారు. ఎస్ఎల్‌బిసి సొరగ మార్గం, డిండి ఎత్తిపోతల పథకం ద్వారా నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయడమే తమ లక్ష్యమని, రైతులు దళారుల మాటలు నమ్మి తమ భూములను విక్రయించరాదని ఆయన సూచించారు. రాష్ట్రంలో అన్ని గ్రామాలకు డబల్ రోడ్లు వేయాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. అనంతరం మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దొంతం అలివేలు సంజీవరెడ్డిల తోపాటు 13 మంది డైరెక్టర్ల తో మార్కెట్ కమిటీ కార్యదర్శి వేణు కుమార్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం డిండి ఎత్తిపోతల పథకం, ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం ద్వారా తాగు సాగు నీరు అందించగలిగితే తమ జన్మ ధన్యమైనట్లని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడమే తన లక్ష్యమని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలుపల్లా వెంకటరెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 07 నినాదం న్యూస్**
ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు జిల్లా రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి తగు చర్యలు నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులకు ఎండార్స్మెంట్ చేసిన, దరఖాస్తులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిశిత పరిశీలన చేయాలని, తదుపరి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో 44 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ప్రజావాణిలో మొత్తం 383 దరఖాస్తులు రాగా 205 పరిష్కరించారని 183 దరఖాస్తులు పెండింగులో ఉన్నట్లు తెలిపారు. వచ్చే వారం తహసీల్దార్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు ఇప్పటి వరకు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించబడినవి, పెండింగ్ పై నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులో తనిఖీలు

నినాదం ఎఫెక్ట్


ఫర్టిలైజర్ షాపుల మాయ



**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 07(నినాదం న్యూస్ )**
మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ ఫెస్ట్ సైడ్,సీడ్స్ షాపులలో జిల్లా అగ్రికల్చర్ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయ్ చంద్ర, మరిపెడ ఏఓ వీరా సింగ్ పలు ఫర్టిలైజర్ షాపులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. డీలర్ల వద్ద పెస్టిసైడ్ పీసీలు అలాగే ఎరువులకు సంబంధించిన ఓ పార్మ్ లేకపోవడం డీలర్లకు స్టాఫ్ సేల్ నోటీసులు ఇవ్వడం జరిగింది. తానంచర్లలోని తిరుమల ఫర్టిలైజర్, ఎల్లంపేటలోని జోగేంద్ర రైతు నేస్తం ఫర్టిలైజర్ షాపులను మూసి వేయడం జరిగిందని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆమోదిత మందులను మాత్రమే అమ్మకాలు జరపాలని,రైతులకు కంపెనీ మందులను అందజేసి పంటలకు పట్టిన చీడపురుగుల నివారణ గురించి సలహా సూచనలను తెలపాలన్నారు.

## ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు సరికావు

**– ముస్లింల నిరసన ర్యాలీ**



**కోదాడ, అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
ముస్లింల ఆరాధ్య దైవం మొహమ్మద్ ప్రవక్త మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల, కోదాడ పట్టణ ముస్లింల ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం కోదాడ పట్టణ సిఐ రాముకి వినతి పత్రం అందజేశారు. షేక్ ముస్లిం నాయకులు నయిం మాట్లాడుతూ.. ముస్లిం మతాన్ని రెచ్చగొట్టే విధంగా ముస్లింల ఆరాధ్య దైవం అయినటువంటి మహమ్మద్ ప్రవక్తపై.. బీజేపీ నాయకులు యతి నర్సింగ్ ఆనంద్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. నర్సింగ్ ఆనంద్‌ను వెంటనే ఉరి తీయాలని అతని పేరుమీద ఎఫ్ఐఆర్ చేయాలని డిమాండ్ చేశారు. జమీయతుల్ ఉలుమా హింద్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ ఖాదిర్ సాబ్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణ సిఐకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మౌలానా ముఫ్తీ అతర్, హామీద్ మౌలానా, మాజీ కౌన్సిలర్ షేక్ , నయీం ఎండి ఖజా, మొయినుద్దీన్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ మెంబర్ బాగ్దాద్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ షమియా షేక్ జహీర్, అలీ షేక్ భాజన్ ఎండి సుజావుద్దీన్ షేక్ నజీర్ కోదాడ మత పెద్దలు గురువులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా వద్దు-ప్రజల ప్రాణాలే ముద్దు

**- ఈనెల 9న రైతుల పక్షాన పాదయాత్ర - మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**



**కొడంగల్ నినాదం**
పచ్చని పంటపొలాలతో, సస్యశ్యామలంగా ఉన్న కొడంగల్ ప్రాంతంలో ఫార్మా కంపనీ ఏర్పాటుతో ప్రజల నోట్లో మట్టికొట్టడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుతంత్రాలు పన్నుతున్నారనీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం దుద్యాల మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు చాంద్ పాషా ఇంటి దగ్గర ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాటాడుతూ కొడంగల్ ప్రజలు ఆశీర్వదిస్తే రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతానని ఈప్రాంతం అభివృద్ధి చేస్తానని మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రాంతం అభివృద్ధి చేయకుండా,హకీంపేట్, పోలేపల్లి, లగచర్ల, రోటిబండా తాండాపులిచర్ల తాండ రైతుల భూములు తీసుకుని ఫార్మా కంపనీ ఏర్పాటు చేయడమంటే ఈ ప్రాంత రైతులను నట్టేట ముంచినట్లేననీ,ఫార్మా కంపనీతో ఈప్రాంత విషతుల్యమవుతుందనీ ఆయన అన్నారు. అన్నం పెట్టే చేతులకు విషం అందిస్తున్నారనీ, ఇది సరికాదని ఈనెల9న పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయం నుండి లగచర్ల, రోటిబండా తాండ,మీదుగా దుద్యాల మండల కేంద్రం వరకు పాదయాత్ర చేస్తున్నామనీ, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరవుతున్నారనీ, రైతులు ఈప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని మహేశ్వరం, ఇబ్రహీం పట్నం నగరాలలో 14 వేల ఎకరాల భూమిలో ఫార్మా ఏర్పాటుకు జీఓ విడుదలైనప్పటికీ, అక్కడ ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయకుండా కొడంగల్ లో ఫార్మా ఏర్పాటు కు చొరవ చూపుతున్నారంటే ఇది రైతుల నోట్లో విషం పెట్టడమే తప్ప మరోటి కాదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో ఫార్మా కంపనీ ఏర్పాటు ను వెనక్కి తీసుకోవాలని హితువు పలికారు.ఇప్పటి వరకు దాదాపుగా40%మాత్రమే రుణమాఫీ చేశారని, ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయల రుణమాఫీ ప్రతిరైతుకు అందించాలనీ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ బొంరాస్ పేట మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి,మాజీ వైస్ ఎంపిపి శేరినారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కోట్ల మైపాల్, బిఆర్ ఎస్ నాయకులు విషు?వర్ధన్ రెడ్డి,మహేందర్ రెడ్డి,మధుసూదన్ యాదవ్, సలీం, బాబర్, యువనాయకులు మడిగె శ్రీనివాస్, నరేష్,రవిగౌడ్ సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలి

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**



**చేవెళ్ల అక్టోబర్ 07(నినాదం న్యూస్):**
అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో అప్ప జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని టెండర్ల ప్రక్రియ పూర్తయిన పనులను ఎందుకు ప్రారంభం కావడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు రోడ్డు విస్తరణ జరగకపోవడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అనేకమంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి ప్రస్తుతం ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి రోడ్డు విస్తరణ పనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని వెంటనే పనులు ప్రారంభం కోసం కృషి చేయాలని అన్నారు. లేనిపక్షంలో ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేసిన వారు అవుతారని అన్నారు. అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మొయినాబాద్ మండల నాయకులు మహేందర్, చెన్నయ్య,రవీందర్, హైమద్, బాలు, రవి, శ్రీను, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం తగదు

**- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (నినాదం న్యూస్)**
ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం తగదని బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు ప్రవీణ్, చంద్ర రాజయ్య, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, బయలజిస్ట్ మాధవరెడ్డి, హెచ్ఓ రమేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, ఇన్చార్జి సిపి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, టిఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు పునరావృతం కాకుండా పనిచేయాలి : ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 07 నినాదం న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలోని ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా బాధితుల నుంచి 17 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో ఎస్పీ మాట్లాడారు. చట్టపరిధిలోని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని, ఫిర్యాదుదారులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్నా వివిధ పిటిషన్లపై తన కార్యాలయానికి రిపోర్ట్ పంపించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల పిర్యాదులు పునరావృతం కాకుండా సమర్థవంతంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే అన్నారు.

## 2 నుంచి శత సహస్ర చండీ విశ్వశాంతి మహాయాగం



**ఖైరతాబాద్, అక్టోబర్ 7 (నినాదం న్యూస్)**
విశ్వమంతట శాంతి నెలకొనాలని కాంక్షిస్తూ పవిత్ర అయోధ్య నగరంలో నవంబర్ 2 నుంచి డిసెంబర్ 28 వరకు శ్రీ మహా నారాయణ దివ్య రుద్ర సహిత శత సహస్ర చండీ విశ్వశాంతి మహా యాగాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు ఎల్వి సుబ్రమణ్యం తెలిపారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మహా యాగానికి సంబంధించిన బ్రోచర్ ను సత్యమూర్తి, వెంకటేశ్వరరాజు, లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, శ్రీ కంచి కామాక్షి పీఠం, చిన్మయి సేవా ట్రస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో 57 రోజులపాటు యాగాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 900 మంది వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ యాగం నిర్విరామంగా కొనసాగుతుందని తెలిపారు. భక్తి శ్రద్ధలతో కొనసాగనున్న మహా యాగం సందరరేగా ప్రతి నిత్యం పదివేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. 14 నిత్య హెూమాలు 2 యాగాలు ప్రత్యేకంగా కొనసాగుతాయని అన్నారు. ప్రత్యేకంగా నిర్వహిస్తున్న యాగాలలో పాల్గొనదల్చిన వారు తమ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు.

## చింతల్ డివిజన్ అభివృద్ధే లక్ష్యం

**- కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్‌లో రూ 62 లక్షలతో వేస్తున్న సిసి రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నెంబర్ 46 నుండి 53 వరకు ఈ రోడ్లు వేస్తున్నాము, మిగితా 54 నుండి 57 వరకు 17 లక్షలతో ప్రతిపాదనలు పంపించాము వచ్చే రెండు నెలలో ఆ రోడ్లు కూడా వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాక్ ఏ ఈ నాగరాజు, సంక్షేమ సంఘము అధ్యక్షులు శ్రీనాథ్,సీనియర్ నాయకులు సంబయ్య, బూమయ్య,మహ్మద్ హాఫిజ్, డిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సామ్రాట్, ప్రభాకర్, వరదరాజు, ఎస్సి సెల్ అధ్యక్షులు పంగా రాజు,రాము ముదిరాజ్,శ్రీధర్, ఎల్ఐసి రాజు,యూత్ అధ్యక్షులు సాయి కిరణ్ గౌడ్,సుభాష్, చందు,మల్లేష్,జహంగీర్, బాబురావు, ఈశ్వర్,నిఖిల్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**-అక్రమ రేషన్ దందా చేస్తే కఠిన చర్యలు తప్పవు.**

**-హుజూరాబాద్ పట్టణ సీఐ తిరుమల గౌడ్.**



**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం న్యూస్):** హుజురాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లి క్రాస్ రోడ్ వద్ద సోమవారం అక్రమంగా తరలిస్తున్న 10.5 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ను పోలీసుల తనిఖీల్లో పట్టుకున్నట్లు హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తెలిపారు. పట్టుబడిన రేషన్ బియ్యం విలువ రూ.18,900 ఉంటుందని, రేషన్ బియ్యంతో పాటు వాటి తరలింపుకు ఉపయోగించిన ఆటోను సీజ్ చేసి బియ్యం తరలిస్తున్న శంకరపట్నం మండలం మెట్టుపల్లికి చెందిన అంగిడి సుధాకర్, హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట కు చెందిన రేవల్లి తిరుపతి, చేల్పూరు గ్రామానికి చెందిన మణెమ్మ అనే ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తిరుమల్ గౌడ్ తెలిపారు. ఈ సందరరేగా సిఐ మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని కొంతమంది అక్రమార్గాన అమ్ముకుంటూ చట్ట వ్యతిరేక పనులు చేస్తున్నారని గతంలో కూడా రేషన్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తే కేసులు నమోదు చేశామని ఇకపై కూడా కేసులు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.

## పత్తి పంటపై రైతులకు అవగాహన సదస్సు



**జమ్మికుంట, అక్టోబర్ 7( నినాదం న్యూస్):** జమ్మికుంట క ృషి విజ్ఞాన కేంద్రం ఆధ్యర్యంలో జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ప్రపంచ పత్తి దినోత్సవం సందరరేగా రైతు వేదికలో అధిక సాంద్రత పద్ధతి పై శిక్షణ నిర్వహించారు... ఈ కార్యక్రమంలో కెవికె కిటకా శాస్త్రవేత్త ఓ. శ్రీనివాస్ రెడ్డి అధిక సాంద్రత వద్ధతిలో పత్తి సాగు చేసే విధానం, అనువైన రకాలు, పత్తి మొక్కల మధ్య దూరం, ఎరువుల యాజమాన్య పద్ధతులు, మొక్కల అక ృతిని నియంత్రించేందుకు పద్ధతులు,పత్తికి గులాబి రంగు పురుగు నియంత్రించడానికి ఏర్పాటు చేయాల్సిన లింగాకర్షణ బుట్టల ఆవశ్యకత గురించి రైతులలో చర్చించి అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో కె వి కె శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి,రాం ప్రసాద్,రాజీవ్, విషు?, ప్రవీణ్, బిసిపి ఇంచార్జ్ మహేందర్, రమేష్ పాల్గొన్నారు...

## రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థులు



**కరీంనగర్, అక్టోబర్ 7(నినాదం న్యూస్ ):** క్రీడల ద్వారా విద్యార్థులకు చాలా మేలు చేస్తుందని మరియు వారిని వివిధ రంగాలలో అగ్రగామిగా ఉండటానికి చేయూతనిస్తుందని విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి, అలోఫోర్స్ విద్యా సంస్థల కేంద్ర కార్యాలయంలో ప్రత్యక్షంగా ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పొంది చదువులో రాణించి లక్ష్యాలను సాధించాలని కోరారు అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయలచే కళాశాలలో విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడి పోటీలకు ఎంపిక చేస్తున్నామని చెప్పారు కళాశాల స్థాయిలో అత్యుత్తమంగా ప్రవేశించిన విద్యార్థులు ఇటీవల కాలంలో గోదావరిఖని లో నిర్వహించబడిన అండర్ 19 జూనియర్ కళాశాల జిల్లాస్థాయి స్విమ్మింగ్ పోటీలలో కళాశాల చెందిన విద్యార్థులు జి వివేక్, కే సాయి సిద్ధార్థ, ఎం జ్ఞానేశ్వర్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం న్యూస్) :** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2024- 25 విద్యా సంవత్సరానికి కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్స్ సబ్జెక్టు బోధించుటకు అతిథి అధ్యాపక (గెస్ట్ ఫ్యాకల్టీ) నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీజీలో సంబంధిత సబ్జెక్టులు ఓసి, బిసి అభ్యర్థులు 55 శాతము ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులతో ఉత్తీరు?లై ఉండాలని తెలిపారు. నెట్ ,సెట్ అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యము ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా, విద్య అర్హతల కాపీలతో ఈ నెల 14న సాయంత్రం నాలుగు గంటల వరకు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఆయన పేర్కొన్నారు. ఇంటర్వ్యూ తేదీ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు చరవాణి ద్వారా తెలుపబడును ఆయన తెలిపారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్

**-పోగొట్టుకున్న పర్సు అందించిన వైనం.**

**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం న్యూస్) :** జమ్మికుంట నుండి విలాసాగర్ వావిలాల మీదుగా కుందనపల్లి కి వెళ్తున్న ఆర్టీసీ బస్సులో విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి అనూష అనే యువతి తన పర్సు బస్సులో మరిచిపోయి



విలాసాగర్ లో బస్సు దిగి వెళ్లిపోయింది. అనంతరం ఆ బస్సు కుందనపల్లి కి వెళ్లి తిరిగి వస్తుండగా బస్సులో మర్చిపోయిన పర్సును గమనించిన కండక్టర్ అందులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా విలాసాగర్ లో బస్సును ఆపి ఆ యువతి వివరాలు గ్రామస్తులను అడిగి తెలుసుకుని ఆ పర్సు ను ఆ అమ్మాయికి అందించి తన నిజాయితీని చాటుకున్నారు. ఆ పర్సులో 17,500 నగదు ఉందని ఆ పర్సు ను మరిచిపోయిన యువతకి అందించి పలువురు కండక్టర్ల కు ఆదర్శంగా నిలిచిన కండక్టర్ రాంబాబు ను గ్రామస్తులు అభినందించారు.

# చేనేత కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- దసరా కానుకగా నేతన్నలకు యార్న్ డిపో మంజూరు
- గత బిఆర్ఎస్ పాలకులు నేత కార్మికులను మోసం చేశారు
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, అక్టోబర్ 7(నినాదం న్యూస్):** సిరిసిల్ల నేత కార్మికులు గత 30 ఏళ్లుగా ఎదురు చూస్తున్న యార్న్ డిపో దసరా కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. వేములవాడలో యార్న్ డిపో మంజూరు తో సిరిసిల్లలో వేలాది మంది కార్మికులకు ప్రయోజనం కలుగనుందని ఉందని తెలిపారు. సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ, సిరిసిల్ల నేత కార్మికుల 30 ఏళ్ల కల కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు సిరిసిల్లలో యార్న్ను డిపో ఏర్పాటు చేస్తామంటూ ప్రగల్భాలు పలికారని మండిపడ్డారు. మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఆ విషయాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. యార్న్ డిపో మంజూరు చేయించలేక పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. గత బిఆర్ఎస్ పాలకులు నేత కార్మికులను ఓట్ల కోసం వాడుకున్నారు తప్ప వారి ప్రయోజనాలు ఏనాడు పట్టించుకోలేదని మండిపడ్డారు. నేత కార్మికుల కష్టాలను చూసి రాష్ట్ర ముఖ్యమంత్రి వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ బిల్లుల బకాయిని కూడా తీర్చారని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలకులు 10 ఏళ్ల కాలంలో సాధించినది కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లోనే యార్న్ను డిపో మంజూరు చేసి నేత కార్మికుల కల నెరవేర్చిందని స్పష్టం చేశారు. యార్న్ను డిపోను వేములవాడలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, డిపో ఏర్పాటుకు తక్షణం 50 కోట్ల రూపాయలు కేటాయించిందని వెల్లడించారు. వేలాది కార్మికులకు ఇబ్బందులు తప్పుతాయని, ఉచితంగా యార్న్ లభించడంతోపాటు చేతినిండా పని దొరుకుతుందని తెలిపారు. గతంలో నేత కార్మికులు యార్న్ కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి నానా ఇబ్బందులు పడేవారని, ఆ ఇబ్బందులు పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం యార్న్ డిపో మంజూరు చేసిందని చెప్పారు. యార్న్ డిపో మంజూరు తో బతుకమ్మ సంబరాలు, దసరా పండుగను నేత కార్మికులు మరింత ఘనంగా వారి ఇళ్లలో వెలుగులు నిండేలా జరుపుకుంటారని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. దీంతో ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది కార్మికులకు ఎంతో లాభం కలుగుతుందని వెలిచాల రాజేందర్ రావు హర్షం వ్యక్తం చేశారు. వేములవాడ కేంద్రంగా యార్న్ డిపో మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఇందుకు ప్రత్యేకంగా క ృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు ఎమ్మెల్యేలకు వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి

# స్టేడియంలో మెరుగైన సదుపాయాలు కల్పిస్తా

- ఉద్యోగులకు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని అందించే విషయంలో కూడా పూర్తి సహాయ సహకారాన్ని అందిస్తా
- పట్టభద్రుల ఎం ఎల్ సి అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, అక్టోబర్ 7(నినాదం న్యూస్ ):** ఉమ్మడి నిజామాబాద్, మెదక్, కరీంనగర్ , ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు వాకర్స్ తో మాట్లాడుతూ,ముందుగా అందరికీ దేవీ నవరాత్రుల దసరా బతుకమ్మ పండుగలా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ ఒక్కరి తోటి మాట్లాడుతూ వారి యొక్క సాధక బాధకాలను గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు.వారి యొక్క సమస్యలు విన్న తర్వాత శేఖర్ రావు మాట్లాడుతూ, ఈ స్టేడియం లో అనేక రకాలైనటువంటి సదుపాయాలు, సౌకర్యాలు అవసరం ఉన్నాయని గుర్తించారు.ముఖ్యంగా స్టేడియం లోపల అవసరమైనటువంటి ఇండూర్ ఔటడూర్ గేమ్స్ ప్లే మెటీరియల్స్ , జిమ్ మెటీరియల్స్ ఇండూర్ ఔటడూర్ గేమ్స్ కి సంబంధించినటువంటి సౌకర్యాలను, నెట్స్ తదితర క్రీడా సామాగ్రిని అందించే విషయంలోపూర్తి సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు.క్రీడాకారులకు ప్రోత్సాహకరమైన టువంటి పరిస్థితులను ఏర్పరిచే విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి మెరుగైనటువంటి సదుపాయాలు మన కరీంనగర్ జిల్లాలో ఉన్నటువంటి అంబేద్కర్ స్టేడియంకి అందిస్తానని వాకర్స్ అందరికీ కూడా హామీ ఇచ్చారు. వాకర్స్ లో అనేకమంది రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారు. వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని అందించే విషయంలో కూడా పూర్తి సహాయ సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు. అంతేకాకుండా బడుగు బలహీన వర్గాలకి చెందినటువంటి విద్యార్థుల యొక్క స్కాలర్షిప్స్ అనేక కోట్ల రూపాయలు ప్రభుత్వము పెండింగ్లో పెట్టింది.వాటిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వము తో చర్చించి విడుదల చేసే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పి హామీ ఇచ్చారు. అంతేకాకుండా బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి విద్యార్థులు ఎంతోమంది ఉన్నత విద్యకై విదేశాలకు వెళ్లాలని ఆశపడుతున్నారు.వారికి ఇప్పుడు ప్రభుత్వం అందిస్తున్నటువంటి 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఏమాత్రం సరిపోవడం లేదు దాన్ని 30 లక్షలకు పెంచే విధంగా క ృషి చేస్తానని హామీ ఇచ్చారు.మీరే కాకుండా, మీ యొక్క కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ కూడా నవంబర్ 6వ తేదీ లోపు ఓటర్ నమోదు కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో చేపట్టాలని కోరారు.విద్యావంతులు కదిలి వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం బ్రతుకుతుందని, ఓటుకు సరైన విలువ విద్యావంతుల చేతుల్లో అనగా పట్టభద్రుల చేతుల్లోనే ఉంటుందని కొని ఆడారు. కాబట్టి ప్రతీ ఒక్కరు కూడా ఓటర్ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, ఎన్రోల్మెంట్ చేసుకొని, మీ పూర్తి సహాయ సహకారాలు నాకు అందించలన్నారు.ఈ కార్యక్రమం లో వాకర్స్ గుడిపాటి రమణారెడ్డి, పి కిషన్ రావు, చాడ రవీందర్ రెడ్డి, దాసరి అశోక్,ఆడెపు కమలాకర్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలి




**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గం కేంద్రంగా దళిత బంధు రెండో విడతకై పోరాటం చేస్తున్న దళిత కుటుంబాలకు అండగా ధర్మసమాజ్ పార్టీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ధర్మసమాజ్ పార్టీ ఉమ్మడి కరీంనగర్ రీజియన్ ఇంచార్జ్ చిలువేరు.శ్రీకాంత్ హాజరై నియోజకవర్గంలో ఉన్నటువంటి 50 వేల దళిత కుటుంబాలకు గత రెండు సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వం హుజురాబాద్ నియోజకవర్గన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంచుకోవడం జరిగిందనీ బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో 10 సంవత్సరాలుగా ప్రతి ఏట రావలసినటువంటి ఎస్సీ కార్పొరేషన్ కోట కింద రావలసిన వేల కోట్ల రూపాయలను ఇవ్వకుండా 10 సంవత్సరాలలో రెండు లక్షల కోట్లకు పైగా నిధులను ఆపేసి అందులోనుండి కేవలం తన రాజకీయ లబ్ధి కోసం హుజురాబాద్ నియోజకవర్గంలో 2000 కోట్ల రూపాయలతో దళితులకి ఇంటికి పది లక్షల రూపాయల చొప్పున ఇస్తున్న అని చెప్పేసి రాష్ట్రంలో ఉన్నటువంటి కోటి మంది దళితులను మోసం చేస్తూ రిలీజ్ చేసినటువంటి పథకమే ఈ దళిత బంధు పథకం దాన్ని సంపూర?ంగా అమలు చేయడంలో విఫలమై తన రాజకీయ లబ్ధి కోసం నియోజకవర్గంలో ఉన్న దళితులను వాడుకున్నారు అనీ అన్నారు. అదే విధంగా ఇప్పుడున్నటువంటి కాంగ్రెస్ పార్టీ కూడ ఇదే దోరణిలో పోతుందనీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత బందు పథకం కింద 12లక్షలు ఇస్తానని ప్రకటించి ఇప్పటివరకు ఎలాంటి ఊసే లేదు అని అన్నారు. రెండవ విడత రాని వాళ్ళను గుర్తించి వారికి తక్షణే రెండవ విడత మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రెండవ విడత మంజూరు చెయ్యని ఏడల పెద్దయెత్తున ధర్నా కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంచార్జ్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# కేశవపూర్ ధర్మారం గ్రామాలలో వైద్యశిబిరం




**జమ్మికుంట, అక్టోబర్ 7 ( నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేషవపూర్ లో జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు... ఈ వైద్య శిబిరంలో 55 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.. ఈ వైద్య శిబిరంలో 3 గురు జ్వర పీడితులను గుర్తించి, వారికి ఆర్ డీ టి కిట్స్ ద్వారా డెంగీ, మలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.. ధర్మారం గ్రామములో డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి, 68 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులను పంపిణీ చేశారు... వైద్య శిబిరంనకు వచ్చిన జ్వర మున్న నలుగురికి రక్త పూతల నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల కొరకు ల్యాబ్ కి పంపించనైనది అని డాక్టర్ విజయ్ కుమార్ తెలిపినారు. గ్రామస్తులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై కూడా అవగహన కల్పించినారు. దోమలు ఎదగకుండా ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రతి ఒక్కరూ డ్రై డే కార్యక్రమాన్ని చేపట్టి, నీటీ నిల్వలలో ఉన్న దోమల లార్వాలను పారాబోసి, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అసంక్రమిత వ్యాధులు మధుమేహం, రక్త పోటు వ్యాధుల పై అవగాహన కల్పిస్తూ,వాటి నియంత్రణ కొరకు తీసుకోవలసిన ఆహార అలవాట్ల గురించి క్లుప్తంగా వివరించి చెప్పినారు. ఈ వైద్య శిబిరంలలో డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ విజయ్ కుమార్, ధర్మారం కౌన్సిలర్ బిక్షపతి, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, ఏఎన్ఎంలు సరళ, కవిత, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఆశాకార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు..

### రాంలీలా వేడుకలకు

# ఎమ్మెల్యే కవ్వంపల్లిని ఆహ్వానించిన ఉత్సవ కమిటీ

**కరీంనగర్, అక్టోబర్ 7(నినాదం న్యూస్ ):** తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామపంచా యతీ పరిధిలోని ఎల్.ఎం.డీ కాలనీలోగల ఎస్సారెస్పీ మైదానం (రాంలీలా) లో జరిగే దసరా వేడుకలకు మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రత్యేక ఆహ్వానం అందింది. ఎల్.ఎం.డి రాంలీలా ఉత్సవ కమిటీ కన్వీనర్ కుంట రాజేందర్ రెడ్డి, కో-కన్వీనర్ గవ్వ రాజేందర్ రెడ్డితోపాటు సభ్యులు సోమవారం ప్రజాభవన్ క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 12వ తేదీన జరగనున్న దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు ఇబ్బందులు పడకుండా అవసరమైన వసతులు కల్పిస్తున్నామని ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మోరపల్లి రమణారెడ్డి, ఎస్ కొండల్ రెడ్డి, తుమ్మన పల్లి శ్రీనివాస్ రావు, నోముల అనిల్, అనిల్ అట్ల అనిల్, చిన్నబోయిన రవి తదితరు లు పాల్గొన్నారు.



## మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పిఏసిఎస్ చైర్మన్ దంపతులు



**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం లో మహంకాళి యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి జమ్మికుంట వ్యవసాయం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్, కౌన్సిలర్ పొనగంటి సంపత్ - శ్రీలత ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలందరికీ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, తాసిల్దార్ రమేష్, మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, స్థానిక కౌన్సిలర్లు, పొనగంటి రాము దయ్యాల శ్రీనివాస్, పాతకాల రమేష్, మద్ది లావణ్య -సంపత్, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి యూత్ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు తరలిన జమ్మికుంట ఉపాధ్యాయులు




**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం న్యూస్):** హైదరాబాద్ షామీర్పేట్ ఎస్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో అక్టోబర్ 7, 8,వ తేదీలో జరుగు తెలంగాణ రాష్ట్ర పిఆర్ టి యు 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, కూర రఘోత్తం రెడ్డి, పి ఆర్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరగనున్నాయి,ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోనున్నారు, ఇందుకుగాను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు హాజరు కానున్నారు ఇట్టి కార్యక్రమానికి జమ్మికుంటకు చెందిన ఉపాధ్యాయులు సోమవారం రోజు షామీర్పేట్ ఎస్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ కు తరలి వెళ్లారు వీరిలో కాల్వ శ్రీరాంపూర్ ఎంఈఓ మహేష్, పి ఆర్ టి యు నాయకులు అచ్చె మురళి , పైడిపెల్లి చంద్రమోహన్, తిప్పని వెంకట్రాజం, కె. జయప్రకాష్, క ృష?మూర్తి, సంతోష్ కుమార్, తదితరులు ఉన్నారు...

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యూత్ విభాగం రాష్ట్ర కో-కన్వీనర్‌గా అన్నం ప్రవీణ్

**జమ్మికుంట,అక్టోబర్ 6 (నినాదం న్యూస్) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యువజన విభాగం రాష్ట్ర కో-కన్వీనర్ గా ఉద్యమకారుడు అన్నం ప్రవీణ్ నియమించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపకులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ప్రకటన లో తెలిపారు.. తెలంగాణ రాష్ట్రం లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపకులు డాక్టర్ చీమ శ్రీనివాస్



ఆధ్వర్యంలో నూతన కమిటీ 60 మందితో ఏర్పాటైన సందరరేగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు అన్నం ప్రవీణ్ టియుఎఫ్ యువజన విభాగం రాష్ట్ర కో-కన్వీనర్ గా నియామకం చేశారని అన్నం ప్రవీణ్ తెలిపారు.... ఈ సందరరేగా అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ, టియుఎఫ్ యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా నియమించిన టియుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమ సహచరులందరి కీ క ృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం బలోపేతానికి అనునిత్యం క ృషి చేసి, ఉద్యమ యువకులందరినీ టియుఎఫ్ లో భాగస్వామ్యం చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తానని అన్నం ప్రవీణ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమకారులతోనే సాధ్యమైందని ప్రవీణ్ చెప్పారు...తెలంగాణ ఉద్యమమే ఉద్యోగంగా, ఎటువంటి స్వప్రయోజనం లేకుండా నిస్వార్థంగా ముందుకు సాగి, కేసులకు, జైళ్లకు సైతం వెనకడుగు వేయకుండా కీలక పాత్ర పోషించిన ఘనత తెలంగాణ ఉద్యమాకారులదని అన్నం ప్రవీణ్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులందరూ అన్నీ కోల్పోయి రాష్ట్రాన్ని సాధిస్తే, ఉద్యమకారుల, అమరవీరుల త్యాగాల పునాదుల మీద అధికారం చేపట్టిన కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను తీవ్రంగా నష్ట పరిచి, నిర్లక్ష్యం చేసిందని తెలిపారు...కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.

## ప్రతాపవాడ దుర్గామాత సన్నిధిలో బోనాల సందడి

- భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచిన భక్తులు
- ఆద్యాంతం పరవశించిన భక్తి
- ఆకట్టుకున్న కళాకారుల నృత్యాలు



**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం న్యూస్):**
దసరా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని 4వ వార్డు ప్రతాపవాడలో కందుల సందీప్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం రాత్రి దుర్గామాత సన్నిధిలో బోనాల వేడుకను నిర్వహించగా ఆద్యాంతం భవానీదేవి నామస్మరణలతో పరవశించింది. పూజారి భార్గవ్ వేదమంత్రోచ్చరణల నడుమ దుర్గాదేవికి ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు అమ్మవారిని కొలిచి తరించారు. రాత్రి కాలనీలోని మహిళలు తమ ఇండ్లలో బోనాలను తయారు చేసి డప్పుచప్పుళ్ళ కోలాహలం మధ్య ఊరేగింపు నిర్వహించి దుర్గాదేవి సన్నిధికి తీసుకువచ్చి అమ్మవారికి నైవేధ్యాలను సమర్పించారు. ఈ బోనాల కార్యక్రమంలో కళాకారుల న ృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మనోహర్, క ృష?, విజయ్, శరత్, హరిష్, దిలీప్, రుత్విక్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు**



**జగిత్యాల, అక్టోబర్ 7 (నినాదం న్యూస్):**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలను సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు, సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీక ృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గౌతమ్ రెడ్డి, తో కలసి స్వీకరించారు. ఈ సందరరేగా అదనపు,కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 25,ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, ఆర్డీవోలు, మధు సుధన్, శ్రీనివాస్,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, పంచాయతీ అధికారి, రఘు వరుణ్, జగిత్యాల ,వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## ఘనంగా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**కరీంనగర్, అక్టోబర్ 7(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జన్మదిన సందరరేగా నేడు వారి నివాసంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పద్మాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఏర్పాటు చేసిన కేకును పద్మాకర్ రెడ్డి కట్ చేసి నాయకులకు పంచి ఆనందాన్ని పంచుకున్నారు, తన పుట్టినరోజు సందరరేగా ప్రత్యక్షంగా పరోక్షంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి క ృతజ్ఞతలు తెలియజేసినారు. కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జన్మదిన సందరరేగా జిల్లాలోని మానకొండూర్ చొప్పదండి హుజురాబాద్ నియోజకవర్గాలలో పలుచోట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేకు లు కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ మల్యాల సుజిత్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి, రామిడి తిరుపతిరెడ్డి, ముద్దం తిరుపతి, సాయిల్ల రాజ్ కుమార్, నూనె గోపాల్ రెడ్డి, దొంతి గోపి, కుంభాల రాజ్ కుమార్, పడితెపు కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## సెల్ చోరికి గురైతే అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ఎస్పీ శ్రీ అశోక్‌కుమార్**




**జగిత్యాల, అక్టోబర్ 7 ( నినాదం న్యూస్):**
సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరి గురైన 104 మొబైల్ ఫోన్లను సుమారు 20 లక్షల విలువగల స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ ఎస్ ఐ హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 601 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏలను ప్రకటించాలి

- ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ఉద్యోగులను చర్చలకు పిలవాలి
- ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్




**కరీంనగర్,అక్టోబర్ 7(నినాదం న్యూస్):**
కరీంనగర్ జిల్లా టిఎన్జీవోల భవన్లో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ పత్రిక విలేకరుల సమావేశానికి రాష్ట్ర జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల రాష్ట్రఅధ్యక్షులు మారం జగదీశ్వర్ గారు హాజరై పత్రికా విలేకరులను ఉద్దేశించి మాట్లాడినారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ,ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏలను ప్రకటించాలని ,ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ఉద్యోగులను చర్చలకు పిలవాలి, సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలి, జిల్లా ట్రెజరీల ద్వారా జీతాల బిల్లులు చెల్లించాలి, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ప్రకటించాలి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి , మా ఉద్యోగుల సహనాన్ని పరీక్షించవద్దు ,గత ప్రభుత్వం మా ఉద్యోగుల కన్నీటి ఉసురు తగిలి ప్రతిపక్షంలో కూర్చుంది ,మా సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్ కార్యాచరణ దసరా తర్వాత ప్రకటించుదాం. మొదటి తారీకున మాకు జీతాలు ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి క ృతజ్ఞతలు తెలుపుతూనే మాకు ఐదు డిఏలు పెండింగ్లో ఉన్నాయని దసరా కానుకగా రాజ్యాంగ బద్ధ హక్కులైనా మాకు మూడు డిఏలను ప్రకటించాల్సిందిగా మా ఉద్యోగుల సమస్యలపై చర్చించడానికి ప్రభుత్వం మమ్ములను పిలవాల్సిందిగా అదేవిధంగా పెండింగ్ బిల్లులు అన్ని విడుదల చేయాల్సిందిగా సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాల్సిందిగా ఈ కుబేర ద్వారా కాకుండా పాత పద్ధతిలో ఉద్యోగులందరికీ జిల్లా ట్రెజరీల ద్వారా జీతాలు చెల్లించే విధంగా చూడాలని ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను ప్రవేశపెట్టాలని రిటైర్డ్ అయిన ఉద్యోగుల రిటైర్డ్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి సమర్థవంతంగా అమలు చేసేది మా ప్రభుత్వ ఉద్యోగులేనని ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అని ప్రభుత్వ ఉద్యోగులు కూడా ప్రజలలో భాగస్వాములేనని గుర్తించాలని అని అన్నారు. మా ప్రభుత్వ ఉద్యోగులందరికీ ప్రభుత్వం నుంచి రాజ్యాంగ బద్ధంగా రావలసిన లీవ్ సాలరీ , జీపీఎఫ్ లోన్లు, మెడికల్ బిల్లులు లీవ్ ఇన్ క్యాష్మెంట్ బిల్లులు కావచ్చు హౌస్ బిల్డింగ్ లోన్లు కావచ్చు అన్ని పెండింగ్ లోనే ఉన్నాయి అని ఉద్యోగులందరూ అసంత ృప్తితో అసహనంతో ఉన్నారని ప్రభుత్వ ఉద్యోగుల సహనాన్ని పరీక్షించొద్దని దసరా కానుకగా మాకు మూడు డిఏలు పిఆర్సి ప్రకటించకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు మేము బాధ్యులం కామని మా ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రభుత్వం ఏ ఆదేశాలు ఇచ్చినా వాటిని అమలు చేయుటలో మేము ముందుంటామని మా కష్టాలను కన్నీళ్లను గుర్తించి చూడవలసిన అవసరము ప్రభుత్వం పైన ఉందని అన్నారు అదేవిధంగా మా పంచాయతీ కార్యదర్శులు అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు బడ్జెట్ లేక బిల్లులు పెట్టిన బిల్లులు రాక అధికారుల ఒత్తిడితో తమ సొంత పైసలతో పనులు చేస్తున్నారని వారికి బిల్లులు వచ్చే విధంగా ప్రభుత్వం చూడాలని దసరా సద్దుల బతుకమ్మ సంబరాలకు పంచాయతీ కార్యదర్శులకు బడ్జెట్ అలాట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. టీఎన్జీవోల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి సంఘం లక్ష్మణరావు కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ నాగుల నరసింహస్వామి రాగి శ్రీనివాస్ గూడ ప్రభాకర్ రెడ్డి వంట ఒంటెల రవీందర్ రెడ్డి ఒంటెల ప్రసాద్ రెడ్డి గంగారపు రమేష్ సర్దార్ ఆర్మీమైందర్ సింగ్ రాజేష్ భరద్వాజ్ సబితా విజయలక్ష్మి ముల్క రాజేశ్వరరావు నాలుగో తరగతిలో ఉద్యోగ సంఘం అధ్యక్షులు కోట రామస్వామి పెన్షనర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు శంకరయ్య పెండ్యాల కేశవరెడ్డి ఇల దాసరి లింగయ్య మోసం అంజయ్య మహేందర్ రెడ్డి రాజేశ్వరరావు పవన్ నగేష్ గౌడ్ కొండన్న హస్గర్ హరిక ృష? లవ కుమార్ బరిగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ కాలనీలో త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్



**జగిత్యాల, అక్టోబర్ 7 (నినాదం న్యూస్):** డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మౌలిక వసతుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం నూకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక వసతుల నిర్మాణ పనులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరిశీలించారు ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2008 లో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 4 వేల ఇండ్లకు 400 మాత్రమే స్లాబ్ దశ పూర్తి అయ్యాయన్నారు. 1600 ఇండ్లు బేస్మెంట్ మాత్రమే అయ్యాయని పేర్కొన్నారు. నేడు 4520 ఇండ్లను పూర్తి చేయటం జరిగిందన్నారు. గతంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు సైతం మౌలిక వసతుల కల్పన జరగలేదన్నారు. నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు కరెంటు, నీళ్ల, వసతి,డ్రైనేజీ పనులను పరిశీలించడం జరిగిందన్నారు. గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సైతం సరైన వసతులు లేవని వారికి కూడా మౌలిక వసతులు, చెట్ల పొదలు తొలగించే విధంగా మున్సిపల్ చైర్మెన్,కమిషనర్ కు సూచించారు. అమ ృత్ కార్యక్రమంలో భాగంగా 36 కోట్ల తో డబల్ బెడ్ రూం ఇండ్ల కు తాగునీటి సౌకర్యం కల్పించాలని,ఇప్పటికే నివాసముంటున్న లబ్ధిదారులకు నీటి సమస్య ఉందని సమస్య పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. పేదల కలల సాకారం అయిన సొంతింటి కల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంతో తీరుతుందని, అతిత్వరలోనే మౌలిక సదుపాయాలు దాదాపు పూర్తవుతాయని,భారీ వర్షాల కారణంగా కొంత పనులు ఆలస్యం అయ్యాయని అన్నారు. 14 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్ 7 కోట్ల తో సంపు నిర్మాణం పూర్తయిందన్నారు. డ్రైనేజీ,సేప్టిక్ ట్యాంక్ నిర్మాణం కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. 2 నెలల్లో దాదాపు పనులు పూర్తి చేస్తామని వివరించారు. దాదాపు 25 వేల మంది పేద మధ్య తరగతి ప్రజలకు వసతి కల్పనకు క ృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా అందజేసే భాధ్యత అధికారులన్నారు. గతంలో 500 అక్రమ నిర్మాణాలు కూల్చడం జరిగిందన్నారు. 1700 రూపాయలకే కరెంట్ మీటర్ అందజేస్తామని, రాష్ట్రం లో ముఖ్యమంత్రి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నారని వెల్లడించారు. కోరిన వెంటనే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , వీప్ అడ్లూరి లక్ష్మణ్ లకు జగిత్యాల ప్రజల పక్షాన క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సమ్మయ్య,అడువాల లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ,కౌన్సిలర్ చాంద్ పాషా,ఏ ఈ లు రాజ మల్లయ్య, శరన్, మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నాగారం ఆంజనేయస్వామి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- అంజన్నకు మకరతోరణం అందించిన ప్రణవ్
- గ్రామాల అభివృద్ధే నా లక్ష్యం
- నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్



**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట మండలలోని నాగారం గ్రామంలో గల ఆంజనేయస్వామి దేవస్థానంలో అంజన్న కు మకర తోరణాన్ని బహుకరించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ,హుజరాబాద్ నియోజకవర్గంలోని గ్రామాల అభివ ృద్ధి నా లక్ష్యమని, ప్రతి గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని ప్రణవ్ అన్నారు. జమ్మికుంట మండలంలోని నాగారం గ్రామంలో గల ఆంజనేయ స్వామి కి మకర తోరణం సమర్పించారు. ఈ సందరరేగా ప్రణవ్ బాబుకు గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందరరేగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సెంటిమెంట్ గా ఇక్కడి ఆంజనేయస్వామి దర్శనము చేసుకొని ప్రచారం ప్రారంభించడం జరిగిందని, నాగారం గ్రామంలో గల ఆంజనేయస్వామి చాలా పవర్ ఫుల్ దేవుడని పేర్కొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమ ృద్ధిగా పడటంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పంటలు బాగా పండాలని కోరుకుంటున్నాను అని, అదేవిధంగా వావిలాల, నగురం, నాగారం, పాపక్కపల్లి గ్రామాలతో పాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకు చేరాలా చేస్తానని హామీ ఇచ్చారు.

## అంతర్జాతీయ టెడ్ సదస్సులో పారమిత టెడ్ ఎడ్ క్లబ్బుకు ప్రశంసలు



**కరీంనగర్, అక్టోబర్ 7(నినాదం న్యూస్):**
ఈ నెల 5, 6 వ తేదీల్లో బెంగళూరు లో టెడ్ అమెరికా ప్రధాన కార్యాలయం వారు టెడ్ ఎక్స్ వీకెండ్ పేరుతో అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. బెంగళూరు క్రియేటివ్ సర్కస్, సెంట్రల్ ఎరేనా లో ఈ సదస్సు నిర్వహించారు. అమెరికా ప్రధాన కార్యాలయం వారి ఆహ్వానంతో పారమిత హెరిటేజ్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ కె. హన్మంత రావు ఈ సదస్సులో టెడ్ ఎక్స్ పారమిత హైస్కూల్ తరపున పాల్గొన్నారు. ఈ సదస్సు టెడ్ డైరక్టర్ విల్ డేవిస్ మరియు టెడ్ కమ్యూనిటీ సీనియర్ మేనేజర్ లారిసాఫూమేలు టెడ్ ఎక్స్ బెంగళూరు టెడ్ ఎక్స్ విబిబియస్ చెన్నై వారి సౌజన్యంతో నిర్వ హించారు. భారతదేశంలో టెడ్ ఎక్స్ లైసెన్స్ కల్గిన 19 సంస్థలు వారి బ ృందంతో ఈ సదస్సులో పాల్గొనడం జరిగినది. ఈ సమావేశాలలో విల్ డేవిస్ లారిసాలు ఐడియా మరియు స్పీకర్ డిస్కవరి " ద ఆల్ కేమి ఆఫ్ క్యూరేషన్ ఫండ్ రైసింగ్ ఇన్సైట్స్ ఐడియాస్ ఫ్రం యు ' బిల్డింగ్ కమ్యూనిటి లాంటి అంశాలపై సభకులకు శిక్షణనిచ్చారు. మంచి సమాజానికి విజ్ఞాన శాస్త్రం ఎలా ఉపయోగించుకోవాలనే అంశం పై చర్చించడానికి బెంగళూరు సైన్స్ గాలరీని సందర్శించడం, అప్రిషియేటింగ్ ఆర్ట్ అనే అంశం పై చర్చించడానికి బెంగళూరు నేషనల్ గాల రీ ఆఫ్ మాడ్రన్ ఆర్ట్ ను సందర్శించడం జరిగినది. ఈ సదస్సులో టెడ్ ఎక్స్ ఎ.బి.బి. యస్ క్యూరేటర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ పారమిత టెడ్ ఎడ్ క్లబ్ భారతదేశం లో మిగతా టెడ్ ఎడ్ క్లబ్బులకు మార్గదర్శకం అని చెప్పారు. పారమిత టెడ్ ఎడ్ క్లబ్ నిర్వహిస్తున్న విద్యార్థుల టెడ్ టాక్స్ తమను ఆశ్చర్య పరిచాయని పూణేకు చెందిన టెడ్ ఎక్స్ క్యూరేటర్ వీరేంద్ర అన్నారు. యూని వర్సిటీ ఆఫ్ మానేజ్ మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గీవర్తన యూని వర్శిటీ ఆఫ్ బెస్ట్ ప్రాక్టీసెస్ శిక్షణా కార్యక్రమం లో పారమిత పాఠశాల 'టెడ్ ఎడ్ టాక్స్ నుండి యూనివర్సిటీ విద్యార్థులు ప్రణాళిక, క్యూరేషన్ ఐడియా జనరేషన్ వంటి ముఖ్యమైన అంశాలు నేర్చుకోవచ్చని చెప్తూ పారమిత 'టెడ్ ఎడ్ క్లబ్ ప్రణాళికా పుస్తకాన్ని సభికులందరిని చదవమని చెప్పారు. అంతర్జాతీయ సదస్సులో ప్రత్యేక ప్రశంసలు అందుకున్న పారమిత టెడ్ ఎడ్ క్లబ్బు బ ృందాన్ని మరియు విద్యార్థులను పారమిత విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాద రావు డైరక్టర్లు ప్రసూన, వినోద రావు, అనుకర్ రావు, రాకేష్ , రశ్మిత అభినందిం చారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు




**వెల్గటూర్,అక్టోబర్07(నినాదం న్యూస్):**
మండల కేంద్రంలోని కోటిలింగాల కమాన్ వద్ద సోమవారం సాయంత్రం ఎస్ఐ ఉమాసాగర్ తన సిబ్బంది తో కలిసి విస్త ృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర రహదారి పై వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా సరైన వాహన ధ్రువ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేనివారికి జరిమానా విధించారు. అలాగే వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని,వాహన ధ్రువపత్రాలు ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని, హెల్మెట్ విధిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా విధించడమే కాకుండా జైలుకు కూడా వెళ్లాల్సి వస్తుందని,మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఉమా సాగర్ హెచ్చరించారు. తనిఖీలలో పోలీస్ సిబ్బంది బహదూర్ షా,శ్రీనివాస్,మహేందర్,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అనాధాశ్రమంలో పెళ్లిరోజు వేడుకలు

**-పిల్లలకు భోజనం స్వీట్లు పంపిణీ**

**-తంగళ్ళ స్వప్న కృష్ణ మోహన్ దంపతుల ఔదార్యం**



**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి స్పందన అనాధాశ్రమంలో సోమవారం కాంగ్రెస్ ఓ బి సి చైర్మన్ తంగళ్ళ స్వప్న క ృష?మోహన్ దంపతుల పెళ్లిరోజు సందరరేగా పిల్లలకు భోజనం తోపాటు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందరరేగా క ృష?మోహన్ మాట్లాడుతూ, మా పెళ్లిరోజు ను పురస్కరించుకొని పట్టణంలోని స్పందన అనాధాశ్రమంలో గల అనాధ పిల్లల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. అభం శుభం తెలియని అనాధ పిల్లల మధ్య మా వివాహ వేడుకలు జరుపుకోవడం వారు మమ్మల్ని ఆశీర్వదించడం మా మనసుకు కలిసిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఒక పూట అన్నం ఉంటే చాలు అనుకునే రోజుల్లో వారికి కావలసిన భోజనంతో పాటు నిత్యవసర వస్తువులను అందించడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం పిల్లల సమక్షంలో కేక్ కట్ చేయగా ఆశ్రమం లోని పిల్లలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశీ రంజిత్ అక్షిత్ వర్ధన్ క ృష?మోహన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


## మానవత్వం చాటుకున్న నాగార్జున డైరీ యజమాన్యం

**-మృతుని కుటుంబానికి 40 వేల ఆర్థిక సహాయం**



**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం న్యూస్):**
హుజురాబాద్ నాగార్జున మిల్క్ ప్రోడక్ట్ డైరీలో హైదరాబాదు రూట్ డ్రైవర్ గా పని చేసే రవి ఇటీవల గుండెపోటుతో మ ృతి చెందారు. విషయం తెలుసుకున్న నాగార్జున మిల్క్ ప్రోడక్ట్ డైరీ యాజమాన్యం మానవత ద ృక్పథంతో డ్రైవర్ కుటుంబానికి తమ వంతు సహాయంగా 40 వేల రూపాయలు డైరీ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్ రావు ఆలోచన మేరకు సోమవారం డైరీ సీఈవో క ృష? ప్రసాద్, డైరీ ఏజీఎం ఆకునూరి సుధాకర్ ల చేతుల మీదుగా మ ృతుడి రవి భార్య, కుమారుడికి రూ. 40,000 నగదును అందజేశారు. పెద్ద మనసుతో తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకు వచ్చి నగదు అందజేసిన డైరీ యజమాన్యంకు, సిబ్బందికి మ ృతుని కుటుంబ సభ్యులు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ సంపత్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను ఖండించండి



**కరీంనగర్, అక్టోబర్ 7(నినాదం న్యూస్):**
పాలస్తీనా దేశంపై ఇజ్రాయిల్ నిరంకుశ దాడిని ఖండిస్తూ సిపిఎం, సిపిఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌక్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందరరేగా సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం మాట్లాడుతూ,ఇజ్రాయిల్ తన ఆధిపత్యాన్ని చలాయిస్తూ అమెరికా మద్దతుతో పాలస్థినపై అనవసరంగా యుద్ధం ప్రకటించిందని అన్నారు. ఐక్యరాజ్యసమితిలో యుద్ధాన్ని వెంటనే ఆపాలని తీర్మానించిన అమెరికా గుప్తాధిపత్యంతో ఇజ్రాయిల్ ను ప్రోత్సహిస్తూ పాలస్తినలోని గాజా ప్రాంతాన్ని బాంబులు క్షిపణులతో కాక వికలం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధ మూలంగా అనేకమంది అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని, ఆస్తి నష్టం తో పాటు విపరీతమైన ప్రాణ నష్టం జరిగిందని ముక్కుపచ్చలారని పిల్లల సైతం కాల్పుల్లో మరణించడం తీవ్రమైన ఆందోళనకు గురి చేసిందని అన్నారు. యుద్ధం రెండు దేశాలకు నష్టమే అయినప్పటికీ అమెరికా చిన్న దేశాల పైన ఆదిపత్యం కోసం దాడులు చేసి వశపరచుకోవాలని నియంత పోకడలకు వెళ్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అవని



విటమిన్ సి.. ఆరోగ్యానికే కాదు.. చర్మానికి చాలా మేలు చేస్తుంది. దీనిని ముఖానికి అప్లై చేస్తే మొటిమలు, మచ్చలతో పాటు చాలా సమస్యలు దూరం. మరి అలాంటి విటమిన్ సి సీరమ్‌ని ఇంట్లోనే ఎలా తయారు చేయాలో చూద్దాం. ముఖాన్ని మెరిపించే విటమిన్ సి సీరమ్‌ని ఇంట్లోనే తయారు చేయండి.. చాలా మందికి ముఖంపై మొటిమలు, ఛ్చలు, పిగ్మంటేషన్, అన్‌ఈవెన్ స్కిన్ వంటి సమస్యలు ఉంటాయి. ఇవన్నీ దూరమవ్వాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అందులో ఒకటి విటమిన్ సి సీరమ్ రాయడం. అయితే, దీనిని చాలా మంది కొంటుంటారు. ఇవి చాలా ఎక్స్‌పెన్సీవ్. అలా కాకుండా ఈ సీరమ్‌ని ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. అదెలానో చూద్దాం.

# ముఖాన్ని మెరిపించే విటమిన్ సి సీరమ్



## కావాల్సిన పదార్థాలు

విటమిన్ సి క్యాప్సూల్ -4
తేనె -ఓ చెంచా
గ్లిజరిన్ - ఓ చెంచా
అలోవెరా జెల్ - ఓ చెంచా

**తయారీ విధానం..**

విటమిన్ సి ట్యాబ్లెట్స్ మెడికల్ షాపుల్లో దొరుకుతాయి. వాటిని తీసుకుని మెత్తగా చేయాలి. ఓ గిన్నె తీసుకుని అందులో విటమిన్ సి ట్యాబ్లెట్స్ పొడి, తేనె, గ్లిజరిన్, అలోవెరా జెల్ వేసి బాగా కలపాలి. అంతే సీరమ్ రెడీ.



**బెనిఫిట్స్...** విటమిన్ సీ సీరమ్ అనేది స్కిన్ రొటీన్‌లో చాలా మంచిది. దీనిని రాయడం వల్ల నెమ్మదిగా చర్మంలోకి చర్మంలోకి చొచ్చుకుపోయి మొటిమలు, మచ్చలు, పిగ్మంటేషన్‌ని దూరం చేస్తుంది. దీనిని మాస్క్, ఫేస్ ప్యాక్‌ల్లో వాడొచ్చు. దీని వల్ల మీ స్కిన్ కాంతివంతంగా మెరుస్తుంది.

**ఎలా అప్లై చేయాలి..**

ముందుగా ముఖాన్ని క్లీన్ చేశాక ఏదైనా టోనర్‌ని కొద్దిగా రాయండి. ఆ తర్వాత విటమిన్ సి సీరమ్ అప్లై రెండు నిమిషాల పాటు బాగా మసాజ్ చేయాలి. పగటి పూట సీరమ్‌ని అప్లై చేసి మాయిశ్చరైజర్, సన్‌స్క్రీన్ లోషన్ రాయండి. ఎందుకంటే బయటికి వెళ్ళినప్పుడు ఎండవల్ల రేడియేషన్ రాకుండా.

**రాత్రి వాడడం...** మీరు రాత్రి పూట సీరమ్ అప్లై చేయాలనుకుంటే ముందుగా ముఖాన్ని క్లీన్ చేసి సీరమ్ రాయండి. తర్వాత మాయిశ్చరైజర్ రాయండి. ఈ సీరమ్‌లో గ్లిజరిన్, తేనె ఉంటుంది. కాబట్టి కాస్తా జిగటగా అనిపిస్తుంది. కానీ, కచ్చితంగా మంచి రిజల్ట్స్ ఉంటాయి.

**సైడ్ ఎఫెక్ట్స్....** ఈ సీరమ్ వాడడం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఏమైనా ఉంటాయా అని అనుకుంటారు. చాలా వరకూ దీని వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అయితే, ముందుగా ప్యాచ్ టెస్ట్ చేయండి. దీనిని మీరు ఫ్రిజ్‌లో స్టోర్ చేసుకోండి. తయారు చేసిన సీరమ్‌ని 15 రోజులు వాడుకోవచ్చు.




**గమనిక:** నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



## హైపర్‌టెన్షన్ ఎన్ని రకాలో తెలుసా..?

హైపర్‌టెన్షన్.. ప్రస్తుతం చాలా మంది ఎదుర్కొంటోన్న ఆరోగ్య సమస్యల్లో ఇదీ ఒకటి. ధమనుల్లో రక్తం అధిక ఒత్తిడితో ప్రసరించడం, ఇతర అంశాల వల్ల అధిక రక్తపోటు తలెత్తే అవకాశం ఉంది. వయసు మీదపడడం, జన్యుపరమైన అంశాలు అధిక రక్తపోటుకు దారితీయొచ్చు. ఉప్పు అధికంగా తీసుకోవడం, శారీరక శ్రమ లేకపోవడం, ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వంటివి హైపర్‌టెన్షన్‌ను తీవ్రతరం చేస్తాయి. దీనివల్ల గుండె పోటు, కిడ్నీ సమస్యలు.. వంటి ప్రాణాంతక అనారోగ్యాల బారిన పడే ముప్పు ఎక్కువగా ఉంటుంది. బీపీ పెరిగితే.. తీవ్రమైన తలనొప్పి, ఛాతీ నొప్పి, తలతిరగడం, ఊపిరి ఆడకపోవడం, ఆందోళన, వికారం వంటి లక్షణాలు కనిపిస్తాయి. హైపర్‌టెన్షన్‌లో రకాలు, స్టేజ్‌లు గురించి పరాస్ హెల్త్ గుర్గావ్‌లోని కార్డియాలజీ డైరెక్టర్ యూనిట్ హెడ్ డాక్టర్ అమిత్ భూషణ్ శర్మ మనకు వివరించారు.?




**హైపర్ టెన్షన్స్ రకాలు..**

ప్రైమరీ హైపర్‌టెన్షన్‌ను ఎసెన్షియల్ హైపర్‌టెన్షన్ అని కూడా అంటారు. ఇది చెడు ఆహార అలవాట్లు, సరైన జీవనశైలి పాటించకపో వడం, వయస్సు మీదపడటం, ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం వల్ల.. ప్రైమరీ హైపర్‌టెన్షన్ ఎదురయ్యే ప్రమాదం ఉంది. ప్రైమరీ హైపర్‌టెన్షన్‌ను తగ్గించడానికి సమతుల్య ఆహారం తీసుకోవడం, జీవనశైలిలో మార్పులు చేసుకుంటే.. కంట్రోల్‌లో ఉంటుంది.

**సెకండరీ హైపర్‌టెన్షన్...** సెకండరీ హైపర్ టెన్షన్ శరీరంలో కోలుకోలేని మార్పుల వల్ల వస్తుంది. ఈ హైపర్‌టెన్షన్‌ను మెడిసిన్ తీసు కోవడం, శస్త్రచికిత్స ద్వారా మాత్రమే నయం చేయవచ్చు. ధమనుల సన్నబడటం, అడ్డుప డటం, హార్మోన్ల అసమతుల్యత, థైరాయిడ్, గ్రంథి సమస్యల కారణంగా సెకండరీ హైపర్‌టెన్షన్ వచ్చే ప్రమాదం ఉంది.?

**రెసిస్టెంట్ హైపర్‌టెన్షన్...**

రెసిస్టెంట్ హైపర్‌టెన్షన్ మందులతో కూడా నియంత్రిం చడం కష్టం. సెకండరీ హైపర్‌టెన్షన్ మాదిరి గానే, ఇది రావడానికి సరైన కారణాలు కూడా తెలియవు. కారణాన్ని గుర్తించిన తర్వాత, మెడిసిన్ ద్వారా విజయవంతంగా చికిత్స చేయవచ్చు.?

**ప్రాణాంతక రక్తపోటు...**

ఇది రక్తపోటు యొక్క అత్యంత తీవ్రమైన హైపర్‌టెన్షన్. దీని కారణంగా.. హైపర్‌టెన్షన్ పెరుగుతుంది. శరీరంలోని అవయవాలకు నష్టం జరుగు తుంది.

**ఐసోలేటెడ్ సిస్టోలిక్ హైపర్‌టెన్షన్..** వృద్ధులలో ఇది అత్యంత సాధారణంగా కనిపిస్తుంది. ధమనులు గట్టిపడటం వల్ల ఇది జరుగుతుంది.

**హైపర్‌టెన్షన్ స్టేజస్..** హైపర్‌టెన్షన్ కాలక్రమే ణా వ్యక్తికి తీవ్రమైన హాని కలిగిస్తుంది. ఇది పెరిగే కొద్దా దశల వారీగా పురోగమిస్తుంది. హైపర్‌టెన్షన్ నాలుగు దశలలో ఉంటుంది..

**జనరల్..** ఈ దశలో, రక్తపోటు సాధారణంగా 120/80 mm Hg వద్ద ఉంటుంది. ఇలా ఉంటే వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నాడని అర్థం.

**ఎలివేటెడ్...** ఈ దశలో, సిస్టోలిక్ రక్తపోటు 120 నుంచి 129 mm Hgమధ్య ఉంటుంది. డయాస్టాలిక్ రక్తపోటు 80 mm Hg కంటే తక్కువగా ఉంటుంది. ఇది ప్రధానంగా అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహార ఎంపికల కారణంగా వస్తుంది. అయినప్ప టికీ.. బరువు కంట్రోల్‌లో ఉంచుకోవడం, సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. రెగ్యులర్ చెకప్, ఒత్తిడి నిర్వహణ కూడా ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**స్టేజ్ 1..** ఈ స్టేజ్‌లో ఒక వ్యక్తి హైపర్‌టెన్షన్ రీడింగ్ 130-139 mm Hg లేదా 80-89 mm Hg ఉంటుంది. డాక్టర్స్ ఈ దశలో మందులను సిఫార్సు చేస్తారు. అయినప్పటికీ, ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, సోడియం తక్కువగా తీసుకోవడం, బరువును కంట్రోల్‌లో ఉంచుకుంటే.. ఇది కంట్రోల్‌లో ఉంటుంది.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

మార్కెట్

## ఐపీఓ ప్రతిపాదన విత్ డ్రా చేసుకున్న హీరో మోటార్స్




ఆటోమొబైల్ విడి భాగాల తయారీ సంస్థ హీరో మోటార్స్‌తన ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ప్రతిపాదనను ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపింది. ఐపీఓకు అనుమతించాలని కోరుతూ సెబీ ముందు దాఖలు చేసిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) పత్రాలను ఈ నెల ఐదో తేదీ (శనివారం) ఉపసంహరించుకున్నది. పవన్ ముంజాల్ సోదరుడి కుమారుడు పంకజ్ ముంజాల్ సారథ్యంలోని హీరో మోటో కార్ప్ అనుబంధ సంస్థ హీరో మోటార్స్ గత ఆగస్టులో సెబీ ముందు ఐపీఓకు అనుమతి కోరుతూ డీఆర్‌హెచ్‌పీ దాఖలు చేసింది. రూ.500 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఐపీఓకు వెళ్లాలని హీరో మోటార్స్ తొలుత నిర?యించింది. మరో రూ.400 కోట్ల విలువైన షేర్లు గల ఓపీ ముంజాల్ హోల్డింగ్స్, భాగ్యోదయ్ ఇన్వెస్ట్ మెంట్స్, హీరో సైకిల్స్ వాటాను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించాలని యోచించారు. ప్రస్తుతం హీరో మోటార్స్ ప్రమోటర్లకు సంస్థలో 91.65 శాతం వాటా ఉంది. ఓపీ ముంజాల్ కు హీరో మోటార్స్ లో 71.75 శాతం వాటా, భాగ్యోదయ్ ఇన్వెస్ట్ మెంట్స్ కు 6.28 శాతం, హీరో సైకిల్స్ కు 2.03 శాతం వాటాలు ఉన్నాయి. ఆఫర్ ఫర్ సేల్ ద్వారా ఓపీ ముంజాల్ రూ.250 కోట్ల విలువైన షేర్లు, భాగ్యోదయ్ ఇన్వెస్ట్ మెంట్స్ అండ్ హీరో సైకిల్స్ రూ.75 కోట్ల విలువైన షేర్లు విక్రయించాలని భావించారు. టూ వీలర్స్ ప్రత్యేకించి బీఎండబ్ల్యూ, డుకాటీ, హార్లీ డేవిడ్సన్ వంటి గ్లోబల్ సంస్థలకు ఇంజిన్, ట్రాన్స్ మిషన్ కాంపొనెంట్లను హీరో మోటార్స్ అందిస్తున్నది. గత ఆర్థిక సంవత్సరంలో పవర్ ట్రైన్ సొల్యూషన్స్ ద్వారా 49 శాతం ఆదాయం, అల్లాయ్ అండ్ మెటాలిక్ (ఏ అండ్ ఎం) బిజినెస్ సెగ్మెంట్ ద్వారా 51 శాతం ఆదాయం సంపాదించింది. భారత్ నుంచి 59 శాతం రెవెన్యూ, యూరప్ దేశాల నుంచి 29 శాతం, అమెరికా నుంచి 8 శాతం రెవెన్యూ పొందింది.

## బ్యాంక్ ఆఫ్ బరోడా గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా సచిన్ టెండూల్కర్

**ముంబై :** విస్తృత శ్రేణిలో అంతర్జాతీయంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న, భారతదేశంలోని అత్యంత విశ్వసనీయ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా, తమ బ్యాంక్ గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్‌ను ఎంపిక చేసుకున్నట్లు ఈ రోజు వెల్లడించింది. సచిన్ టెండూల్కర్ మరియు బ్యాంక్ ఆఫ్ బరోడా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం శ్రేష‘త విశ్వాసం వంటి ప్రధాన విలువలపై నిర్మించబడింది. సచిన్ యొక్క బ్రాండ్ గుర్తింపు పై ఆధారపడి, వేగవంతమైన వ ృద్ధి పథాన్ని అనుసరిస్తున్నందున, బ్యాంక్ ఆఫ్ బరోడా దాని పరివర్తన ప్రయాణం యొక్క తదుపరి దశను ముందుకు తీసుకువెళ్ళడానికి సిద్ధంగా ఉన్న వేళ, ఈ భాగస్వామ్యం సరైన సమయంలో వచ్చింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా సచిన్‌తో కలిసి తమ మొదటి ప్రచారంను “ప్లే ది మాస్టర్‌స్ట్రోక్” పేరుతో బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రారంభించింది. లక్షలాది మంది విశ్వసించే మరియు శతాబ్దానికి పైగా వారసత్వం ఉన్న బ్యాంక్‌ను ఎంచుకోవడం ద్వారా తమ ఆర్థిక ఆకాంక్షలను సాకారం చేసుకోవడానికి, మాస్టర్‌స్ట్రోక్ ఆడమని మరియు పెద్ద స్కోర్ చేయమని ప్రచారం ప్రజలను ప్రోత్సహిస్తుంది. దేశం నలుమూలల నుండి అభిమానులను కలిగి ఉండటం మరియు భారతదేశం యొక్క వైవిధ్యమైన జనాభాను కారణంగా, బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క బ్రాండ్ అంబాసిడర్‌గా అన్ని బ్యాంక్ బ్రాండింగ్ ప్రచారాలు, వినియోగదారుల విద్య, ఆర్థిక అక్షరాస్యత మోసాల నివారణ మరియు కస్టమర్ , ఉద్యోగి అవగాహన కార్యక్రమాలలో సచిన్ పాల్గొంటారు. బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రస్తుతం 17 దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తుంది మరియు గ్లోబల్ స్పోర్టింగ్ ఐకాన్‌గా బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాండ్‌ను అంతర్జాతీయంగా విస్తరింప జేయటంలో సచిన్ సహాయపడతారు. ఈ భాగస్వామ్యం గురించి బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ దేబదత్త చంద్ మాట్లాడుతూ “భారతదేశ క్రీడా దిగ్గజాలలో ఒకరైన సచిన్ టెండూల్కర్‌ను మా బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక చేసుకోవటాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా



గౌరవంగా భావిస్తుంది. సచిన్ తన చర్యల ద్వారా మనకు సూర్తీనిస్తూనే, ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలిచే గ్లోబల్ ఐకాన్ గా నిలుస్తుంటారు. అతను గ్రౌండ్ లోపల మరియు బయట తన అదుతేమైన కెరీర్ ద్వారా సూర్తిని కలిగించారు. తన అదుతేమైన కెరీర్ తో దేశానికి ఉత్సాహం తీసుకువచ్చినట్లుగానే, బ్యాంక్ ఆఫ్ బరోడా దేశవ్యాప్తంగా మిలియన్ల మందికి విశ్వసనీయ భాగస్వామిగా ఉంది, వారు తమ ఆర్థిక లక్ష్యాలు సాధించటంలో సహాయ పడుతుంది. నాయకత్వం, శ్రేష‘త, విశ్వాసం మరియు స్థిరత్వం యొక్క సూర్తికి ప్రతీకగా సచిన్ నిలిస్తే, తరాలను మించిన వారసత్వం శతాబ్దపు సుదీర్ఘ ప్రయాణంలో ప్రధానముగా ఏర్పరుచుకున్న విలువలతో బ్యాంక్ ఆఫ్ బరోడా ముందుకు వెళ్తుంది. సచిన్‌తో భాగస్వామ్యం ఏర్పరుచుకోవటానికి మరియు ఈ అనుబంధానికి జీవం పోయడానికి మేము సంతోషిస్తున్నాము..” అని అన్నారు. ముఖ్యంగా ప్రీమియం సేవలను కోరుకునే ఖాతాదారుల కోసం రూపొందించిన ప్రత్యేకమైన సేవింగ్స్ బ్యాంక్ ఖాతా ‘బిఓబి మాస్టర్‌స్ట్రోక్ సేవింగ్స్ ఖాతా’ను ప్రారంభించినట్లు బ్యాంక్ ప్రకటించింది. ‘బిఓబి మాస్టర్‌స్ట్రోక్ సేవింగ్స్ ఖాతా’, దాని ఉత్పత్తి నిర్మాణం మరియురూపకల్పనలో అత్యుత్తమ ఫీచర్‌లు, విశ్వసనీయత మరియు దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికలను వివరిస్తుంది. బ్యాంక్, తమ ఉన్నత వర్గ ఖాతాదారుల కోసం ఆఫర్‌లను పెంపొందిస్తూ, బిఓబి మాస్టర్‌స్ట్రోక్ ఖాతా ఇప్పుడు విస్తృత శ్రేణి ఫీచర్లు అందిస్తుంది. వీటిలో ఫ్లెక్సీ ఫిక్స్‌డ్ డిపాజిట్ సదుపాయం ద్వారా ఖాతా నిల్వలపై అధిక వడ్డీ రేటు, రిటైల్ లోన్‌లపై రాయితీ బిఓబి వరల్డ్ ఓపులెన్స్ వీసా ఇనిసీట్ డెబిట్ కార్డ్ (మెటల్ ఎడిషన్) మరియు జీవితకాల ఉచిత ఎటర్నా క్రెడిట్ కార్డ్‌లివంటి అనేక ఫీచర్లతో వస్తుంది. బిఓబి మాస్టర్‌స్ట్రోక్ ఖాతాదారులు ప్రాధాన్యత బ్యాంకింగ్/సంపద నిర్వహణ సంప్రదింపులు, అధిక నగదు ఉపసంహరణ పరిమితులు మరియు ఇతర ప్రత్యేక ప్రోత్సాహకాలను కూడా అందుకుంటారు. ఖాతాలో త్రైమాసిక సగటు బ్యాలెన్స్ రూ.10 లక్షలను ఖాతాదారులు నిర్వహించాలి. ఈ భాగస్వామ్యంపై తన ఆలోచనలను పంచుకున్న సచిన్ టెండూల్కర్ మాట్లాడుతూ , “నేను ఎప్పుడూ అభిమానించే బ్యాంక్ ఆఫ్ బరోడాతో భాగస్వామ్యం చేసుకోవడం నేను ఒక గౌరవం గా భావిస్తున్నాను. ఒక శతాబ్దం క్రితం నిరాడంబరమైన ప్రారంభం నుండి, నేడు శ్రేష‘త, సమగ్రత, ఆవిష్కరణ మరియు కస్టమర్-కేంద్రీకృత సూత్రాలపై నిర్మించిన ప్రముఖ బ్యాంకింగ్ సంస్థ గా బ్యాంక్ ఆఫ్ బరోడా ఎదిగింది. ఈ విలువలు నన్ను ఆకట్టుకున్నాయి మరియు ఏ ప్రయత్నమైనా విజయానికి అవి కీలకమని నేను నమ్ముతు న్నాను. బ్యాంక్ ఆఫ్ బరోడా సహకారంతో, దేశవ్యాప్తంగా ఉన్న నా అభిమానులతో కనెక్ట్ అవ్వడానికి నేను ఎదురుచూస్తున్నాను...” అని అన్నారు. “బ్యాంక్ ఆఫ్ బరోడాను తమ ప్రాధాన్య బ్యాంకింగ్ భాగస్వామిగా ఎంచుకో వడం ద్వారా దేశంలోని ప్రతి పౌరుడు “మాస్టర్‌స్ట్రోక్ ఆడాలని మా ఆకాంక్ష”

### గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024ని ప్రకటించిన

## ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్

**45 రోజుల పాటు అందుబాటులో వుండే ఆఫర్‌లో భాగంగా 100 మంది అద ృష్టవంతులు 1 గ్రాము బంగారు నాణెం పొందుతారు. ఐదుగురు అదృష్టవంతులైన కస్టమర్లకు 50గ్రా బంగారు నాణెం మరియు 10 గ్రా బంగారు నాణెం గెలుచుకునే అవకాశం ఉంది.**




**హైదరాబాద్:** దసరా, దీపావళి వంటి పండుగల సీజన్లో కస్టమర్లకు మరింత ఆనందం తీసుకురావటానికి ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ కొత్త ప్రమో షనల్ స్కీమ్ ‘గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024’ని ప్రారంభించింది. ఈ ఆఫర్ అక్టోబర్ 1 నుండి నవంబర్ 14, 2024 వరకు 45 రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కరాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల లో అందుబాటులో ఉంటుంది.

ఈ ప్రాంతాలలో 100 మంది వినియోగ దారులు ప్రతిరోజూ 1- గ్రాము బంగారాన్ని గెలుచు కునే అవకాశాన్ని కలిగి ఉండటంతో పాటుగా బంపర్ డ్రాలో పాల్గొనే అవకాశాన్ని కూడా పొందు తారు. ‘గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024 లో పాల్గొనాలనుకునే కస్టమర్లు ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ యొక్క రెండు 1-లీటర్ పౌచ్లను కొను గోలు చేయాల్సి ఉంటుంది. వారు పోటీలో పాల్గొనటానికి ఈ దిగువ విధంగా చేయాల్సి ఉంటుంది:

- కొనుగోలుతో పాటుగా అందించిన కార్డు స్క్రాచ్ చేయడం.
- స్క్రాచ్ కార్డ్లోని QR కోడ్ని స్కాన్ చేయాల్సి ఉంటుంది.
- ప్రోగ్రామ్ మైక్రోసైట్లో వారి మొబైల్ నంబర్, పేరు, నగరం మరియు రాష్ట్రాన్ని వెల్లడించాల్సి ఉంటుంది. వారి మొబైల్ నంబర్కు పంపబడిన ఓటీపీ ద్వారా వారి వివరాలను ధృవీకరించడం ప్రమోషనల్ స్కీమ్ వ్యవధిలో, ప్రతి రోజూ 100 మంది లక్కీ కస్టమర్లు గ్రాము బంగారు నాణెం పొందుతారు, విజేతలకు వాట్సాప్ సందేశాలు, ఎస్ యం ఎస్ లేదా ఫోన్ కాల్ల ద్వారా అది తెలియజేయబడుతుంది. విజేతల జాబితా ప్రతిరోజూ www.freedomconsumeroffer.com వెబ్ సైట్‌లో ప్రచురిం చబడుతుంది. ప్రమోషనల్ స్కీమ్ ముగిసే సమయానికి, ఐదు గురు అదృష్టవంతులైన విజేతలకు 50 గ్రాముల బంగారు నాణెం, 10 మంది విజేతలు 10 గ్రాముల బంగారు నాణెం అందుకుంటారు. పథకం ముగి సిన తర్వాత బంపర్ లక్కీ డ్రా విజేతలు ప్రకటించబడతారు మరియు విజే తల పేర్లు వెబ్ సైట్లో పోస్ట్ చేయబడతాయి. జెమినీ ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండి యా లిమిటెడ్, సేల్స్, మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ, “ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ వద్ద, మా కస్టమర్లకు ఆరోగ్యకరమైన అవకాశాలను అందించటానికి మేము కట్టుబడి ఉన్నాము. పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాకుండా గుండె ఆరోగ్యానికి తోడ్పడే నూనెలను అందించడం ద్వారా ఆరోగ్యకరమైన వంట అలవాట్లను ప్రేరేపించడం మా లక్ష్యం.

## ఆర్చరీలో అదరగొట్టిన కొల్లూరు డిపిఎస్ విద్యార్థులు



**హైదరాబాద్ (నినాదం న్యూస్):**
దేశవ్యాప్తంగా ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూళ్ల విద్యార్థుల మధ్య జరిగిన ఆర్చరీ పోటీల్లో, హైదరాబాద్ కొల్లూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. 20 రాష్ట్రాల్లోని ఢిల్లీ పబ్లిక్ స్కూళ్ల నుంచి వచ్చిన 146 మంది విద్యార్థులు పాల్గొన్న విలు విద్య పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి.. విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకున్నారు. ఈ నెల 4, 5 తేదీల్లో కొల్లూరు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వేదికగా జరిగిన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన డిపిఎస్ చైర్మన్ భీం సేన్, కొల్లూరు డిపిఎస్ స్కూల్ విద్యార్థులను అభినందించారు. క్రీడల్లో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



## మత్స్యశాఖ రాష్ట్ర చైర్మన్ ను సన్మానించిన సింగిల్ విండో చైర్మన్



**మంథని అక్టోబర్ 7( నినాదం న్యూస్):**
మంథని పట్టణంలోని తమ్మ చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన మత్స్యశాఖ రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయి కుమార్ ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ , వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, మత్స్య శాఖ పెద్దపల్లి జిల్లా చైర్మన్ కొలిపాక నర్సయ్య, జిల్లా డైరెక్టర్ పోతరవేన క్రాంతి కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు చొప్పకట్ల హనుమంతు, కాయిత సమ్మయ్య, గుండా విజయలక్ష్మి , నక్క నాగేంద్ర, ఏఎంసి మాజి చైర్మన్ అజింఖాన్, మాజీ ఎంపిటిసి పోలు శివ, నాయకులు పేరవేన లింగయ్య, సబ్బని సమ్మయ్య, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 9న హైదరాబాదులో జరిగే సదస్సును జయప్రదం చేయండి

-కరపత్రాల ఆవిష్కరణ....



**పెద్దపల్లి,అక్టోబర్ 07(నినాదం న్యూస్):**
తెలంగాణ ప్రజా ఫ్రంట్ టీ.పీ.ఎఫ్. 25 వ ఆవిరావే దినోత్సవం ఈ నెల 9 న హైదరాబాద్ లో జరిగే సదస్సును విజయవంతం చేయాలని, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య పిలుపునిచ్చారు.సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని అమరవీరుల స్తూపం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు విష్కరించారు.ఈసందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్,గుమ్మడి కొమురయ్య,పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి లు మాట్లాడుతూ, ప్రజా ఉద్యమం ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలంగాణ ప్రజా ఫ్రంట్ 2010 అక్టోబర్ 9 న హైదరాబాదులో రెడ్ హిల్స్ లో ఉన్న మారుతి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో వేలాది మంది ఉద్యమకారుల సమక్షంలో ప్రజా గాయకుడు గద్దర్ మొదటి అధ్యక్షునిగా ఎన్నుకోబడి తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ మీద తీవ్ర నిర్బంధాన్ని అమలు చేశాడని,ప్రజాస్వామిక తెలంగాణ గురించి మాట్లాడినందుకు ప్రజా ఫ్రంట్ కార్యకర్తలను, నాయకులను అరెస్టు చేసి జైల్లో నిర్బంధించాడని గుర్తుచేశారు. ఆలాగే పోడు భూముల సమస్యలు, విద్యారంగా సమస్యలు, ప్రజారోగ్యం,నిరుద్యోగం,మహిళరంగా సమస్యలు, ప్రాజెక్ట్ భూ నిర్వాసితుల సమస్యలు, ఓపెన్ కాస్ట్ వ్యతిరేక ఉద్యమాలు,దళితులు,ఆదివాసీలు, వెనకబడిన,మైనారిటీ వర్గాలపై దాడులు,బూటకపు ఎన్ కౌంటర్ లకు వ్యతిరేకంగా పీడిత ప్రజల పక్షాన ప్రజా ఉద్యమాలు నిర్మించిందని,సంఘం ఎదుగుదలని ఓర్వలేని కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజా ఫ్రంట్ టి.పి.ఎఫ్.ఇతర ప్రజా సంఘాలపై నిషేధం విధించిందని అన్నారు.ప్రజల మద్దతుతో తెలంగాణ ప్రజా ఫ్రంట్ సంస్థ 15 వ ఆవిరావే దినోత్సవం సందరరేగా సంస్థ లక్ష్యాలు,భవిష్యత్ లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకై భవిష్యత్ కార్యాచరణ చర్చించడానికి ఈనెల 09 అక్టోబర్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం, భాగ్ లింగంపల్లి, హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి సదస్సు ను నిర్వహిస్తుందని, దీనికి సభాధ్యక్షులుగా రాచమోని నాగ భూషణం,ప్రధాన వక్తలుగా పౌర హక్కుల నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్, పౌర హక్కుల సంఘం సి. ఎల్.సి.రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్,ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం అధిపతి ప్రొఫెసర్ కాసీం పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ పట్టణాన్ని దశలవారిగా అభివృద్ధి చేస్తా

- అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు...
- 2 కోట్ల 29 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**సుల్తానాబాద్, అక్టోబర్ 07 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ పట్టణాన్ని దశలవారీగాఅభివ ృద్ధి చేస్తానని పెద్దపల్లి ఎ మ్మెల్యే చింతకుంట విజ య రమణారావు హామీ ఇచ్చారు. సోమవారం మున్సిపల్ పరిధిలో టీ.ఎఫ్.ఐ.డి.సి నిధులు రూ.2.29 కోట్లతో పలు రోడ్ల నిర్మాణానికి ము న్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు,కౌన్సిల ర్లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూటి.ఎఫ్.ఐ.డి.సి నిధుల నుండి రూ. 5 కోట్ల రూపాయలతో మంజూరు చేయించడం జరిగిందని,ఇందులో నుండి రూ.2 . 29 కోట్ల నిధులతో రోడ్లకు శంకుస్థాపన చేసి నట్టు చెప్పారు.మిగతా నిధులతో త్వరలోనే మ రిన్ని రోడ్ల నిర్మాణాలను చేపడతామని అన్నా రు. పట్టణంలో మౌలిక వసతులు,రోడ్ల కోసం రూ.10 కోట్లను సమకూర్చుతున్నట్టు తెలియ జేశారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల సుల్తానా బాద్ పట్టణం అభివ ృద్ధికి నోచుకోకుండా వివక్షకు గురి అయిందని అన్నారు. గత 10 సంవత్సరాల బీ. ఆర్.ఎస్ పాలనలో సుల్తానాబాద్ అభివ ృ ద్ధికి నోచుకోకపోగా పాత తాలూకాలో ఉన్న ప్ర భుత్వ కార్యాలయాలను ఇతర చోట్లకు తరలిం చారని పేర్కొన్నారు.అత్యవసరమైన సేవలు అం దించే ఆధార్ సెంటర్,పోస్ట్ మార్టం సెంటర్ ను మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి తెరిపించగలిగామని చెప్పారు.రైతులు,పట్టణ ప్రజలు ఎంతగానో విన్నవించుకున్నప్పటికీ సు ల్తానాబాద్ చెరువు అభివ ృద్ధికి నోచుకోలేదని చెప్పారు.రూ.11 కోట్ల నిధుల ప్రతిపాదనతో చె రువును అభివ ృద్ధి చేస్తామన్నారు. రాజీవ్ రోడ్డు నుండి పూసాల వరకు రోడ్డు నిర్మాణం కొంత వ రకే జరిగిందని,దీనిని గ్రామం వరకు నిర్మాణం పూర్తి చేయనున్న ట్టు హామీ ఇచ్చారు.రాజీవ్ రో డ్ నుండి పూసాల చెరువు కట్ట వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వి వరించారు. భవిష్యత్తు అవసరాలను ద ృష్టిలో పెట్టుకొని పట్టణంలో రోడ్ల వెడల్పు ను పట్టణ ప్ర జల నిర?యం మేరకే చేపట్టడం జరిగిందని స్ప ష్టం చేశారు. రోడ్ల వెడల్పులో ఇల్లు కోల్పోయిన వారికి స్థలాలు, ఇండ్లు నిర్మించి న్యాయం చేకూ ర్చుతామని చెప్పారు. తాను స్వయంగా అభివ ృ ద్ధి పనులను పర్యవేక్షిస్తానని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్,మినుపాల ప్రకాష్ రావు, దన్నాయాక దామోదర్రావు,వెగోల పు అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, కౌన్సిలర్లు ఎం .డి నిషాద్ రఫిక్, దున్నపోతుల రాజయ్య, చింతల సునీత రాజు,పన్నాల రాములు, పాల్గొన్నారు.

## మహనీయుల చరిత్రను యువతకు అందించాలి

**పెద్దపల్లి,అక్టోబర్ 07(నినాదం న్యూస్):**
యువతకు దేశ శ్రేయస్సుకోసమే మహనీయుల చరిత్ర పుస్తకాలను అందించాలని ఆల్ ఎంప్లాయిస్ వెలోరే సొసైటీ పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు,ఆల్ ఎంప్లాయిస్ వెలోరే సొసైటీ రాష్ట్ర అద్యక్షులు లింగమల్ల శంకర్ అన్నారు. ఉద్యోగ రిత్యా ఉపాధ్యాయుడినైనా ప్రతీ గ్రామాల్లో సామాజిక సేవలు చేపట్టుతూ,మహనీయుల చరిత్రను ప్రజలకు వివరుస్తూ దేశంపట్ల ప్రేమ,సమాజం పట్ల గౌరవాన్ని పెంపోందించడానికే మహనీయుల పుస్తకాలను,ఆల్ ఎంప్లాయిస్ వెలోరే సొసైటీ ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ప్రతీ ఒక్కరినీ చైతన్య వంతులను చేయడమే లక్షంగా ఆల్ ఎంప్లాయిస్ వెలోరే సొసైటీ ముందుకు సాగుతున్నామని అన్నారు.మహనీయులు సైతం వారి కుటుంబాల సంక్షేమాన్ని పక్కన పెట్టి దేశ సంక్షేమం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించారని గుర్తు చేశారు.ఎలాంటి లాభ పేక్ష లేకుండా ఆల్ ఎంప్లాయిస్ వెలోరే సొసైటీ ద్వార సమాజ సేవ చేయడానికి ముందుకు వెళుతున్నామని గుర్తుచేశారు.సేవా కార్యక్రమాలకు ఉద్యోగులు,వ్యాపారవేత్తలు, యుమత,మహిళలుతటస్తంగా ఉండకుండా సమాజానికి తమ వంతుగా సేవాగుణాన్ని అలవర్చుకొవాలని అన్నారు.ఈ నెల 27న కాళేశ్వరం జోన్ పరిదిలో ఆల్ ఎంప్లాయిస్ వెలోరే సొసైటీ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పూర్తి వివరాలు కార్యక్రమానికి రెండు రోజుల ముందు తెలియపరుస్తామన్నారు.ఈ మహత్తర కార్యక్రమానికి ఉద్యోగులు,వ్యాపారులు, యువకులు,మహిళలు,గ ృహణీలు,రైతులు,కార్మికులు తరలి రావాలని లింగమల్ల శంకర్ పిలుపునిచ్చారు.



## ఛత్తీస్ ఘడ్ దండకారణ్య అటవీలో కేంద్ర బలగాల హత్యకాండను ఖండించాలి

**పెద్దపల్లి,అక్టోబర్ 07(నినాదం న్యూస్):**
ఛత్తీస్ ఘడ్ లోని దండకారణ్య అటవీ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వ బలగాలు శుక్రవారం జరిపిన హత్యకాండను ఖండించాలని,తక్షణమే సుప్రీం కోర్టు జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని,సి.పి.యు.ఎస్ఐ.పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రమేష్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు.ఛత్తీస్ ఘడ్ లోని దండకారణ్య అటవీ ప్రాతంలో కేంద్ర ప్రభుత్వ బలగాలు గతకొన్ని సంవత్సరాలుగా మావోయిస్టులపై తన దాడిని కేంద్రీకరిస్తు నిరంతరం తీవ్రతరం చేస్తూ వున్నదని,ముఖ్యంగా అబూజ్ మాడ్ అటవీ ప్రాంతంపై కేంద్ర బలగాలతో తన దాడులను పెంచుతూ,ఆటవిక రాజ్యాన్ని తలపించే విధంగా తన ఫాసిస్టు నిర్బంధ కాండను కొనసాగిస్తోందని పేర్కొన్నారు.మావోయిస్టులను ఏరువేతే లక్ష్యంగా ఆదివాసీ ప్రజానీకంపై కేంద్ర బలగాలు తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయాన్నారు.గత సంవత్సర కాలంగా డజన్ల కోంది ఆదివాసీలను,వారితో పాటు అక్కడక్కడ మావోయిస్టు నాయకులను ఎన్ కౌంటర్ పేరిట హత్య చేస్తున్నదని ప్రకటనలో తెలిపారు.2026 నాటికి ఛత్తీస్ ఘడ్ లోను దండకారణ్య అటవీ ప్రాంతంలోను మొత్తం భారతదేశంలోను మావోయిస్టు నక్సలైట్లను నామరూపాలు లేకుండా చేస్తానని కేంద్రంలోని మోడి,అమితషా లు ప్రకటనల పరంపరను కోనసాగిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగమే దంతేవాడ జిల్లాలోన్ని నారాయణపూర్ సరిహద్దుల్లో శుక్రవారం మధ్యాహ్నం జరిపిన రహంతక దాడిలో ఆదివాసులను సిపిఐ మావోయిస్టు దళసభ్యులను మొత్తం 36మందిని హతమార్చినట్లు 36 ఆయుధాలు లభించినట్లు వివరాలు ప్రకటించుకున్నారని తెలిపారు.మధ్య భారతంలోని అటవిప్రాతంలో నిక్షిప్తమైన గనులనుసహజ వనరులను,ప్రక్ర ృతి వనరులను భూములను బడాబడా కార్పోరేటు కంపెనీలకు అప్పనంగా అప్పజెప్పేందుకు,నిత్యం ఆదివాసీలపై వారి గూడేలపై మారణ హూమానికి కేంద్ర ప్రభుత్వం పాల్పడుతోందని తెలిపారు.దీనికి స్వస్తిపలకాలని ఆదివాసీలు స్వేచ్ఛగా జీవించే వాతవరణాన్ని కల్పించాలని వారికి రాజ్యాంగ బద్ధంగా సంక్రమించిన అన్నిరకాల హక్కులను,కాపాడాలన్ని మాపార్టీ డిమాండ్ చేస్తున్నదని ప్రకటనలో వివరించారు.మారుమూల అటవీ గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలపైన వారికి అన్ని రకాలుగా అండగా సహకరిస్తున్న మావోయిస్టు దళసభ్యులపైనా అకారణంగా వెంబడిస్తు వారిని ఎన్ కౌంటర్ పేరిట ఏరిపారేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా మాపార్టీ సి.పి.యు.ఎస్ఐ.తెలంగాణ రాష్ట కమీటి తీవ్రంగా ఖండిస్తున్నదని, మరణించిన వారి మ ృతదేహాలను వారి కుట్టుం బాలకు అప్పజెప్పాలన్నీ ఈ ఘటనపై సుప్రీంకోర్టు జడ్జీతో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నమన్నారు.ఈ దాడిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు, మేధావులు,రాజకీయ పార్టీలు ఖండించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## మత్స్యకారుల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఉచిత చేప పిల్లల పంపిణీ తో ఉపాధి
- రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్



**మంథని అక్టోబర్ 7 (నినాదం న్యూస్):**
మత్స్యకారుల అభివ ృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు.సోమవారం మంథని పట్టణంలోని తమ్మచెరువులో ఉచిత చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని దీంతో ఉపాధి కలుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చెరువుల్లో చేపపిల్లలను వేసి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలు మేరకు వీటిని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో వెలుగులు నింపడమే తమ లక్ష్యమన్నారు.చేప పిల్లల పంపిణీ వల్ల భవిష్యత్ లో మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురవాలని ఆకాంక్షించారు. అన్ని జిల్లాల్లో తెలంగాణ మత్స్యశాఖ తరుపున చేపల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి చెరువుకు మూడు రకాల చేప పిల్లలు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమాదేవి, వైస్ చైర్మన్ శ్రీపతి బాలయ్య కౌన్సిలర్లు కాయిత సమయ్య, చొప్పకట్ల హనుమంతు, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా డైరెక్టర్ పోతరవేణ క్రాంతి, మంథని మత్స్య సహకార సంఘం కార్యదర్శి గుండా రాజు, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు అంకరి కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి భాస్కర్, మత్స్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కుటుంబాల సంఖ్య నిర్ధారించేందుకే ఎఫ్డిసి సర్వే

- సీఎం ఓ.ఎస్.డి వేముల శ్రీనివాస్



**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 07(నినాదం):**
రాష్ట్రంలో ఉన్న కుటుంబాల సంఖ్యను నిర్ధారించేందుకు ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ సర్వే చేపట్టిందని సీఎం ఓ.ఎస్.డి వేముల శ్రీనివాస్ అన్నారు.సీఎం ఓ.ఎస్.డి వేముల శ్రీనివాస్ పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సోమవారం ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని 3 అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన ప్రాంతాలు,సర్వే నిర్వహణకు రూపొందించిన బ ృందాలు, ఇప్పటివరకు చేసిన సర్వే వివరాలు, ఎదురవుతున్న సవాళ్లు మొదలగు అంశాలను సీఎం ఓ.ఎస్.డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో సీఎం ఓ.ఎస్.డి వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు ద్వారా వచ్చే ఫలితాలను బట్టి రాష్ట్రం అంతా ఈ సర్వే జరుగుతుందన్నారు.పైలెట్ ప్రాజెక్టు క్రింద పెద్దపల్లి పైలెట్ ప్రాజెక్టు సర్వే లో కుటుంబంలో కొంతమంది సభ్యుల ఫోటో లేకపోయినప్పటికీ వివరాలు సేకరించాలన్నారు. ఫ్యామిలీ ఫోటో తప్పనిసరి కాదని, ఒక సభ్యుడు ఒకే కుటుంబంలో చోటు లభించేలా చూడాలన్నారు. ఒక కుటుంబ సభ్యుల ఫోటోలు మరో కుటుంబానికి పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు జిల్లాలో 3 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కట్టుదిట్టంగా జరుగుతుందన్నారు.

## ప్రతిభ చాటే విద్యార్థులకు ప్రోత్సాహం

-కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్07( నినాదం న్యూస్):**
జిల్లా లో క్రీడల్లో ప్రతిభ చాటే విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందిస్తామని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. కలెక్టరేట్లో సోమవారం ఆర్చరీ క్రీడాకారిణి అర్చనకు కాంపౌండ్ బో పంపిణీ చేశారు. ముత్తారం మండలం కాసర్ల గడ్డ గ్రామానికి చెందిన అర్చన గత సంవత్సరం జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలలో ప్రతిభ చాటి క్రీడల కోటాలో బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. తనకు కాంపౌండ్ బో కావాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోగా సానుకూలంగా స్పందించారు. రూ. 1,25, 328 లతో కొనుగోలు చేసి విద్యార్థినికి సోమవారం అందజేశారు. అర్చన భవిష్యత్తులో ఆర్చరీ లో గొప్ప క్రీడాకారిణీగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజ్జన్నకు కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ చైర్ పర్సన్



**సుల్తానాబాద్, అక్టోబర్ 07 (నినాదం న్యూస్) :**
సుల్తానాబాద్ పట్టణ అభివ ృద్ధికి 5 కోట్ల నిధులు మంజూరుచేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు పట్టణ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే పట్టణంలో సోమవారం 2.కోట్ల 29 లక్షల రూపాయల నిధు లతో సిసి రోడ్లు శంకుస్థాపన చేసి,సుల్తానాబాద్ పట్టణ అభివ ృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే విజ య రమణారావుకు ప్రజల తరఫున ప్రత్యేక క ృ తజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రభుత్వం తోడ్పాటు



**మంథని అక్టోబర్ 7 (నినాదం న్యూస్):**
పెద్దపెల్లి జిల్లాలో క్రీడలకు సంబంధించి ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అవసరమైన తోడ్పాటు అందిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో తన చాంబర్ లో ప్రతిభా వంతురాలైన ఆర్చరీ క్రీడాకారిణి జి.అర్చనకు కాంపౌండ్ బో పంపిణీ చేశారు. ముత్తారం మండలం కాసర్లగడ్డ గ్రామానికి చెందిన జి.అర్చన గత సంవత్సరం జరిగిన జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి క్రీడల కోటాలో బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించింది. విద్యార్థిని తనకు ఆర్చరీ కాంపౌండ్ బో కావాలని దరఖాస్తు చేసుకుంది. దీంతో విద్యార్థిని దరఖాస్తు పరిశీలించిన కలెక్టర్ లక్షా 25 వేల 328 రూపాయలను మంజూరు చేస్తూ విద్యార్థినికి అవసరమైన కాంపౌండ్ బో కొనుగోలు చేసి నేడు పంపిణీ చేశారు. విద్యార్థిని భవిష్యత్తులో ఆర్చరీ లో గొప్ప క్రీడాకారిణీగా ఎదగాలని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, తదితరులు ఉన్నారు.

# పేదల జోలికి వస్తే ఊరుకునేది లేదు

## సచివాలయం కూల్చేస్తారా అంటూ ప్రశ్న – హైడ్రా కూల్చివేతలపై అసద్ ఆగ్రహం

**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** హైడ్రా కూల్చివేతలపై ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మరోసారి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. కొన్ని ప్రభుత్వ భవనాలను ఎఫ్‌టీఎల్‌లో కట్టారు.. వాటిని కూల్చేస్తారా అని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్డు కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంది తొలగిస్తారా అన్నారు. జీహెచ్ఎంసీ ఆఫీస్, సెక్రటేరియట్, ప్రముఖుల ఘాట్‌లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయి. వాటిని కూడా కూల్చేస్తారా అంటూ ఫైర్ అయ్యారు. ఎవ్వరు అడ్డొచ్చిన మూసీ సుందరీకరణ ఆగదంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం సర్వత్రా చర్చనీయాంశం అయింది. నిజామాబాద్ నగరంలోని ఖిల్లారోడ్‌లో నిర్వహించిన సభలో అసదుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కబ్జాల తొలగింపులో పేదలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాంగ్రెస్ హామీల్లో పేదల సంక్షేమం ఉందని మర్చిపోవద్దని చెప్పారు. సెక్రటేరియట్‌తో పాటు బాపు ఘాట్ ఇలా మరెన్నో ప్రముఖ కట్టడాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయన్నారు. రాష్ట్ర పరిపాలన విభాగం ఎఫ్‌టీఎల్‌లో ఉన్నప్పుడు లేని ఇబ్బంది పేదల ఇండ్లు ఉంటే ఇబ్బంది ఏమిటని అని ప్రశ్నించారు. అభివృద్ధికి తాము మద్దతు ఇస్తామని, కానీ పేదలు ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. ప్రధాని మోడీ పాలనలో ముస్లిం మైనార్టీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఆయన ప్రసంగాలు వినే ఉద్దేశం లేకనే తాను పార్లమెంటుకు వెళ్లలేదని చెప్పారు. గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో ఒక్క ముస్లిం ఎంపీ లేరని గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ కనుసన్నల్లో నడుస్తుందని అన్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా ట్రిబుల్ తలాక్, సీఏఏ లాంటి చట్టాలు తెచ్చారని విమర్శించారు. వక్ఫ్ బోర్డు విషయంలో బీజేపీ అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు. మహారాష్ట్ర, కశ్మీర్, హర్యానాలో ఆ పార్టీ ఓటమి ఖాయమన్నారు.



## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 07 (నినాదం):** పెద్దపల్లి జిల్లాలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిశీలన త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. పెద్దపల్లి కలెక్టరేట్లో ఆయన సోమవారం ఎల్ఆర్ఎస్‌పై అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఎల్.ఎఆర్.ఎస్ దరఖాస్తులను పరిశీలించి నిబంధనల ప్రకారం ఉన్న లేఔట్ల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులు తమ పరిధిలోని ఎల్.ఎఆర్. ఎస్ దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుదారులను నేరుగా లేదా ఫోన్ ద్వారా సంప్రదించి అవసరమైన సమాచారం సేకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అరుణశ్రీ, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

**ప్రజావాణిలో పాల్గొన్న కలెక్టర్...**

ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ లు శ్యామ్ ప్రసాద్‌లాల్, అరుణశ్రీ పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి పరిష్కా రానికి హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణికి 14దరఖాస్తులువచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## మింగ మెతుకు లేదు..
## విరీసాలకు సంపెంగ నూనె

### రేవంత్ పాలన తీరుపై కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :**మింగమెతుకు లేదు విరీసాలకు సంపెంగ నూనె అన్న చందంగా రేవంత్ పాలన సాగుతోంది. కెటిఆర్ఎ ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి పది నెలలు అవుతున్నా.. ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకం అమలుకు నోచుకోలేదు. రేవంత్ రెడ్డి పరిపాలన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. ఏ ఒక్క వర్గానికి కూడా ఇప్పటి వరకు ఒక్క సంక్షేమ పథకం అందలేదు. ఈ క్రమంలో రేవంత్ సర్కార్‌పై రాష్ట్ర ప్రజానీకం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.ఈ పరిస్థితుల నేపథ్యంలో రేవంత్ సర్కార్ పరిపాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. మింగ మెతుకు లేదు.. కానీ విరీసాలకు మాత్రం సంపెంగ నూనె కావాలె అన్నట్టునది రేవంత్ వైఖరి అని కేటీఆర్ విమర్శించారు. తెల్లారి లేస్తే బీద అరుపులు. రాష్ట్రం అప్పుల పాల్కెంది అని, డబ్బులు లేవని. మరొకవైపు మూసీ పేరిట ఈ లక్ష యాభై వేల కోట్ల సోకులు, ఆరాటేం ఎవరికోసం? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా రేవంత్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కేటీఆర్ మరోసారి గుర్తు చేశారు.

## బతుకమ్మ, దసరా పండుగలకు 6304 ప్రత్యేక బస్సులు

### టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** సద్దుల బతుకమ్మ, దసరా పండుగలకు ప్రయాణిలను క్షేమంగా సొంతూళ్లకు చేర్చేందుకు సహకరించాలని పోలీసు, రవాణా శాఖ అధికారులను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ కోరారు. మహాలక్ష్మీ పథకం అమలు కారణంగా గత ఏడాది దసరాతో పోలిస్తే ఈ సారి ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గత ఏడాదితో పోలిస్తే అదనంగా 600 ప్రత్యేక బస్సులను నడపాలని నిరయించినట్లుగా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 6304 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని అన్నారు. దసరా ఆపరేషన్స్‌పై హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో పోలీసు, రవాణా శాఖ అధికారులతో టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సమావేశమయ్యారు. దసరాకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులు, రద్దీ ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ఆర్టీసీ అధికారులకు వివరించారు. దసరా సందర్భంగా హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఎల్బీనగర్, ఆరాంఘర్, కూకట్ పల్లి, గచ్చిబౌలి, బోయిన్ పల్లి, జగద్గిరిగుట్ట, సుచిత్ర, ఐఎస్ సదన్, బొరబండ, శంషాబాద్ లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని సజ్జనార్ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని చెప్పారు. ప్రతి రద్దీ ప్రాంతం వద్ద పర్యవేక్షణ అధికారులను నియమించామన్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి వారు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచుతారని తెలిపారు. ప్రయాణికులకు సమాచారం అందించేందుకు ప్రత్యేకంగా వాలంటీర్లనూ నియమించామని తెలిపారు. ఐటీ కారిడార్ ఉద్యోగుల సౌకర్యార్థం గచ్చిబౌలి ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరు, తదితర ప్రాంతాలకు బస్సులను నడిపేలా ప్లాన్ చేసినట్లు సజ్జనార్ తెలిపారు. ముఖ్యంగా జేబీఎస్ నుంచి 1602, ఎల్బీనగర్ నుంచి 1193, ఉప్పల్ నుంచి 585, ఆరాంఘర్ నుంచి 451 అదనపు బస్సులను నడుపుతున్నట్లు పేర్కొన్నారు. తిరుగు ప్రయాణం రద్దీ ఎక్కువగా ఉండే ఈ నెల 13, 14 వ తేదీల్లోనూ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. బతుకమ్మ, దసరా ప్రత్యేక సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ ను సంస్థ అధికారిక వెబ్ సైట్ http://tgsrtcbus.in లో చేసుకోవాలని కోరారు. దసరా స్పెషల్ సర్వీసులకు సంబంధించి పూర్తి సమాచారం కోసం టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని సూచించారు. ప్రయాణికులు సమయాన్ని వృథా చేసుకోకుండా బస్సుల కదలికలను గుర్తించేందుకు గమ్యం ట్రాకింగ్ యాప్‌ను వినియోగించుకోవాల న్నారు. పండుగలకు రద్దీ ఎక్కువగా ఉందని వైట్ నంబర్ ప్లేట్ గల ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి.. ఇబ్బందులు పడొద్దని ప్రజలకు సూచించారు.

## పెద్దపల్లి పట్టణాన్ని సుందరికరించడమే మా లక్ష్యం

### పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తా : పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ



**పెద్దపల్లి,అక్టోబర్ 07(నినాదం):** పెద్దపల్లి పట్టణాన్ని సుందరీకరణ చేయడమే లక్ష్యమని ఎంఎల్ఏ చింతకుంట విజయ రమణారావు అన్నారు.సోమవారం పట్టణంలో రంగంపల్లిలోని 11వ వార్డులో టీ.ఎఫ్.ఐ.డి.సి ప్యాకేజీ 6 ద్వారా రూ,91.50 లక్షల నిధులతో మరియు 8వ వార్డులో శివపురి కాలని రోడ్డు వద్ద రూ,29 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు.(ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, పట్టణ కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.


## లింగ సెకండాఫ్ మొత్తం మార్చేశారు

### దర్శకుడు కెఎస్ రవికుమార్ సంచలన వ్యాఖ్యలు



అగ్ర కథానాయకుడు రజనీకాంత్ పై దర్శకుడు కె.ఎస్. రవికుమార్ ఆరోపణలు చేశారు. తమ కాంబోలో వచ్చిన 'లింగ' ఎడిటింగ్‌లో రజనీకాంత్ జోక్యం చేసుకున్నారని అన్నారు. ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రవికుమార్ ఆ సినిమా పరాజయం గురించి మాట్లాడారు. ఎడిటింగ్ విషయంలో రజనీకాంత్ జోక్యం చేసుకున్నారు. సీజేఐ (కంప్యూటర్ గ్రాఫిక్స్)కు నాకు ఏమాత్రం సమయం ఇవ్వలేదు. సెకండాఫ్ మొత్తాన్ని ఆయన మార్చేశారు. అనుష్కతో ఉండే ఒక పాట, క్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్‌ను తొలగించేశారు. కృతిమంగా ఉండే బెలూన్ జంపింగ్ సీన్ యాడ్ చేశారు. 'లింగ'ను గందరగోళం చేశారని రవికుమార్ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. కె.ఎస్.రవికుమార్‌కు కోలీవుడ్‌లో దర్శకుడిగా మంచి పేరు ఉంది. రజనీకాంత్‌తో ఆయన గతంలో 'ముత్తు', 'నరసింహ' చిత్రాలు తెరకెక్కించి విజయాన్ని అందుకున్నారు. వీరిద్దరి కాంబోలో 2014లో వచ్చిన చిత్రమే 'లింగ'. భారీ బడ్జెట్‌లో యాక్షన్ కామెడీ ఫిల్మ్‌గా ఇది తెరకెక్కింది. రజనీకాంత్ ద్విపాత్రాభినయంలో కనిపించారు. సోనాక్షిసిన్హా అనుష్క కథానాయికలు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.150 కోట్లకు పైగా గ్రాస్ వసూలుచేసింది. మంచి వసూళ్లు రాబట్టినప్పటికీ పరాజయం అందుకుంది. ఈ సినిమా ఫలితం గురించి 2016లో రవికుమార్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా మా సినిమా రూ.150 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అది అంత సులభం కాదు. కలెక్షన్లపరంగా మా సినిమా సూపర్‌హిట్' అని చెప్పారు.

## యుఫోరియాలో భూమిక కీలక పాత్ర



టాలీవుడ్ డైరెక్టర్ గుణశేఖర్ కాంపౌండ్ నుంచి కొత్త సినిమా వస్తుందని తెలిసిందే. యుఫోరియా టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీ షార్ట్ టైటిల్ వీడియో ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. హోం బ్యానర్ గుణ హ్యాండ్ మేడ్ ఫిలిమ్స్‌పై నీలిమ గుణ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి చాలా కాలానికి ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. మళ్లీ 2 దశాబ్దాల తర్వాత కాంబినేషన్ రిపీట్ కాబోతుంది. ఒక్కడు డైరెక్టర్ గుణ్ శేఖర్, హీరోయిన్ భూమిక మరోసారి ఈ సినిమాకు కలిసి పనిచేస్తున్నారు. యుఫోరియాలో భూమిక కీలక పాత్రలో నటిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ పోస్టర్‌ను షేర్ చేస్తూ పరోక్షంగా ఈ విషయంపై హింట్ ఇచ్చేసిందని తెలుస్తుండగా.. భూమిక ఇంతకీ ఎలాంటి పాత్రలో కనిపించబోతుందనేది సస్పెన్స్ నెలకొంది. భూమిక చివరగా అనుపమ్ పరమేశ్వరన్ లీడ్ రోల్ పోషించిన సినిమాలో నటించింది. గుణశేఖర్ ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని సరికొత్త కథాంశంతో యూత్ ఫుల్ సోషల్ డ్రామాగా సమకాలీన సామాజిక సమస్యల నేపథ్యంలో యుఫోరియా తెరకెక్కిస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్.

## కరణ్ జోహార్, సంజయ్ లీలా భన్సాలి

### వీరిద్దరి సినిమాల్లో హీరోయిన్‌గా నటించాలనుంది



'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2', 'లైగర్', 'డ్రీమ్‌గర్ల్ 2'లాంటి చిత్రాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు అనన్య పాండే. ప్రస్తుతం వరుస సినిమాల్లో నటిస్తూ అలరిస్తున్నారు. తాజాగా 'కంట్రోల్'తో మరోసారి పలకరించారు. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకు బాలీవుడ్‌లో కొంతమంది దర్శకుల సినిమాల్లో నటించాలనుందని మనసులో కోరికను బయటపెట్టారు. కరణ్ జోహార్ సినిమాలో హీరోయిన్‌గా నటించాలనేది నా కోరిక. ఆయన దర్శకత్వంలో వచ్చిన 'రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ'లో చిన్న పాత్ర పోషించే అవకాశం వచ్చింది. కానీ, ఆయన సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. అలాగే సంజయ్‌లీలా భన్సాలీ నాకెంతో ఇష్టమైన దర్శకుడు. సంజయ్ సినిమాలో ఛాన్స్ రావాలని కోరుకుంటున్నా. కెరీర్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు ఎన్నో జానర్ సినిమాల్లో నటించాను. రొమాంటిక్, హారర్, బయోపిక్‌లలో ఎక్కువగా నటించాలనుంది. ప్రస్తుతం కెరీర్ పరంగా బిజీగా ఉన్నాను. తొలి సినిమా నుంచి ఇప్పటివరకు ఎన్నో విషయాలు నేర్చుకున్నా' అని చెప్పారు. ఇక తన సోషల్ మీడియా అకౌంట్ గురించి మాట్లాడుతూ.. 'చిన్నప్పుడు ఓ ఫేస్‌బుక్ అకౌంట్ ఓపెన్ చేశాను. అది మా అమ్మకు తెలిసి దాన్ని డీయాక్టివేట్ చేసింది. 18 ఏళ్లు నిండిన తర్వాత మళ్లీ సోషల్ మీడియాలోకి వచ్చాను. విరామ సమయంలో సోషల్ మీడియాలో ఉండడానికి ఇష్టపడతాను. నాకు నచ్చిన సినిమాల గురించి అభిమానులతో పంచుకుంటానని చెప్పారు.



# దసరాకు సై అంటున్న కొత్త చిత్రాలు

## రజనీకాంత్ వేట్టయాన్ మూవీ 10న విడుదల – 11న రానున్న శ్రీను వైట్ల విశ్వం

దసరకు పలు సినిమాలు ప్రేక్షకులను అలరించబోతున్నాయి. అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సినిమా అంటే అటు తమిళంతో పాటు, ఇటు తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తారు. 'జైలర్' విజయం తర్వాత రజనీ నటిస్తున్న మరో యాక్షన్ డ్రామా చిత్రం 'వేట్టయాన్'. 'జై భీమ్' వంటి సోషల్ మెసేజ్ మూవీతో ప్రేక్షకులను అలరించిన టి.జె.జ్ఞానవేల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ దసరా కానుకగా అక్టోబరు 10న విడుదల కానుంది. వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో అమితాబ్, ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, రితికా సింగ్, దుషారా విజయన్ కీలకపాత్రలు పోషించారు. అనిరుధ్ సంగీతం అందించారు. పసందైన వినోదంతో పాటు అన్ని రకాల మసాలాలు అద్దుకుని పక్కా కమర్షియల్ ప్యాకేజ్‌గా కనిపిస్తుంటాయి దర్శకుడు శ్రీను వైట్ల సినిమాలు. ఒకప్పుడు వరుస విజయాలతో బాక్సాఫీస్ ముందు జోరు చూపించిన ఆయన.. ఆరేళ్ల విరామం తర్వాత 'విశ్వం'తో అలరించేందుకు సిద్ధమయ్యారు. గోపీచంద్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్, వేణు దోనేపూడి సంయుక్తంగా నిర్మించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ దసరా కానుకగా అక్టోబరు 11న విడుదలవుతోంది. కావ్య థాపర్ కథానాయిక. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు చూస్తే.. కామెడీ, యాక్షన్ మేళవించి మూవీని తీర్చిదిద్దినట్లు అర్థమవుతోంది. దసరా బరిలో 'మార్టిన్'తో అలరించనున్నారు ధ్రువ సర్జా . ఆయన హీరోగా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని ఎ.పి.అర్జున్ తెరకెక్కించారు. వైభవి శాండిల్య కథానాయిక. ఈ సినిమా అక్టోబరు 11న విడుదల కానుంది. 'ప్రేక్షకుడు ఎంత ఊహించుకుని వచ్చినా.. దానికంటే ఎక్కువగానే ఉంటుంది ఈ సినిమా. చాలా విరామం తర్వాత ఇలాంటి కమర్షియల్ సినిమా వస్తోంది' అని చిత్ర బృందం చెబుతోంది. అలియా భట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో వాసన్ బాలా తెరకెక్కించిన చిత్రం 'జిగ్రా'. ధర్మ ప్రొడక్షన్స్, వయాకామ్ 18 స్టూడియోస్, ప్రొడక్షన్స్ సంస్థలు నిర్మించాయి. ఇది అక్టోబరు 11న థియేటర్లలోకి రానుంది. తెలుగులో ఏషియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రానా దగ్గుబాటి విడుదల చేస్తున్నారు. 'ఈ కథలో మంచి సోల్ ఉంది. భాషతో సంబంధం లేకుండా ఎవరికైనా ఇట్టే కనెక్ట్ అయిపోతుంది. యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్ మేళవింపుతో రూపొందిన చిత్రమిది. కచ్చితంగా ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది' అని చిత్ర బృందం చెబుతోంది. సుధీర్ బాబు కథానాయకుడిగా అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. ఆర్ణ కథానాయిక. షాయాజీ షిండే కీలక పాత్రలో కనిపించనున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచడంతో అంచనాలు నెలకొన్నాయి. ఈ దసరాకి 'జనక అయితే గనక'తో అలరించేందుకు సిద్ధమవుతున్నారు నటుడు సుహాస్. సంకీర్తన కథానాయక. ఈ చిత్రాన్ని దిల్‌రాజు ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. సందీప్ బండ్ల దర్శకత్వం వహించారు. అక్టోబరు 12న ఈ మూవీ విడుదల కానుంది. ఆద్యంతం వినోదాత్మకంగా సాగే చిత్రలా మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741